మంచిమాట

నీకున్నదంతా ఏదో ఒకరోజున ఇచ్చేయాల్సిందే. నీవెంట ఏదీ తీసుకెళ్ళలేవు. అందుచేత ఆ ఇచ్చేదేదో ఇప్పుడే ఇవ్వు. ఇచ్చే గొప్ప అవకాశాన్ని నువ్వే వాడుకో. ఇవ్వడంలోని ఆనందాన్ని అనుభవించాల్సింది నువ్వేకానీ నీ వారసులు కాదు.

నిజాల నిగ్గు తేల్చే

# చర్చ

తెలుగు దిన పత్రిక

తెలంగాణ , సంపుటి : 25 సంచిక : 42 శుక్రవారం, నవంబర్ 07, 2025 , పేజీలు - 12 వెల : 2/-



విలేకరులు కావలెను

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155






## జూబ్లీహిల్స్‌లో ఎవరి ధీమా వారిది

**గెలిచి చేసేదేమీ లేదన్నది ప్రజలకూ తెలుసు**

**గెలవడం కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకే అవసరం**

**ఓడినా గెలిచినా బిజెపికి వచ్చే నష్టం లేదు**

**హైదరాబాద్,నవంబర్6:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం హోరాహోరీ పోరు సాగుతోంది. అతిరథ మహారథులంతా ప్రచారంలో దిగారు. కాంగ్రెస్ తరఫున సిఎం రేవంత్, మంత్రులు గల్లీగల్లీ ప్రచారం చేస్తున్నారు. కార్నర్ మీటింగ్‌ల్లో సవాళ్లు విసురుతున్నారు. బిఆర్ఎస్ తరఫున కెటిఆర్ ముందు వరసలో ఉన్నారు. అనేకమంది బిఆర్ఎస్ నేతలు ఉన్నా ఆయనే ముందుండి నడుపుతున్నారు. ఇక బిజెపి నుంచి ఇద్దరు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపిలు తదితరులు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎవరికి వారు విమర్శలు, ప్రతి విమర్శలతో ఈ ఉప ఎన్నిక వేడెక్కింది. గెలిస్తే కాంగ్రెస్‌కు పరువు ఉంటుంది. తమ పథకాలకు ప్రజలు ఆమోదిస్తున్నారని, పాలనను మెచ్చుకుంటున్నారని చెప్పుకోవచ్చు. బిఆర్ఎస్ గెలిస్తే ప్రభుత్వంపై దుమ్మెత్తి పోసే అవకాశం మరింత పెరుగుతుంది. ఎంతమంది వచ్చినా ప్రజలు తమ వెన్నంటే ఉన్నారని చెప్పుకోవచ్చు. ఇక బిజెపి గెలిస్తే నరేంద్రమోడీ ఛరిష్మా అని ప్రచారం చేసుకుంటారు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌లపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని అంటారు. ఎన్నికల తరవాత ఇవే ప్రకటనలు కొంచెం అటుఇటుగా ఉంటాయి. పదేండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని ఓటరు మహాశయుడు మరిచిపోలేదు. రెండేండ్ల కాంగ్రెస్ మిగతా2లో...

## వందేమాతరానికి 150 ఏళ్లు

**ఏడాదిపాటు దేశ వ్యాప్తంగా ఉత్సవాలు**

**నేడు ఢిల్లీలో వేడుకలను ప్రారంభించనున్న ప్రధాని**



**న్యూఢిల్లీ, నవంబర్ 06:** జాతీయ గీతం 'వందేమాతరానికి' 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ప్రత్యేక ఉత్సవాలు నిర్వహించనుంది. భారతదేశ స్వాతంత్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, మిగతా2లో...

## 21న తిరుమలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**తిరుమల, నవంబర్ 06:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 21 తిరుమలలో శ్రీవెంకటేశ్వర స్వామివారిని దర్శించుకోనున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్రపతి 20న తిరుచానూరులో పద్మావతి అమ్మవారిని దర్శించు కుని అనంతరం తిరుమలకు చేరుకుంటారు.ఆలయ సంప్రదాయం ప్రకారం నవంబరు 21న రాష్ట్రపతి ముందుగా శ్రీ వరాహస్వామి మిగతా2లో...

## కాంగ్రెస్ పాపాలపై ప్రజల్లో కోపం!.. కేటీఆర్

**ఓడించడానికి జూబ్లీహిల్స్ ఎన్నికను ఒక అవకాశంగా వారు భావిస్తున్నారు**

**ఓటమి భయంతోనే రేవంత్ కాలికి బలపం కట్టుకొని గల్లీగల్లీలో ప్రచారం**

**కాంగ్రెస్ నేతలు ఎన్టీఆర్ విగ్రహాలను పెడితే ఆయన ఆత్మ క్షోభిస్తుంది**

**హెూంశాఖకు కాదు.. రేవంత్‌రెడ్డికి సహాయ మంత్రిగా బండి సంజయ్**

**ఓ టీవీ చానల్‌తో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**హైదరాబాద్,నవంబర్6:** వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలుచేస్తామని అధికారంలోకి వచ్చి విస్మరించిన కాంగ్రెస్ సర్కారుపై తెలంగాణ ప్రజలు తీవ్ర కోపంతో ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు చెప్పారు. జూబ్లీహిల్స్ మిగతా2లో...

## బీహార్ తొలి విడతలో 60.13శాతం పోలింగ్

- ప్రశాంతంగా ముగిసిన పోలింగ్
- డిప్యూటి సిఎం సిన్హా కారుపై దాడి



**పాట్నా,నవంబర్ 06:** దేశమంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూసిన బీహార్ ఎన్నికల్లో తొలి విడత పోలింగ్ పూర్తయింది. సాయంత్రం 5 గంటల సమయం వరకు 60.13 శాతం పోలింగ్ నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. బీహార్ రాష్ట్రంలోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు గానూ ఈ రోజు తొలిదశ పోలింగ్‌లో మిగతా2లో...



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

**మూడ్రోజుల పాటు మందు బంద్**

**హైదరాబాద్,నవంబర్6:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో సైబరాబాద్‌లో మూడు రోజుల పాటు మద్యం దుకాణాలు క్లోజ్ కానున్నాయి. నవంబర్ 9 సాయంత్రం 6 గంటల నుంచి నవంబర్ 11 సాయంత్రం 6 గంటల వరకు వైన్ షాపులు, బార్లు మిగతా2లో...

## గతంలో వచ్చిన 25వేల ఓట్లు తెచ్చుకోగలరా..?

- మీకు పదివేల లోపే ఓట్లు రాలుతాయి
- కిషన్ రెడ్డికి మంత్రి పొన్నం సవాల్



**హైదరాబాద్,నవంబర్6:** కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ మరోసారి సవాల్ విసిరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరఫున పోటీ చేసిన అభ్యర్థికి 25 వేల ఓట్లు వచ్చాయని, ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో 25 వేలకు ఒక్క ఓటు తగ్గకుండా తీసుకువస్తే.. మీరేం చెబితే అందుకు తాను సిద్ధం అని చెప్పారు. 25 వేల ఓట్లు బీజేపీ అభ్యర్థికి రాకపోతే.. తాను చెప్పింది చేయడానికి కిషన్ రెడ్డి సిద్ధమా? అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పదివేల లోపే బీజేపీకి ఓట్లు వస్తాయని పొన్నం ప్రభాకర్ జోస్యం చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా యూసఫ్ గూడలో ప్రచారంలో హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మిగతా2లో...

## జూబ్లీహిల్స్ అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం

**ఇందులో గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాత్రా ఉంది**

**ప్రచారంలో గత హామీలపై స్పష్టత ఇవ్వని కాంగ్రెస్**

**సన్నబియ్యంలో మెజార్టీ వాటా కేంద్రానిదే**

**ముస్లింలు కాంగ్రెస్‌కు ఇజ్జత్ అయితే..మరి హిందువులో**

**మీట్‌ద ప్రెస్ కార్యక్రమంలో కిషన్ రెడ్డి**



**హైదరాబాద్,నవంబర్6:** గ్రామస్థాయిలో ఉండే అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. ఉప ఎన్నిక అంశంలో ఇంకా సర్వేలలో స్పష్టత లేదని చెప్పారు. సోమాజీగూడలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో భారత రాష్ట్రసమితికి మూడో స్థానం వచ్చిందన్న ఆయన.. ఓటర్లలో ఏ పార్టీకి ఓటు వేయాలో ఇంకా స్పష్టత లేదని చెప్పారు. కాంగ్రెస్ నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారం లో 6 గ్యారంటీలను గానీ, 400 పైచిలుకు హామీల గురించి గానీ ఎక్కడా ప్రస్తావించడం లేదని, వ్యక్తిగత విమర్శలు చేయడంపైనే దృష్టి పెడుతోందని దుయ్యబట్టారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అనేక సమస్యలున్నాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గ్రామస్థాయిలో ఉండే అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్‌లో లేదని ఆయన వ్యాఖ్యానించారు. ఏ పార్టీకి ఓటు వేయాలనే దానిపై ఓటర్లు ఇంకా నిర్ణయానికి రాలేదని.. అందుకే సర్వేల్లో కూడా స్పష్టత లేదని కిషన్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ వెనుకబాటుకు గతంలో పాలించిన బిఆర్ఎస్ కూడా బాధ్యత వహించాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మిగతా2లో...

## మాజీ క్రికెటర్ల ఆస్తులపై ఇడి సోదాలు

**- ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల కేసులో 11.12 కోట్ల ఆస్తులు అటాచ్**



2లో

## బీహార్ తొలి విడతలో 60.13శాతం పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

భాగంగా 121 స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. మిగిలిన అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 11వ తేదీన ఎన్నికలు జరుగుతాయి. నవంబర్ 14వ తేదీన కౌంటింగ్ ఉంటుంది. మొత్తం 121 నియోజకవర్గాల్లో పోలింగ్ దాదాపు ప్రశాంతంగానే జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలో మాత్రం కాస్త ఆందోళన నెలకొంది. బీహార్ డిప్యూటీ సీఎం, లఖిసరాయ్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విజయ్ కుమార్ సిన్హా కారుపై దాడి జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను విజయ్ కుమార్ సందర్శిస్తున్న సమయంలో ఆయన కారును కొందరు వ్యక్తులు అడ్డుకునే యత్నం చేశారు . విజయ్ కుమార్ వాహనంపై చెప్పులు, పేడ విసరడంతో పాటు, ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. విజయ్ కుమార్ సిన్హా వాహనం ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు.బీహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశ పోలింగ్ హింసాత్మకంగా మారింది. గురువారం ఉదయం 7 గంటలకు తొలి దశ పోలింగ్ ప్రారంభమైంది. పోలింగ్ సమయంలో బీహార్ డిప్యూటీ సీఎం, లఖిసరాయ్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విజయ్ కుమార్ సిన్హా కారుపై దాడి జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలో ఈ ఘటన చోటుచేసుకుంది. తన కాన్వాయ్‌పై ఆర్జేడీ కార్యకర్తలు దాడి చేశారని, ఆ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మళ్లీ ఆటవిక పాలన తప్పదని విజయ్ కుమార్ సిన్హా హెచ్చరించారు. లఖిసరాయ్ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను విజయ్ కుమార్ సందర్శిస్తున్న సమయంలో ఆయన కారును కొందరు వ్యక్తులు అడ్డుకునే యత్నం చేశారు. విజయ్ కుమార్ వాహనంపై చెప్పులు, పేడ విసరడంతో పాటు, ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. విజయ్ కుమార్ సిన్హా వాహనం ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు. ఇందుకు సంబంధించి వీడియో వైరల్‌గా మారింది. తన నియోజకవర్గంలో ఓ పోలింగ్ బూత్‌ను స్వాధీనం చేసుకునేందుకు ఆర్జేడీ కార్యకర్తలు ప్రయత్నించారని, దీనిపై ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక యంత్రాంగం చర్యలు తీసుకోలేదని విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం పోలీసులు, భద్రతా సిబ్బంది వెంటనే స్పందించి జనసమూహాన్ని వెనక్కి నెట్టి, విజయ్ కుమార్ సిన్హా కాన్వాయ్‌ను సురక్షితంగా అక్కడి నుంచి పంపించారు. ఈ ఘటనపై ఎలక్షన్ కమిషన్ స్పందించింది. ఈ ఘటనపై వెంటనే చర్యలు తీసుకోవాలని బీహార్ రాష్ట్ర డీజీపీని భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఆదేశించినట్టు ఈసీ తెలిపింది.

## జూబ్లీహిల్స్‌లో ఎవరి ధీమా వారిది

(మొదటి పేజీ తరువాయి)

పాలనలో జరిగిన దురాగాతాలను కూడా గమనిస్తూనే ఉన్నాడు. ఇక, సమయం వచ్చింది. రేవంత్ బుల్డోజర్ పాలనకు తమ సిరా చుక్కతో బుద్ధి చెప్పాలని జూబ్లీహిల్స్ ఓటర్లను బిఆర్ఎస్ కోరుతోంది. మరో నాలుగు రోజుల్లో జరగనున్న ఉప ఎన్నికలో హస్తం పార్టీ 30వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తుందని సిఎం రేవంత్ ప్రచారం చేసుకుంటున్నారు. బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటలా పిలిచే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ హ్యాట్రిక్ విజయాలు సాధించారు. దురదృష్టవశాత్తు ఆయన అనారోగ్యంతో మరణించడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో హైదరాబాద్‌లోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఆసక్తి రేకెత్తిస్తున్నది. ఇక మైనార్టీలు ఎక్కువగా ఉన్న జూబ్లీహిల్స్‌లో ఆ వర్గం ఓటర్లను ఆకట్టుకోవడానికి అజారుద్దీన్‌కుఅ త్యవసరంగా మంత్రి పదవి కట్టబెట్టారు. దీంతో వారి మద్దతు కొంత కాంగ్రెస్ సాధించిందనే చెప్పాలి. ఎంఐఎం కూడా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వడం కలిసివచ్చే అంశం. ఓటర్లు ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా ఓటేసే అవకాశాలు ఉన్నాయని బిజెపి, బిఆర్ఎస్ ఆశగా ఉన్నాయి. ఇదే సందర్భంలో బిఆర్ఎస్ సొంత సర్వేలతో హడలెత్తించే ప్రయత్నంలో ఉంది. ప్రతి సర్వేలోనూ కారు దూసుకుపోయినట్టు ఉందని చెబుతోంది. . జూబ్లీహిల్స్ ఓటర్లలో 48 శాతం మంది కేసీఆర్ పార్టీకి మద్దతు ప్రకటించగా.. కాంగ్రెస్‌కు 42శాతం, బీజేపీకి 9శాతం మంది ఓటేస్తారని ముందే చెప్పుకుంటున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురనున్నట్టు సర్వే తేల్చిందని ప్రచారం చేసుకుంటున్నారు. రేవంత్ పాలనలో పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి బాగుందా?, కేసీఆర్ పాలనలో పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి బాగుందా? అనే ప్రశ్న ఇప్పుడు ఇక్కడ ఉత్పన్నం కానేకాదు. ఎందుకంటే ఇక్కడ ప్రభుత్వ అజమాయి షీయే ఉంటుంది. అధికారంలో ఉన్న పార్టీకి మాత్రమే ఉప ఎన్నికల్లో అనుకూలత ఉంటుంది. కాబట్టి కొంత అటుఇటుగా మాత్రమే మెజార్టీ ఉన్నా గెలుపు అవకాశాలు ఎక్కువగా అధికార పార్టీకి ఉంటుంది. ఇకపోతే ఇక్కడ ఎవరు గెలిచినా ప్రజలకు ఒరిగేదేమీ లేదు. ఇది ప్రజలకు కూడా బాగా తెలుసు.

## జూబ్లీహిల్స్ అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చలేదని, గ్యారెంటీలపై కాంగ్రెస్ స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సన్నబియ్యంలో మెజార్టీ వాటా కేంద్రానిదేనని కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. దీనికి సంబంధించి ఒక పోస్ట్ ను కూడా కిషన్ రెడ్డి తన సోషల్ మీడియా అకౌంట్లో పెట్టారు. 'ముస్లింలు కాంగ్రెస్ పార్టీకి 'ఇజ్జత్' అంటావు, మరి హిందువులు ఇజ్జత్ కాదా మిస్టర్ రేవంత్ రెడ్డి? మీ కాంగ్రెస్ ప్రభుత్వంలో హిందువులకు గౌరవం లేదా? ఎర్రగడ్డలో ఖబరస్థాన్ కోసం స్థలం ఇచ్చేందుకు మనసొచ్చింది కానీ, బంజారాహిల్స్‌లో పెద్దమ్మ తల్లి గుడికి 50 గజాలు స్థలం ఇవ్వడం ఎందుకు కుదరలేదు. హిందువులపై దాడులు జరుగుతున్నా పట్టించుకోవు. ఎన్నాళ్లు మజ్లిస్‌ను భుజాన ఎక్కించుకోని తిరుగుతావో తిరుగు. ప్రజలే నీకు గట్టి బుద్ధి చెబుతారని అంటూ కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఓటు వేయక పోతే సన్న బియ్యం, ఫ్రీ బస్ ఆగిపోతుంది అని సీఎం అన్నారు.. సన్నబియ్యం లో కేంద్ర ప్రభుత్వానిదే సింహభాగం.. ఏ విధంగా సీఎం ఆపుతారో చెప్పాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. సకల సమస్యలకు పరిష్కారం ఫ్రీ బస్సు అనే విధంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు వచ్చిన నిధులను, వచ్చిన సంస్థల వివరాలు కిషన్‌రెడ్డి వివరించారు. వచ్చే ఏడాది మొదటి త్రైమాసికంలో బీబీనగర్ ఎయిమ్స్ భవనాలు ప్రధానమంత్రి చేతుల మీదుగా ప్రారంభమవుతాయని వెల్లడించారు. 2 వందల బస్తీ దవాఖానలు కేంద్రం సహకారంతో నడుస్తున్నాయి. కేసీఆర్ పేరు మార్చారని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి 101 అభివృద్ధి కార్యక్రమాలు హైద్రాబాద్ పరిధిలో జరుగుతున్నాయన్నారు. రేవంత్ రెడ్డి స్థాయికు దిగజారి నేను అడ్డుకుంటున్నాను అని మాట్లాడుతున్నారు. మెట్రో గురుంచి కూడా మాట్లాడుతున్నారు.. ఎల్ అండ్ టి మేము చేయలేము అంటుంది? ఆ సంస్థతో ఒప్పందం కుదుర్చుకోవాలి? కొత్త డిపిఆర్ కేంద్రానికి ఇవ్వాల్సి ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. 'తెలంగాణ బిడ్డగా నా నియోజక వర్గం అభివృద్ధి కోరుకుంటా.. బాధ్యత రహితంగా మాట్లాడుతున్నారు రేవంత్ రెడ్డి.. తెలంగాణ కోసం మా కేంద్ర నాయకత్వాన్ని ఒప్పించాను.. వివిధ అంశాల పై కేసీఆర్‌కు 40 లెటర్లు రాశాను.. స్పందించలేదు.. అలాంటి వాళ్లు కూడా విమర్శలు చేస్తున్నారని కిషన్ రెడ్డి అన్నారు.. హైద్రాబాద్ లో డిఫెన్స్ మీద లక్ష 40 వేల కోట్లు ఖర్చు పెట్టింది కేంద్రం.. అని వెల్లడించారు. పత్తి రైతులు ఆందోళన చెందొద్దు? మార్చి వరకు పత్తి కొంటాం.. కాంగ్రెస్ పార్టీ వి కూడా చాలా సార్లు డిపాజిట్ రాలేదు.. జూబ్లీహిల్స్ నాకు తెలుసు? అక్కడి ప్రజలు ఓటు వేసేది.. కౌంటింగ్ రోజు తెలుస్తుంది ఎవరికి ఎన్ని ఓట్లు వస్తాయి.. రేవంత్ రెడ్డి మాటలను సిరియస్ గా తీసుకోవాల్సిన అవసరం లేదు.. ఆయన మాట్లాడుతూ పోతుంటారు మనం వింటూ పోవాలి.. కాళేశ్వరం మొత్తం ప్రాజెక్ట్ మీద సిబిఐ దర్యాప్తు జరపాలి అని మేము అడుగుతున్నాం.. హై కోర్టులో కేసు నడుస్తుంది.. నేను కూడా ఢిల్లితో మాట్లాడతా.. ఢిల్లి స్థాయిలో ఒప్పందం కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు జరిగింది. రేవంత్‌ను సీఎంగా కొనసాగించాలని రాహుల్‌కు ఇష్టం లేదని కేటీఆర్ అంటున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

## గతంలో వచ్చిన 25వేల ఓట్లు తెచ్చుకోగలరా..?


(మొదటి పేజీ తరువాయి)

'మా అభ్యర్థి యువకుడు, స్థానికుడు, ఉత్సాహవంతుడు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే అభివృద్ధికి అవకాశం ఉంటుందని ప్రజలు విశ్వసిస్తున్నారు. గతంలో అధికారంలో ఉండి కూడా అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేయడంతో ప్రజలు మావైపు ఉన్నారు. మేము అధికారంలోకి వచ్చి అందించిన అనేక సంక్షేమ పథకాలతో ప్రజలు కాంగ్రెస్ పార్టీ తరఫున సానుకూలంగా ఉన్నారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికలు ఏ విధంగా కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని అభివృద్ధి చేయించు కుంటున్నారో.. ఇక్కడి ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీని గెలిపించి అభివృద్ధి చేయించుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. బీఆర్ఎస్ పెన్షన్లు ఇచ్చిన నిధులను కూడా లెక్క చెబితే.. అది అభివృద్ధి అవుతుందా?. అభివృద్ధి చేయడం అంటే ఇన్ఫ్రాస్ట్రక్చర్ పరంగా డెవలప్ చేయడం. ఈ రెండు నెలల్లోనే ఇన్ఫ్రాస్ట్రక్చర్ పరంగా 2500 కోట్ల అభివృద్ధి పనులను చేశామని అన్నారు. 'దివంగత మాజీ ఎమ్మెల్యే గోపీనాథ్ తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేదు. ఇక మా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఇక్కడ సమస్యలను రిప్రెంటేషన్ చేయడంలో విఫలమయ్యాడు. భవిష్యత్తులో జూబ్లీహిల్స్ సంబంధించిన ప్రతి ఒక్క సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, కిషన్ రెడ్డికి సహకరించింది. అందుకే ఈ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గురుదక్షిణగా బీజేపీ అభ్యర్థిని బీఆర్ఎస్కు తాకట్టు పెట్టాడు. మీ ప్రచారం సరళి చూసిన ప్రజలు మీ సొంత ఎమ్మెల్యే రాజాసింగ్ బీఆర్ఎస్ పార్టీకి లొంగిపోయారని అంటున్నారు. బీఆర్ఎస్, బీజేపీలో మీ ఓటు ఎటు వేసిన సరే అనే ప్రవర్తన కనిపిస్తుందని ప్రజలే అంటున్నారు. మీరు కేంద్ర మంత్రిగా ఉన్నారు.. పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్నారు. ఈ శాసనసభ నియోజకవర్గంలో కూడా మీ పార్లమెంట్ పరిధిలోకే వస్తది. మరి నా చాలెంజ్ కు కిషన్ రెడ్డి సిద్ధమా?. ప్రజల స్పందన చూస్తే కచ్చితంగా మెజారిటీతోనే జూబ్లీహిల్స్ గెలవబోతున్నాం' అని మంత్రి పొన్నం ధీమా వ్యక్తం చేశారు.

## డిస్పీలకు శిక్షణ కార్యక్రమం

**• ప్రారంభించిన డిజిపి శివధర్ రెడ్డి**

**హైదరాబాద్,నవంబర్ 6:** గ్రూప్ 1లో ఎంపికైన 115 మంది డీఎస్పీలకు ట్రైనింగ్ కార్యక్రమం ప్రారంభమైంది. గురువారం ఉదయం డీజీపీ శివధర్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. టీజీపీఏకు చేరుకున్న డీజీపీకి టీజీపీఏ డైరెక్టర్ అభిలాష బిస్త్ గౌరవ వందనంతో స్వాగతం పలికారు. రాజేంద్రనగర్‌లోని టీజీపీఏలో ప్రొబేషనరీ డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ)లకు ట్రైనింగ్ ఇవ్వనున్నారు. డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. 115 మందితో ఇదే అతిపెద్ద డీఎస్పీ బ్యాచ్ అని అన్నారు.ఈ 10 నెలలు చాలా కష్టంగా ఉంటుందని.. అన్నింటినీ ఎదుర్కొని సమర్థవంతంగా నిలుస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. పోలీస్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూనే ప్రజల హృదయాలు గెలవగలగాలని నిర్దేశించారు. కొత్తగా రిక్రెట్ అయిన మహిళా డీఎస్పీలు వచ్చే తరానికి ఆదర్శంగా నిలవాలన్నారు. ట్రైనింగ్‌లో స్నేహపూర్వకం గా ఉంటూ.. ఒకరికి ఒకరు తోడ్పాటు అందించుకోవాలని సూచించారు.




## వందేమాతరానికి 150 ఏళ్లు

(మొదటి పేజీ తరువాయి)

ఐక్యతను పెంపొందిస్తున్న వందేమాతర గీతం 150 సంవత్సరాల వేడుకలు నవంబర్ 7 నుంచి వచ్చే ఏడాది నవంబర్ 7 వరకు ఏడాది పొడవునా దేశవ్యాప్తంగా జరగనున్నాయి. శుక్రవారం ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభోత్సవ వేడుకలు జరగనున్నాయి. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. బంకించంద్ర ఛటర్జీ రచించిన జాతీయ గేయం 'వందేమాతరం' 2025 నాటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది. 1875 నవంబర్ 7వ తేదీన అక్షయ నవమి పర్వదినం సందర్భంగా దీనిని రచించినట్లు చెబుతారు. ఆయన నవల 'ఆనందమఠ్'లో మొదటగా ఈ గేయం వెలుగు చూసింది. ఈ నవల అప్పట్లో 'బంగదర్శన్' అనే సాహిత్య పత్రికలో ధారావాహికగా వెలువడింది. ఆ తర్వాత 1882లో ఒక ప్రత్యేక పుస్తకంగా వచ్చింది. భారత్ భారీ సామాజిక, సాంస్కృతిక, రాజకీయ మార్పులకు లోనవుతున్న కాలమది. జాతీయ గుర్తింపు భావన, వలస పాలనపై ప్రతిఘటన పెరుగుతున్న ఆ కాలంలో వందేమాతరం.. మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా మార్చింది. జాతీయ సమైక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించింది. తర్వాత కొద్ది కాలంలో ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారింది. 1950 జనవరి 24న రాజ్యాంగ సభ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్.. వందేమాతరం స్వాతంత్య పోరాటంలో చారిత్రక పాత్ర పోషించిందని ప్రకటిస్తూ, జాతీయ గీతం జనగణమనతో సమానంగా వందేమాతరానికి గౌరవం ఇచ్చారు.

## 21న తిరుమలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

(మొదటి పేజీ తరువాయి)

ఆలయాన్ని, తరువాత శ్రీవెంకటేశ్వర స్వామివారి ఆలయాన్ని దర్శించుకోనున్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా ఏర్పాట్లపై గురువారం తిరుమలలోని పద్మావతి విశ్రాంతి భవనం సమావేశ మందిరంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయనతో పాటు సీవీఎస్వో మురళీకృష్ణ, ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు.

## మాజీ క్రికెటర్ల ఆస్తులపై ఇడి సోదాలు

**• ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల కేసులో11.12 కోట్ల ఆస్తులు అటాచ్**

**న్యూఢిల్లీ,నవంబర్ 06:** టీమ్ఇండియా మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్ ఆస్తులపై ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులు చేపట్టింది. వీరిద్దరూ అక్రమంగా 1లీబెట్ అనే ఆన్‌లైన్ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్ ను ఆమోదించారనే ఆరోపణల నేపథ్యంలో.. సంబంధిత మనీలాండరింగ్ దర్యాప్తులో భాగంగా జరిపిన సోదాల్లో రూ.11.14కోట్ల విలువైన ఆస్తులను ఈడీ తాత్కాలికంగా జప్తుచేసింది. ఈడీ జప్తు చేసిన ఆస్తుల్లో భారత మాజీ ఓపెనర్ శిఖర్ ధావన్ కు సంబంధించి రూ.4.5 కోట్ల విలువైన స్థిరాస్తులు ఉండగా, మాజీ స్టార్ బ్యాట్స్‌మెన్ సురేశ్ రైనాకు చెందిన రూ.6.64 కోట్ల విలువైన మ్యూచ్‌వల్ ఫండ్స్ పెట్టుబడులు ఉన్నట్టు సమాచారం. వీరిరువురూ 1లీబెట్, దాని అనుబంధ బ్రాండ్‌లతో ప్రత్యక్షంగా/పరోక్షంగా సంబంధమున్న విదేశీ సంస్థలతో ఉద్దేశపూర్వకంగా ఎండార్స్‌మెంట్ ఒప్పందం కుదుర్చుకున్నట్టు సంబంధిత అధికారులు ఆరోపించారు. ఈ ప్రమోషనల్ ఒప్పందాలే భారతీయ వినియోగదారులలో అక్రమ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్ విస్తరణకు సాయపడి ఉండొచ్చని, ఫలితంగానే ఈడీ అధికారులు దర్యాప్తు చేపట్టినట్టు తెలుస్తోంది. అయితే.. ఈ ఘటనపై ఇప్పటివరకూ రైనా, ధావన్‌లెవరూ స్పందించలేదు.రైనా, ధావన్‌లతో పాటు మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్ప, నటులు సోనూసూద్, ఊర్వశి రౌతేలా, తృణమూల్ కాంగ్రెస్ మాజీ ఎంపీ మిమి చక్రవర్తి , బెంగాలీ నటుడు అంకుష్ హజ్రా వంటి పలువురు ప్రముఖులనూ ఈడీ ప్రశ్నించింది. బెట్టింగ్ ఎలాట్‌ఫామ్ దాని అనుబంధ సంస్థలతో వీరికి సంబంధమున్నట్టు వస్తున్న వార్తల నేపథ్యంలో వీరిని విచారించినట్టు తెలుస్తోంది. ఇక్కడి చట్టాల ఉల్లంఘనలకు పాల్పడుతోందన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ దర్యాప్తులు చేపట్టింది. భారతదేశంలో బెట్టింగ్ వంటి వాటిపై నిషేధం ఉన్నప్పటికీ ఈ ప్లాట్‌ఫామ్ మాత్రం ఆన్‌లైన్ ప్రమోషన్లు, ప్రముఖుల ఆమోదంతో యువతను ఆకర్షిస్తోందని సమాచారం.

## కాంగ్రెస్ పాపాలపై ప్రజల్లో కోపం!.. కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఉప ఎన్నికలను తమకు వచ్చిన గొప్ప అవకాశంగా ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. అందుకే ఓటమి భయంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, 14 మంది మం త్రులు కాలికి బలపం కట్టుకొని గల్లీగల్లీ తిరుగుతున్నారని విమర్శించారు. ఒక ఉప ఎన్నిక కోసం కుల సంఘాలతో మీటింగ్‌లు పెట్టిన ఏకైక ముఖ్యమంత్రి అని దుయ్యబట్టారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో చెప్పడానికి ఇదే నిదర్శనమని అన్నారు. హైదరాబాద్‌లో గురువారం ఓ టీవీ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కేటీఆర్ పలు విషయాలను వెల్లడించారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

మూసివేయనున్నారు. అలాగే ఎన్నికల ఓట్ల లెక్కింపు రోజు నవంబర్ 14న ఉదయం 6 గంటల నుంచి లెక్కింపు పూర్తయ్యే వరకు, అవసరమైతే రిపోల్ రోజు కూడా వైన్ షాప్స్ బంద్ కానున్నాయి. ఈ మేరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మోహంతీ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ ఎక్సైజ్ చట్టం 1968లోని సెక్షన్ 20 ప్రకారం అవినాష్ మోహంతీ ఆదేశాలు జారీ చేశారు. ఉత్తర్వుల ప్రకారం.. సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రాంతాల్లో ఉన్న అన్ని వైన్ షాపులు, టాడీ దుకాణాలు సహా రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్లు, స్టార్ హోటల్స్, రిజిస్టర్డ్ క్లబ్‌లలోని బార్లు మూసివేయనున్నారు. ఈ ఆదేశాలు 9 సాయంత్రం 6 గంటల నుండి నవంబర్ 11 సాయంత్రం 6 గంటల వరకు అమల్లో ఉంటాయి. ఎన్నికల ఓట్ల లెక్కింపు రోజు, అవసరమైతే రిపోల్ రోజు కూడా ఆంక్షలు కొనసాగుతాయి. ఈ ఆదేశాలు ప్రజాప్రతినిధుల చట్టం 1951 లోని సెక్షన్ 135-ప్రకారం జారీ చేయబడ్డాయని కమిషనర్ అవినాష్ మోహంతీ తెలిపారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఎసిబి సోదాలు

**హైదరాబాద్,నవంబర్ 6:** హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు చేపట్టింది. పలు ఫిర్యాదులు రావడంతో ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. ఎపిలో ఇప్పటికే పెద్ద ఎత్తున సోదాలు సాగాయి. ఈ క్రమంలో నగరంలోని మూసాపేట్, కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో డాక్యుమెంట్స్ రైటర్స్ లేనిదే రిజిస్ట్రేషన్ పక్రియ జరగట్లదవే వరుస ఫిర్యాదుల నేపథ్యంలోనే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తనిఖీలు నిర్వహించినట్టు తెలిపారు హైదరాబాద్ ఏసిబి డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి.. ప్రజల నుంచి వచ్చిన కంప్లైంట్ లకు బలం చేకూరే విధంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తనిఖీలు చేసే సమయంలో 15మందికి పైగా డాక్యుమెంట్ రైటర్స్ ఆఫీస్ లోనే స్లాట్ బుకింగ్ కన్నా పదుల లంఖ్యలో ఎక్కువ డాక్యుమెంట్స్ తో ఉండడంపై అధికారులు దృష్టి పెట్టారు.

చర్చ
తెలుగు దిన పత్రిక

శుక్రవారం,
నవంబర్ 07, 2025



# ప్రభుత్వ హాస్పిటల్ అవినీతిపై కరీంనగర్ జిల్లా కలెక్టర్ గారికి లీగల్ నోటీస్

**- అవినీతి అధికారులను సస్పెండ్ చేసి ఉద్యోగం నుండి రిమూవ్ చేయాలి.**

**- ప్రభుత్వ హాస్పిటల్ రూ.4.50కోట్లకుపైగా అవినీతి కుంభకోణం పై తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ మరియు సీపి, ఇతర అధికారులకు లీగల్ నోటీసు.**

**- ఏఐఎఫ్బి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ కరీంనగర్**



చర్చ :- కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన 4.50 కోట్ల అవినీతి కుంభకోణంపై ఎలాంటి చర్యలు తీసుకోనందున, అవినీతి అధికారులైన డాక్టర్ కృష్ణప్రసాద్, డాక్టర్ నవీన అదే స్థానంలో కొనసాగించడంపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర డీజీపీ, ప్రిన్సిపాల్ సెక్రటరీ హెరింశాఖ, హెల్త్ మెడికల్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెక్రటరీ, తెలంగాణ స్టేట్ విజిలెన్స్ కమిషన్, కరీంనగర్ జిల్లా కలెక్టర్, సీపీ, డైరెక్టర్ జనరల్ యాంటీ కరప్షన్ బ్యూరోకు లీగల్ నోటీస్ పంపించినట్లు అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ తెలిపారు. గురువారం కరీంనగర్లో జిల్లా కార్యాలయంలో అల్ ఇండియా యూత్ లింగ రాష్ట్ర కన్వీనర్ రావుల ఆదిత్య, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కె. బద్రినేత, ప్రశాంత్, సుధామ్ తో కలిసి బండారి శేఖర్ మాట్లాడుతూ కరీంనగర్ జనరల్ హాస్పిటల్ లో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు చెందిన రూ.4,50,00,000/- దుర్వినియోగం చేయడం వంటి కుంభకోణంలో పాల్గొన్న డాక్టర్ కృష్ణ ప్రసాద్, డాక్టర్ అజయ్ ప్రసాద్, డాక్టర్ నవీన, డాక్టర్ మొహమ్మద్ అలీమ్, డాక్టర్ రత్నమాల, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ జ్యోతి గార్లపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని అప్పటి విచారణ అధికారి డాక్టర్ కె. లలితా దేవి 08-01-2024న కరీంనగర్లోని అప్పటి డీఎంహెచ్వో యొక్క విచారణ నివేదిక కాపీ జిల్లా కలెక్టర్ గారికి ఇచ్చి దాదాపు రెండు సంవత్సరాలు అవుతున్న అధికారులపై చట్టపరమైన మరియు క్రమశిక్షణా చర్యలు తీసుకోలేదు. అందుకే బండారి శేఖర్ ఒక బాధ్యత కలిగిన పౌరుడిగ వీరిపై ఎందుకు చర్యలు తీసుకోలేదు అని లీగల్ నోటీసు పంపించడం జరిగిందన్నారు.అవినీతి అధికారులు ఎటువంటి బిల్లులు సమర్పించకుండా ఒకరితో ఒకరు కుమ్మక్కయి గొలుసు చర్యలో పాల్గొన్నా రని తేలింది. 2021 నుండి 2024 వరకు కరీంనగర్ జిల్లా జనరల్ హాస్పిటల్లోని అప్పటి సూపరింటెండెంట్ మరియు ఇతర వైద్యులు హాస్పిటల్ డెవలప్ మెంట్ సొసైటీ నిధులు, కాయకల్ప్, మరియు ఆసుపత్రి నిర్వహణ కోసం డీజిల్ మరియు పెట్రోల్ ఖర్చులు వంటి అనేక విభాగాల కింద 4.50 కోట్లు పెద్ద ఎత్తున దుర్వినియోగం చేశారు. అవినీతి కార్యకలాపాలకు పాల్పడ్డ డాక్టర్ కృష్ణ ప్రసా డాక్టర్ కృష్ణ ప్రసాద్ (అప్పటి సూపరింటెండెంట్, జిల్లా జనరల్ హాస్పిటల్, కరీంనగర్ ఇప్పుడు సూపరిం టెండెంట్, టీవీవీపీ కరీంనగర్) మరియు డాక్టర్ నవీన (ప్రస్తుతం ఆర్ఎంవో, జిల్లా ప్రధాన కార్యాలయ ఆసుపత్రి, డాక్టర్ అజయ్ కుమార్, డాక్టర్ మొహమ్మద్ అలీమ్, డాక్టర్ రత్నమాల, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ జ్యోతిలతో పాటు %దీ.చీ.నా% చట్టం సెక్షన్ 316, 317, 318 మరియు అవినీతి నిరోధక చట్టం యొక్క సెక్షన్ 13(1)(%ఎ) డ (స%) నిబంధనల కింద ప్రాసిక్యూట్ చేయబడతారు. మరియు పబ్లిక్ సర్వెంట్స్ ఎంక్వైరీ యాక్ట్, 1950 కింద వారి ఆస్తుల అసమానతపై విచారణ మరియు దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లోగా ఈ లీగల్ నోటీస్కు మా అడ్వకేట్ గారికి సమాధానం ఇవ్వని యెడల న్యాయస్థానంలో చట్టపరంగా పోరాడతానని తెలిపారు.

# సిమెంట్ రోడ్డులో కలిసి పోయిన అంజన్న విగ్రహం

**- మండిపడుతున్న వి. హెచ్. పి. బీజెపి నేతలు**





చర్చ, జగిత్యాల, నవంబర్ 6: రోడ్డు విస్తరణ పనుల్లో ఆంజనేయుని విగ్రహం సిమెంట్ లో కూరుకు పోయిన సంఘటన ధర్మ పురిలో జరుగగా వి. హెచ్. పి. బిజెపి నేతలు మండి పడుతున్న ఘటన ఇది. జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణం లో కోనేరు దారిలో ప్రాచీన కాలం నుంచి రోడ్డు పక్కన ఆంజనేయ స్వామి విగ్రహం ఉండేదని స్థానికులు తెలిపారు. ఇటీవల కోనేరు దారిలో ఓ కాంట్రాక్టర్ చేపట్టిన సి. సి రోడ్డు నిర్మాణం సమయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించగా ఇందులో ఆంజనేయుడి విగ్రహం రోడ్డులో సగానికి పైగానే కురుకుపోయిందని స్థానికులు అంటున్నారు. ఈ విషయం తెలిసిన విశ్వహిందూ పరిషత్, బిజెపి నేతలు, కార్యకర్తలు ఈ సంఘటన ను నిరసిస్తూ ధర్మ పురి ఆలయ ఈ. వో కు వినతి పత్రం అందించారు. అంజన్న విగ్రహాన్ని యదాస్థానంలో పూర్వరీతిలో ఉంచాలని లేకుంటే ఆందోళన తప్పదని హెచ్చరించారు.

# జూబ్లీహిల్స్ కొల్లూరు డబల్ బెడ్ రూమ్ సముదాయంలో ప్రచారం

**- పాల్గొన్న ఖమ్మం పార్లమెంటు సభ్యులు రఘురాం రెడ్డి,**

**- నర్సారెడ్డి భూపతి రెడ్డి.**





జూబ్లీహిల్స్, నవంబర్ 6(చర్చ)





జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రెండో రోజు కొల్లూరు లోని ప్రభుత్వ డబల్ బెడ్ రూమ్ వసతి సముదాయంలో కాలనీవాసులకు సత్వరమే మౌలిక వసతులు కల్పిస్తూ, ప్రధాన సమస్యల పరిష్కారం దిశగా అధికారులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. కాలనీలో నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు పరిష్కారం దిశగా అధికారులతో చర్చించి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం, ప్రధాన రహదారి నుంచి కాలనీలోకి వెళ్లేచోట ఇన్ అండ్ అవుట్ వేరువేరుగా ఏర్పాటు చేయాలని రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంటు సభ్యులు రఘురాం రెడ్డి, మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి మరియు పొల్యూషన్ బోర్డ్ మెంబర్ సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూపతి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నిరుపేద కుటుంబాలకు సన్న బియ్యం, ఇల్లు లేని పేద కుటుంబాలకు గృహ నిర్మాణానికై ఐదు లక్షల రూపాయలు ఇస్తున్న దేశంలోనే ఏకైక రాష్ట్రం ప్రస్తుత మన తెలంగాణ ప్రభుత్వం అని తెలిపారు.

# సేవా భావం, క్రమశిక్షణతో పనిచేయాలి

**- జిల్లా ఎస్పి అశోక్ కుమార్.**



చర్చ, జగిత్యాల, నవంబర్ 6: సేవాభావం, నిబద్ధత, క్రమశిక్షణ తో పనిచేయాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. గురువారంపదోన్నతి బదిలీపై జగిత్యాల జిల్లాకు వచ్చిన హెడ్ కానిస్టేబుళ్లు జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ కొత్త గా జగిత్యాల కు వచ్చిన సిబ్బందికి పదోన్నతి శుభాకాంక్షలు తెలిపారు. పదోన్నతి తో పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు.

# ప్రజాపాలనలో విద్యార్థుల బకాయిలు ఇవ్వరా?

**- ఫీజు బకాయిలు ఇవ్వకపోతే ప్రభుత్వాన్ని పాతరేస్తాం**

**-విద్యార్థులను చదువులకు దూరంచేసింది రేవంత్ రెడ్డే**

**- రెండు రోజుల్లో ఇవ్వకపోతే సీఎం ఇంటిని ముట్టడిస్తాం**

**- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి**






చర్చ :- కరీంనగర్ :రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నత విద్యార్థుల చదువులను రోడ్డున పడేసి విద్యార్థులను చదువులకు దూరం చేసింది రేవంత్ రెడ్డే అని,ప్రజాపాలనలో 4 రోజుల నుండి 2000 పైగా ఉన్నతవిద్య కళాశాలలు బంద్ ఉండి లక్షలాది మంది విద్యార్థులు ఇంటి వద్ద ఉన్న ప్రభుత్వం మౌనంగా ఉండటం సిగ్గుచేటని, జూబ్లిహిల్స్ ఎన్నికల పై ఉన్న శ్రద్ధ విద్యార్థుల చదువులపై లేకపోవడం సిగ్గుచేటని, రెండు రోజుల్లో ఫీజు బకాయిలు విడుదల చేయకపోతే లక్షలమంది విద్యార్థులతో కలిసి సీఎం ఇంటిని ముట్టడిస్తామని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి హెచ్చరించారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, 4రోజులుగా కళాశాలలు బంద్ ఉన్న ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉంటూ విద్యార్థుల చదువులతో చెలగాటం ఆడటాన్ని ఖండిస్తూ ఈరోజు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కరీంనగర్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాంప్ కార్యాలయం ముట్టడికి కార్యాలయంలోకి వెళ్ళేందుకనాయకులు ప్రయత్నించగా పోలీసులకు, నాయకులకు మధ్య తీవ్రత తోపులాట అడ్డుకొని అరెస్ట్ చేసిన పోలీసులు రెండవ పట్టణ పోలీసు స్టేషన్ కి తరలించారుఈ సందర్భంగా మణికంఠ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో 4రోజుల నుండి2000 పైగా ఉన్నత విద్య కళాశాలలు బంద్ ఉన్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, నేడు రాష్ట్రంలో విద్యార్థులు ఉండాల్సిన కళాశాలలు మూసిఉన్నాయని,తరగతుల్లో ఉండాల్సిన విద్యార్థులు ఇంటి వద్ద ఉండే పరిస్థితికి కారణం సీఎం రేవంత్ రెడ్డి అని, రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు తాము అధికారంలోకి వచ్చాక వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 23 నెలలు గడుస్త ఉన్న ఫీజు బకాయిలు ఎందుకు విడుదల చేయడం లేదో సమాధానం చెప్పాలని, గతంలో కళాశాలల వారు బంద్ చేస్తే దసరా దీపావళి లోపు 1200 కోట్లు విడుదల చేస్తామని చెప్పి మాట తప్పి కేవలం 300 కోట్లు విడుదల చేశారని, ప్రైవేట్ యాజమాన్యాలకు ఇవ్వాల్సిన బకాయిలు ఇవ్వమంటే ఇవ్వకుండా పెండింగ్ బకాయిలు ఇవ్వమన్నందుకు విజిలెన్స్ తనిఖీల పేరిట ప్రభుత్వం బెదిరింపులు చేయడం సిగ్గుచేటని, ఫీజు బకాయలని విడుదల చేసిన తర్వాతనే విజిలెన్స్ తనిఖీలు నిర్వహించాలని, రాష్ట్రం అప్పుల్లో ఉన్నా సంక్షేమ పథకాలు, ఎన్నికల హామీలు అమలు చేస్తున్నామని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వాల్సిన 10,000 వేల కోట్ల ఫీజు బకాయిలు ఎందుకు ఇవ్వడం లేదని, ఫీజు బకాయిల విడుదల లేక విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం కళాశాలలకు అప్పులు చేసి మరి ఫీజులు కట్టే పరిస్థితి వచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వం అందాల పోటీలకు, మంత్రులు హెలికాప్టర్లో తిరగడానికి, పక్క రాష్ట్రాల్లో పత్రిక ప్రకటనలు ఇవ్వడానికి ఉన్న నిధులు విద్యార్థుల ఉన్నత చదువులకు ఆసరాగా ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ పథకానికి నిధులు ఇవ్వకుండా నేడు కళాశాలలు బంద్ చేసే పరిస్థితి ప్రభుత్వమే తీసుకొచ్చిందని, కళాశాలలు బంద్ చేయడం వల్ల లక్షలాది మంది విద్యార్థుల చదువులకు పూర్తిగా ఆటంకం కలుగుతుందని, కనీసం ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుపై దృష్టి పెట్టకుండా ఫీజు బకాయిల విడుదలలో నిర్లక్ష్యం చేయడం వల్ల లక్షలాది మంది విద్యార్థులు నేడు రాష్ట్రంలో ఫీజు బకాయిల విడుదల లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అటు ప్రైవేట్ కళాశాలలు సైతం ఫీజు బకాయిల విడుదల లేక కళాశాలల నిర్వహణ చేయలేక, సిబ్బందికి జీతాలు ఇవ్వలేని స్థితిలో యాజమాన్యాలు ఉన్నాయని, సీఎం రేవంత్ రెడ్డి తన వద్ద విద్యాశాఖ ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేయించడంలో వైఫల్యం చెందడానీ,మంత్రులు సీఎం పై ఒత్తిడి తెచ్చి విద్యార్థుల చదువులకు ఆటంకాలు లేకుండాప్రభుత్వం వెంటనే కళాశాలల యాజమాన్యాలతో చర్చలు జరిపి బంద్ విరమింప జేసి పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలని, ప్రభుత్వం వెంటనే మొత్తం ఫీజు బకాయిలు విడుదల చేయాలని లేనిపక్షంలో రెండు రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని మణికంఠ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మచ్చ రమేష్, రేణికుంట్ల ప్రీతం, మంద, అనిల్, రామారాపూ వెంకటేష్ ,కుర్ర రాకేష్, జిల్లా ఆఫీస్ బేరర్స్ మామిడిపల్లి హేమంత్,కనకం సాగర్, నాయకులు. తదితరులు పాల్గొన్నారు

# అట్టహాసంగా స్పోర్ట్స్ మీట్ ప్రారంభం

**- జ్యోతి వెలిగించి ప్రారంభించిన కలెక్టర్**




చర్చ :- కరీంనగర్ మానకొండూరు మండలం దేవంపల్లిలోని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో 11వ జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్-2025 అట్టహాసంగా ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జ్యోతి వెలిగించి ఈ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభ పాటవాలను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ పాల్గొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. జూన్ 3 పరిధిలోని సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాల పరిధిలోని 12 సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లకు చెందిన బాలురు ఈ పోటీల్లో పాల్గొననున్నారు. 6, 7, 8 తేదీల్లో జరిగే ఈ స్పోర్ట్స్ మీట్లో వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్, హై జంప్, లాంగ్ జంప్ వంటి క్రీడా పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారు. కార్యక్రమంలోఅడిషనల్కలెక్టర్అశ్వినితానాజీవాకడే, ప్రిన్సిపాల్ జగన్నాథం,అధికారులు పాల్గొన్నారు.

శుక్రవారం,
నవంబర్ 07, 2025

నిజాల నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక



# దోషులను వెంటనే అరెస్టు చేయాలని సిపిఎం నిరసన





**చర్చ, సత్తుపల్లి:** కల్లూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ నందు సిపిఎం రాష్ట్ర నాయకులు, పాతర్లపాడు మాజీ సర్పంచ్ సామినేని రామారావును హత్య చేసిన దుండగులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన గళం చేపట్టారు. స్థానిక పార్టీ కార్యాలయం నుండి పట్టణ కేంద్రంలో దోషులను వెంటనే శిక్షించాలంటూ నాయకులు, కార్యకర్తలు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం డివిజన్ నాయకులు తన్నీరు కృష్ణార్జునరావు మాట్లాడుతూ 24 గంటల్లో దోషులను అరెస్ట్ చేయకపోతే సిపిఎం పార్టీ చూస్తూ ఊరుకోదని, తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. పేద, బడుగు, బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటాలు చేస్తూ, ఇల్లు, ఇళ్ల స్థలాలు కోసం తన భూమినే అమ్మి నిరంతరం గ్రామ అభివృద్ధి కోసం పనిచేస్తూ, సౌమ్యుడిగా ఉంటూ ప్రజల క్షేమం కోరే వ్యక్తిని అత్యంత కిరాతంగా హత్య చేయడం దురదృష్టకరమని అన్నారు. గుండా రాజకీయాలు, హత్యా రాజకీయాలను ఖండించారు. ఇప్పటికైనా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే 24 గంటలలో దోషులను అరెస్ట్ చేయించాలని డిమాండ్ చేశారు.

## రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి: అమర్లపూడి శరత్




**చర్చ, సత్తుపల్లి:** ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) ఖమ్మం జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు ఈనెల 9వ తేదీన నేలకొండపల్లి మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని యూనియన్ జిల్లా కోశాధికారి అమర్లపుడి శరత్ తెలిపారు. గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, కార్మికవర్గ కర్తవ్యాలు అనే అంశాన్ని టియుసిఐ రాష్ట్ర అధ్యక్షులు కే.సూర్యం, భారత కార్మికోద్యమ చరిత్ర అనే అంశాన్ని రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎల్.పద్మ, 'టియుసిఐ నిర్మాణం%-%పని విధానం' అనే అంశాన్ని జిల్లా కార్యదర్శి జి.రామయ్య బోధిస్తారని ఆయన పేర్కొన్నారు. కార్మిక వ్యతిరేక, యాజమాన్య అనుకూలమైన నాలుగు లేబర్ కోడ్‌లను పార్లమెంట్‌లో ఆర్డినెన్స్‌గా ఆమోదించడం వలన తెలంగాణ రాష్ట్రంలో కార్మికులకు 10 గంటల పని విధానం అమలై కట్టు బానిసలుగా పనిచేయాల్సి వస్తుందని, తక్షణమే 10 గంటల పని విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేబర్ డిపార్ట్‌మెంట్ తీసుకొచ్చిన జీవో నెంబర్ 12ను వెంటనే ఉపసంహరించుకోవాలని, దీనివలన కార్మికులకు వచ్చే ఇన్సూరెన్స్‌ను కోత విధించడం, పూర్తిగా నిరాకరించడం జరుగుతుందని తెలిపారు. దీనికి వ్యతిరేకంగా కార్మికవర్గం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిహెచ్. వెంకటేష్, బి.మురళికృష్ణ, పి.వెంకటేశ్వరరావు, ఏ. శ్రీనివాస్, సత్యనారాయణ, సిహెచ్. శ్రీను పాల్గొన్నారు.

## బీసీలకు 42శాంతం రిజర్వేషన్ అమలు చేయాలి



**చర్చ నవంబర్ 6 ములుగు జిల్లా** ములుగు లో అంబేద్కర్ విగ్రహం ముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసిన తెలంగాణ ప్రజాసేన వ్యవస్థాపకుడు బొమ్మ కంటి రమేష్ వర్మ సంపూర్ణ మద్దతు ఇచ్చా రు ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు జనమ తమాషా ప్రకారం 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడం న్యాయమేనని రమేష్ వర్మ అన్నారు అదేవిధంగా బీసీలు ఐదు శాతం జనాభా ఉన్న ఓసీలు, పదిహేడు శాతం ఉన్న ఎస్సీలు, తొమ్మిది శాతం ఉన్న ఎస్టీలకు రిజర్వేషన్ ఉన్నా, 52 శాతం జనాభా ఉన్న బీసీలకు కేవలం 42 శాతం రిజర్వేషన్ ఉండాలని బీసీలకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా సాధన సమితి ముంజల బిక్షపతి ధారావత్ దేవ నాయకు బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# డోర్ టు డోర్ ప్రచారం నిర్వహిస్తున్న హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**సిద్దిపేట జిల్లా చర్చ:- హుస్నాబాద్** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా యూసఫ్ గూడ డివిజన్లోని శ్రీకృష్ణ నగర్ లో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహిస్తున్న హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య ప్రచారంలో ప్రజా పాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న పథకాల గురించి వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు చేతి గుర్తుకు



ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని శ్రీ కృష్ణా నగర్ కాలనీ వాసులను కలిసి ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటు వేసి నవీన్ యాదవ్ గెలిపించాలని కోరారు ఇందులో భాగంగా ప్రచారంలో పాల్గొన్న హుస్నాబాద్ కాంగ్రెస్ నాయకులు సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య వైస్ చైర్మన్ ఎగిడి ఐలయ్య



వెంకటస్వామి పూదరి శ్రీనివాస్ గౌడ్ వల్లపు రాజు పున్నసది అలువోజు రవీందర్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గ్రామ దేవతల విగ్రహాల కూల్చివేత

- అగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు ,హిందూ సంఘాలు.









**చర్చ, గోదావరిఖని నవంబర్ 06):** పట్టణ అభివృద్ధి, రోడ్ల విస్తరణ పేరుతో అధికారులు, అధికార పార్టీ నేతలు పైశాచికత్వానికి పాల్పడుతున్నారని ప్రతిపక్ష నేతలు ఆరోపిస్తున్నారు. ఇదే క్రమంలో పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలోని రోడ్ల మధ్యలో, రోడ్డుకు ఇరు పక్కల, వివిధ కాలనీలలో ఉన్న గ్రామ దేవత గుడిలను కార్పొరేషన్ అధికారులు రాత్రికి రాత్రే



కూల్చివేశారు. దీంతో తెల్లవారి సరికి పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ ప్రాంతాలను, కుటుంబాలను చల్లగా చూడాలనే ఉద్దేశంతో గ్రామదేవతలకు ఏడాదికి ఒకసారి పెద్ద ఎత్తున స్థానికులు గ్రామ దేవతలకు చిన్నపాటి గుడులను నిర్మించుకొని పూజలు చేస్తుంటారు. ఇవి కూడా అభివృద్ధికి, రోడ్ల విస్తరణకు అడ్డుగా ఉన్నాయనే ఉద్దేశంతో అధికారులు పైశాచికత్వానికి పాల్పడటం పట్ల ప్రజలు, ప్రతిపక్ష నేతలు దుమ్మెత్తి పోస్తున్నారు. పట్టణంలోని సుమారు 50 కి పైగా గ్రామ దేవతలు పోచమ్మ, మైసమ్మ, వేల్పులమ్మ గుడులను నేలమట్టం చేయడాన్ని జనాలు వ్యతిరేకిస్తున్నారు. దీనిపై హిందూ సంఘాలు సైతం కోపోద్రిక్తులవుతున్నారు. కార్పొరేషన్ అధికారులా... గుర్తుతెలియని వ్యక్తులా... అనే దానిపై వన్ టౌన్ పోలీసులు ఆరా తీస్తున్నారు. ఏది ఏమైనా అధికారులు ఇలాంటి ఆకృత్యాలకు పాల్పడడం పట్ల జనాలలో తీవ్ర వ్యతిరేక భావాలు ఏర్పడుతున్నాయి. ఈ విషయంలో రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ సరైన విధానం కాదని పేర్కొన్నారు.ఈ విషయంలో హిందూ సంఘాలు ,స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి
- వరిపంట నష్టానికి ఎకరానికి రూ.25 వేలు పరిహారం ఇవ్వాలి
- ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని రైతాంగాన్ని రక్షించాలి
- కలెక్టర్ సుమిత ప్రమేలా గారికీ వినతి పత్రం అందజేసిన సుంకె రవిశంకర్
- మాజీ శాసనసభ్యులు

**కరీంనగర్:(చొప్పదండి నియోజకవర్గం)**
మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశం కర్, నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులతో కలసి గురువారం కరీంనగర్ కలెక్టర్ సుమిత ప్రమేలా గారికీ వినతి పత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.గత వారం రోజుల క్రితం కురిసిన వర్షం కారణంగా చొప్పదండి నియోజక వర్గంలో వేల ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నదన్నారు.రైతులు ఇంత అరిగోస పడుతున్న జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఉత్తంకుమార్





రెడ్డి స్వయంగా ఆయనే సివిల్ సప్లై మంత్రిగా ఉండి కూడా,

కనీసం ఒక్క రివ్యూ కూడా పెట్టిన దాఖలు లేవు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నాయకులు ప్రజలతో రైతులతో మమేకమై స్థానిక సమస్యల పట్ల పూర్తిగా అవగాహనతో ఉండి ఎప్పటికప్పుడు పర్యవేక్షించేవారన్నారు.ఇప్పుడు ఎన్నికైన చొప్పదండి శాసనస భ్యుడు ఎక్కడుంటాడో ఎవరికి తెలియదు అన్నారు.ప్రజలు మిమ్మల్ని గెలిపించింది, ఇందుకేనా అని ప్రశ్నించారు. గత రెండు సంవత్సరాల నుండి రైతుల పట్ల ఇదే తంతు కొనసాగడం బాధాకరమని అన్నారు.చొప్పదండి నియోజకవర్గం లో 300 పైచిలుకు కొనుగోలు సెంటర్లు ఉంటే, ఇప్పటివరకు పది నుండి పదిహేను శాతం వరకే సెంటర్లు ప్రారంభోత్సవం జరిగినాయి అని, అన్నారు.దయచేసి ఇప్పటికైనాజిల్లా అధికారు లు క్షేత్రస్థాయి పరిశీలన చేసి పంట నష్టం అంచనా వేసి, పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25 వేల చొప్పున నష్ట పరిహారం చెల్లించాలన్నారు. తడిసిన వరి ధాన్యాన్ని కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.వడ్లకు నల్లగిం జ, తేమ ఉన్నా, రైస్ మిల్లర్లు వెనక్కి పంపకుండా కొనుగో లు చేయాలని, పత్తి రంగు మారినా, మ్యాచర్ తో సంబంధం లేకు ండా సీసీఐ ద్వారా కొనుగోలు చేయాలని ఆయన పేర్కొన్నారు.

# బీసీలకు 42శాంతం రిజర్వేషన్ అమలు చేయాలి

**చర్చ నవంబర్ 6 ములుగు జిల్లా** ములుగు లో అంబేద్కర్ విగ్రహం ముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసిన తెలంగాణ ప్రజాసేన వ్యవస్థాపకుడు బొమ్మ కంటి రమేష్ వర్మ సంపూర్ణ మద్దతు ఇచ్చా రు ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు జనమ తమాషా ప్రకారం 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడం న్యాయమేనని రమేష్ వర్మ అన్నారు అదేవిధంగా బీసీలు ఐదు శాతం జనాభా ఉన్న ఓసీలు, పదిహేడు శాతం ఉన్న ఎస్సీలు, తొమ్మిది శాతం ఉన్న ఎస్టీలకు రిజర్వేషన్ ఉన్నా, 52 శాతం జనాభా ఉన్న బీసీలకు కేవలం 42 శాతం రిజర్వేషన్ ఉండాలని బీసీలకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా సాధన సమితి ముంజల బిక్షపతి ధారావత్ దేవ నాయకు బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.





చర్చ
తెలుగు దిన పత్రిక

శుక్రవారం,
నవంబర్ 07, 2025



# మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని అనుసంధానం



**సిద్దిపేట జిల్లా చర్చ:- హుస్నాబాద్** మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని అనుసంధానం కానీ ఎస్టీ అవాసులకు 13 బీటీ రోడ్లకు రూ. 2480.00 లక్షలకు గిరిజన సంక్షేమ శాఖ పరిపాలన అనుమతులు జి. ఓ ఆర్. టి. నెం. 276 బీటీ రోడ్స్ టు ఎస్టీ హాబిటేషన్స్ గ్రాంట్ కింద రూ.248.00 లక్షల వ్యయంతో 13 పనులకు అనుమతి సుదీర్ఘకాలం పెండింగ్ లో ఉన్న రోడ్లు మంజూరు కావడంతో చేసిన హుస్నాబాద్ నియోజకవర్గ గిరిజన తండాలు హుస్నాబాద్ అభివృద్ధికి నిధులు మంజూరు చేసేలా కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాక రు కు ధన్యవాదాలు తెలిపిన గిరిజన వాసులు హుస్నాబాద్ నియోజక వర్గం సిద్దిపేట జిల్లాలోని అక్కన్నపేట మండలంలో కేశవ నాయక్ తండా నుండి పెద్దమ్మ టెంపుల్ పిడబ్ల్యుడి రోడ్ గట్ల మల్యాల వయా వడ్డెర కాలనీ వరకు రెండు కిలోమీటర్ల నరా బీటీ రోడ్ నిర్మాణానికి 250.0 మంజూరు మల్లారం ఎక్స్ రోడ్ నుండి దుబ్బ తండ వరకు 2.0 కిలోమీటర్ల వరకు రెండు లక్షల రూపాయలు మంజూరు రాజ్ తండా నుండి పంచరాయి తండా ( దుబ్బ తండ జిపి)2.0 కిలోమీటర్ బీటీ రోడ్ నిర్మాణానికి 200. లక్షలు మంజూరు కపూర్ నాయక్ తండ దుద్య తండా నుండి తిరుమల తండా శ్రీరామ్ తండా వరకు 1.50 కిలోమీటర్ నిర్మాణానికి150.00 లక్షలు మంజూరు తుక్కి తండా నుండి పిడబ్ల్యుడి రోడ్ ( కపూర్ణ తండా ) వయా దేవుని తండా వరకు 1.50 బీటీ రోడ్ నిర్మాణానికి 150.0 లక్షలు మంజూరు

# రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఏటూర్ నాగారం డిగ్రీ గురుకులం విద్యార్థులు ఎంపిక



**ఏటూర్ నాగారం నవంబర్ (చర్చ )06** రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు ఏటూరు నాగారం డిగ్రీ బాలికల గురుకుల%శీ% కళాశాల విద్యార్థినిలు మేఘన. కీర్తనలు టీచర్ వెల్ఫేర్ సొసైటీ (ఆర్ టి డబ్ల్యూ ఎస్) ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలో నేటి నుండి జరగబోయే 58 వ రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ ఖో ఖో పోటీలు జవహర్లాల్ స్టేడియంలో నిర్వహించగా తమ కళాశాల విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభ కనబరిచి క్రీడలలో రాణించి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావడం జరిగిందినీ. కళాశాల ప్రిన్సిపాల్ ప్రమీల. పిడి. డి అరుణ లు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూనేటి నుండి జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో కళాశాల విద్యార్థినిలు మేఘన . కీర్తనలు పాల్గొనడం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయిలో మంచి క్రీడా నైపుణ్య ప్రదర్శించి రాష్ట్రస్థాయిలో ఎంపికైన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్.. వ్యాయామ ఉపాధ్యాయురాలు సిబ్బంది అభినందించారు. రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించి కళాశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడా రంగంలో కూడా క్రీడా నైపుణ్య ప్రదర్శించి రాణించాలని . క్రికెట్లో ప్రపంచ కప్ సాధించి మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించారు అన్నారు. ఆస్ఫూర్తితో రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో మంచి క్రీడా నైపుణ్యం ప్రదర్శించి రాణించాలన్నారు. జాతీయస్థాయిలో క్రీడారంగంలో రాణించిన విద్యార్థులకు స్పోర్ట్స్ కోటాలో మంచి ఉద్యోగాలు లభిస్తాయని అన్నారు. క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది అన్నారు క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులకు పలువురు అభినందనలు తెలిపారు.

# టీఎన్జీవో జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి గారి అధ్యక్షతన జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వ ఉద్యోగుల ఆవేదన, పెన్షన్ సమస్య, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఆలస్యం, ఉద్యోగులపై జరుగుతున్న దాడులు, 317 జీవో ప్రభావం వంటి అనేక కీలక అంశాలపై విశదంగా చర్చించబడింది.

**చర్చ :- కరీంనగర్** ఇట్టి సమావేశంలో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ 1-9-2004 తర్వాత నియమితులైన ప్రభుత్వ ఉద్యోగులకు ఇప్పటికీ పెన్షన్ అందకపోవడం తీవ్రమైన అన్యాయమని అదే సమయంలో 1-9-2004 తర్వాత ఎన్నికైన ప్రజాప్రతినిధులు మాత్రం పెన్షన్ పొందుతున్నారంటే ఇది ప్రభుత్వ వ్యవస్థలో ఇద్దరి మధ్య తారతమ్యాలు సూచిస్తుందని ఉద్యోగుల్లో అసహనాన్ని కూడా పెంచుతుందని అభిప్రాయపడ్డారు . పెన్షన్ అనేది బిక్ష కాదు అని అది ప్రభుత్వానికి ప్రజలకు 30%-%35 సంవత్సరాల పాటు సేవ చేసిన ఉద్యోగికి ఇవ్వాల్సిన సాంఘిక భద్రతా హక్కు అని ఆయన పేర్కొన్నారు. భారత సుప్రీం కోర్టు కూడా ఈ అంశంపై స్పష్టమైన తీర్పు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం దానిని అమలు చేయకపోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే రిటైర్మెంట్ బెనిఫిట్స్, జీపీఎఫ్, ఇన్సూరెన్స్, లీవ్ సాలరీ, మెడికల్ బిల్లులు వంటి చెల్లింపులు నెలల తరబడి వాయిదా పడుతున్న పరిస్థితిని ప్రస్తావిస్తూ 30 నుండి 35 సంవత్సరాల పాటు ప్రభుత్వ సేవ చేసిన ఉద్యోగులు ఈరోజు తమ కుమార్తెల పెళ్లిళ్లు చేయలేక, అప్పులు తీర్చలేక తీవ్ర మనోవేదనలో ఉన్నారని అన్నారు.ఇది కేవలం ఉద్యోగుల బాధ మాత్రమే కాకుండా ప్రభుత్వ సేవలోకి రావాలనుకునే ప్రతి నిరుద్యోగి కుటుంబ ఆందోళన కూడా అని ఆయన స్పష్టం చేశారు.ప్రభుత్వ ఉద్యోగులపై జరుగుతున్న దాడులు, అవమానకర వ్యాఖ్యల పట్ల తీవ్రంగా స్పందిస్తూ దారం శ్రీనివాస్ రెడ్డి గారు ప్రభుత్వ ఉద్యోగులపై దాడి అంటే ప్రభుత్వ వ్యవస్థపైనే దాడి చేసినట్టేనని వ్యాఖ్యానించారు. అలాంటి చర్యలకు



పాల్పడేవారిపై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఏసీబీ అధికారులు చిరు ఉద్యోగుల పై దాడులు చేసే ముందు, వీరిపై జిల్లా అధికారుల ఒత్తిడి ఉందా, నిర్ణయాధికార పరిమితులు ఏమైనా అతిక్రమించబడుతున్నాయా అన్న విషయాలను సవివరంగా పరిశీలించే విధంగా చూడాలని కోరారు ఒక్క నిర్దోషి కూడా శిక్షార్హుడిగా మారకుండా చూడవలసిన బాధ్యత న్యాయపరమైన విచారణ ద్వారా తీసుకోవాలని సూచించారు. నిరుపేద చిరు ఉద్యోగులు బలిపశువులుగా మారకుండా ఏసీబీ అధికారులు కర్తవ్యపరంగా రక్షించాలన్నారు.అదేవిధంగా 317 జీవో, జోన్ల విభజన, జిల్లాల పునర్విభజన వలన ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ క్యాడర్ స్ట్రెంత్ పెంచకుండానే జిల్లాల విభజన జరపడం వల్ల పదోన్నతులు నిలిచిపోయాయని, హెచ్ఆర్ఏ తగ్గిందని, కుటుంబాలు విడిపోయాయని పేర్కొన్నారు. ఈ అయోమయ పరిస్థితి తొలగించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో నేతలు ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమాన్ని ఎన్నికల మేనిఫెస్టో అంశంగా కాకుండా రాజ్యాంగబద్ధమైన బాధ్యతగా తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సంగం లక్ష్మణరావు జిల్లా కార్యవర్గ సమావేశ తీర్మాన ప్రతులను చదివి వినిపించారు. ఈ సమావేశానికి సంఘ నాయకులు, వివిధ విభాగాల ప్రతినిధులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి జిల్లా కార్యదర్శి సంగేం లక్ష్మణరావు జిల్లా అసోసియేట్ అద్యక్షులు ఓంటేల రవీందర్ రెడ్డి జిల్లా ట్రెజరర్ ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహస్వామి రాగి శ్రీనివాస్ గూడ ప్రభాకర్ రెడ్డి సందీప్ రావు సర్దార్ హర్మేందర్ సింగ్ హరికృష్ణకరీంనగర్ పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ కార్యదర్శి వెలిచాల సుమంత్రావు తిమ్మాపూర్ యూనిట్ అధ్యక్షులు పోలు కిషన్ కార్యదర్శి నాగరాజు రూరల్ అధ్యక్షులు వాస్తవిక్ గౌడ్ కార్యదర్శి కొమ్మెర శ్రీనివాసరెడ్డి చొప్పదండి అధ్యక్షులు కామ సతీష్ కార్యదర్శి గిరిధర్ రావు హుజురాబాద్ అధ్యక్షులు చింతల సందీప్ మరియు జిల్లా నాయకులు ఇరుమల్ల శారద రమేష్ గౌడ్ సునీత శంకర్ యాదవ్ ప్రసాద్ రెడ్డి అనిల్ కుమార్ మమ్మీత్ సింగ్ ఎవి .రాజేశ్వరరావు జలాలుద్దీన్ అక్బర్ గోవింద ప్రతి శ్రీనివాస్ భీమ్ రావు బల్బీర్ సింగ్ మల్క రాజేశ్వరరావు పవన్ కుమార్ నగేష్ గౌడ్ పాల్గొన్నారు

# యువకుడి ఆత్మహత్య



**చర్చ :- కరీంనగర్**కరీంనగర్ రూరల్, తేదీ 06.11.2025 రోజున మొగ్దుంపూర్ గ్రామానికి చెందిన ముస్కు శివ తండ్రి నారాయణ, వయసు 25 సంవత్సరాలు, కులం రజక అను అతడికి 11 నెలల క్రితం వివాహం అయినది, కొన్ని నెలల నుండి కడుపునొప్పితో బాధపడుచున్నాడు, ఎన్ని ఆసుపత్రిలో చూపించుకున్న కడుపునొప్పి తక్కువకు కాకపోవడంతో, తీవ్ర మనస్థాపానికి గురై జీవితంపై విరక్తి చెంది ఈనెల 1వ తారీకున మొగ్ధంపూర్ గ్రామ శివారులో ఏదో తెలియని గడ్డి మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేశాడు, అతడిని అదే రోజున కరీంనగర్ లో గల సన్షైన్ హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం చేర్పించగా ఈరోజు అనగా 06.11.2025 న చికిత్స పొందుతూ తెల్లవారుజామున అందాజా 1:47 ప్రాంతంలో మృతి చెందాడు, పోస్టుమార్టం నిమిత్తం మృతుడిని కరీంనగర్ లోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఫౌండేషన్ వారి మెగా రక్తదాన శిబిర పోస్టర్ ఆవిష్కరణ



**చర్చ ,కొత్తగూడెం:** యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే మెగా రక్తదాన శిబిరం పోస్టర్‌ను గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,ఈ నెల 9వ తేదీ ఆదివారం కొత్తగూడెం సింగరేణి హైస్కూల్‌లో జరగబోయే రక్తదాన శిబిరంలో యువత పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేయాలని, సమాజ సేవను ప్యాషన్‌గా అలవాటు చేసుకోవాలని సూచించారు.మంచి పనులు చేసే వారికి ఎల్లప్పుడూ పోలీస్ విభాగం నుంచి సహాయ సహకారాలు అందిస్తామని ఎస్పీ తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న ఫౌండేషన్ అధ్యక్షుడు బాలు ను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవాధ్యక్షుడు లగడపాటి రమేష్ చంద్, సభ్యులు రాజేష్, జుబ్బు పాల్గొన్నారు.

# విద్యార్థులను గోస పెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

**- విద్యార్థులకు ఫీజు కష్టాలను తీర్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కి ధన్యవాదాలు**
**- బోరబండ మీటింగ్ అనుమతులు రద్దు చేయడం అన్యాయం**
**బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు**



**చర్చ :- కరీంనగర్** డిగ్రీ , పీజీ , ఇంజనీరింగ్ , ఫార్మసీ కాలేజీలు మూతపడి నాలుగు రోజులవుతుందని , ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం కళాశాల యాజమాన్యాలను, విద్యార్థులను గోసపెడుతుందని. బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు ఘాటుగా విమర్శించారు. గురువారం రోజున కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 23 నెలల కాలం గడిచిన నేటికీ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకపోవడం తో కళాశాల విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారిందన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించే వరకు కళాశాలలు బంద్ కొనసాగుతుందని యాజమాన్యాలు ప్రకటించడంతో విద్యార్థులు అకాడమిక్ ఇయర్ నష్టపోయే పరిస్థితులు ఉన్నాయన్నారు. సమస్యను పరిష్కరించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఆయన మండిపడ్డారు. కళాశాల యాజమాన్యాలతో చర్చలు జరిపి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను చెల్లించడానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ కుమార్ పేద విద్యార్థుల చదువుల కష్టాలను తీర్చాలనే దృఢ సంకల్పంతో ముందు కొనసాగుతున్నారని తెలిపారు. ముఖ్యంగా కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని పదవ తరగతికి విద్యార్థినీ విద్యార్థులకు. లోగడ సైకిళ్లను పంపిణీ చేసి వారి రవాణా కష్టాలు తీర్చి అండగా నిలిచారన్నారు. నేడు పార్లమెంటు పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 12292 మంది విద్యార్థిని విద్యార్థులందరికీ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తన జీతం నుండి పరీక్ష ఫీజు చెల్లిస్తానని ప్రకటించడం గొప్ప విషయం అన్నారు. విద్యార్థుల టెన్త్ ఎగ్జామ్ ఫీజు పూర్తిగా చెల్లించేందుకు ముందుకు వచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. అలాగే గురువారం రోజున బోరబండలో షెడ్యూల్ ప్రకారం ఈరోజు సాయంత్రం బోరబండలో కొనసాగాల్సిన కేంద్రమంత్రి బండి సంజయ్ మీటింగ్ కుఅనుమతి ఇచ్చి రద్దు చేయడంపై ఆయన ఫైర్ అయ్యారు.కాంగ్రెస్ ప్రభుత్వ ఒత్తిడికి పోలీసులు తలోగ్గడం సరికాదన్నారు.

# కేయూలో ర్యాగింగ్ జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి :



**హనుమకొండ చౌరస్తా, నవంబర్ 6 :** కాకతీయ యూనివర్సిటీలో ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) ఆధ్వర్యంలో పీజీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ పొందిన విద్యార్థులు ర్యాగింగ్ బారిన పడకుండా యూనివర్సిటీ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రంకి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పీడీఎస్‌యూ కాకతీయ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి వి కావ్య, ఉపాధ్యక్షురాలు పి అనూష మాట్లాడుతూ.. కేయూలోని బాయ్స్?? అండ్ గర్ల్స్?? హాస్టల్స్??లో, వివిధ విభాగాల్లో పీజీ మొదటి సంవత్సరం విద్యార్థులను రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఇంటరాక్షన్(ఐసి) పేరిట వేధింపులకు గురిచేసే అవకాశం ఉన్నదని ఆమె తెలిపారు.అన్ని విభాగాల్లో సంబంధిత అధ్యాపకుల సమక్షంలోనే పరిచయ కార్యక్రమాలు నిర్వహించుకోవాలి తప్పితే అధ్యాపకుల ప్రమేయం లేకుండా ఇంటరాక్షన్ పేరిట జూనియర్ విద్యార్థులను వేధించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ర్యాగింగ్ జరగకుండా ముందస్తు చర్యలు తీసుకొని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ కేయూ నాయకులు గణేష్, శ్రీజ,రాము, సాధన, సంగీత ఉన్నారు.

# కార్మికుల కష్టాన్ని కార్పొరేట్లకు దోచి పెడుతున్న మోడీ సర్కారు

**- సీఐటీయూ రాష్ట్ర కమిటి సభ్యులు చలమాల విఠల్ రావు**
**- ఘనంగా వేంసూరు మండల సీఐటీయూ మహాసభ**








**చర్చ, సత్తుపల్లి:** కార్మికుల కష్టాన్ని కార్పొరేట్లకు కేంద్రంలోని బీజేపీ మోడీ సర్కారు దోచి పెడుతుందని సీఐటీయూ రాష్ట్ర కమిటి సభ్యులు చలమాల విఠల్ రావు ఆరోపించారు.గురువారం వేంసూరులోని ఎర్ర రామయ్య భవనం వద్ద జీవమ్మ, స్వాతి, శేషయ్య, ఇబ్రహీంల అధ్యక్షతన జరిగిన మండల సీఐటీయూ 8వ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విఠల్ మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో కార్మికులు చికాగో నగరంలో ప్రాణాలర్పించి ప్రపంచ శ్రామిక వర్గానికి అందించిన అంతర్జాతీయ కార్మిక చట్టం రోజుకు 8 గంటల పని విధానం అని, దానిని భారతదేశంలో నేడు మోడీ సర్కారు కాలరాస్తూ 14 గంటలకు పెంచే లేబర్ కోడ్‌లు తెచ్చిందని, కార్మికవర్గం చైతన్యవంతమైన పోరాటాలు చేసి తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ 3, 4, 5 తేదీలలో మెదక్ నగరంలో జరగనున్న సిఐటియు రాష్ట్ర మహాసభలలో, డిసెంబర్ 31, జనవరి 1, 2, 3 తేదీలలో విశాఖపట్నంలో జరగనున్న అఖిలభారత మహాసభలలో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ప్రణాళికలు రూపొందించనున్నారని విఠల్ రావు తెలిపారు. సిఐటియు జిల్లా కమిటి సభ్యులు కొలికపోగు సర్వేశ్వరరావు మాట్లాడుతూ భారతదేశంలో కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై, హక్కుల పరిరక్షణకు గత 55 సంవత్సరాలుగా ఐక్య పోరాటం నినాదంతో సిఐటియు మాత్రమే చేస్తుందని తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల కాలంలో అనేక ఆటుపోట్లు ఎదుర్కొంటూ మండలంలో సంఘ పెరుగుదలకు మండల కమిటి సభ్యుల సహకారంతో కృషి చేశామని తెలిపారు. భవిష్యత్తులో రెట్టింపు ఉత్సాహంతో పని చేసి సిఐటియును అగ్రగామిగా ఉంచడానికి శ్రమిస్తామని తెలిపారు. కార్మిక పోరాటాలకు ఎల్లవేళలా అండగా ఉంటామని తెలంగాణ రైతు సంఘం మండల నాయకులు మోరంపూడి వెంకటేశ్వరరావు తెలిపారు. ముందుగా సంఘం జెండాను సీనియర్ నాయకురాలు వరకా సుశీల ఆవిష్కరించగా అమరవీరుల స్థూపానికి విఠల్ పుష్పాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గత మూడేళ్ల కాలంలో మరణించిన విప్లవ పోరాట యోధులకు రెండు నిముషాలు మౌనం పాటించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ, ఆశా, ఆటో, బిల్డింగ్, హమాలీ, డైలీ వేజ్, టైలరింగ్ సంఘాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియా గుర్తింపు సంఘం ఎఐటియుసి ఆధ్వర్యం లో అన్ని మైన్స్ మరియు డిపార్ట్మెంట్స్ నందు మెమొరాండం అందచేసిన నాయకులు

**- నిరవధిక సమ్మెకు సిద్ధం కావాలని కార్మికుల పిలుపు- వి. మల్లికార్జున్ రావు**








**చర్చ, సింగరేణి కొత్తగూడెం,** గురువారం ఉదయం కొత్తగూడెం ఏరియా లో అన్ని మైన్స్ మరియు డిపార్ట్మెంట్స్ నందు మెమొరాండం అందచేసిన ఎఐటియుసి నాయకులు,ఈ యొక్క సమావేశాల్లో బ్రాంచ్ కార్యదర్శి వి.మల్లికార్జునరావు మాట్లాడుతూ సింగరేణిలో పేరుకుపోయిన కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కమిటీల పేరు మీద కాలయాపన చేయవద్దని యాజమాన్యాన్ని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా మెడికల్ బోర్డు ఆరు నెలల నుంచి నిర్వహించకపోవడం వలన కార్మికులు అనారోగ్య కారణాల వలన ఉద్యోగం చేయలేక పోవడంతో ఆర్థికంగా కుటుంబాలు ఇబ్బంది పడుతున్నారు, సొంత ఇంటి పథకం అమలు చేయాలని, మారుపేర్ల మీద ఉన్న విజిలెన్స్ కేసులు పరిష్కరించి వారి పిల్లలకు ఉద్యోగం ఇవ్వాలని, అలవెన్స్ మీద విధిస్తున్న ఇన్కమ్ టాక్స్ను కోలిండియాలో మాదిరిగా యాజమాన్యమే భరించాలని కోరారు,అలాగే డిస్మిస్ అయిన ఉద్యోగులకు మరోసారి అవకాశం కల్పించాలని, సింగరేణి యాజమాన్యం గుర్తింపు సంఘంతో చర్చించకుండా 150 మస్టర్ల సర్కులర్ను వెంటనే రద్దు చేయాలని, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న జూనియర్ అసిస్టెంట్ పరీక్షను వెంటనే నిర్వహించాలని, మెడికల్ అన్ఫిట్ అయ్యి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న కార్మికుల పిల్లలకు వెంటనే ఉద్యోగం కల్పించాలని, వీకే కోల్ మైన్ లో పర్మినెంట్ ఉద్యోగాలతోనే నడిపించాలని,ఈ యొక్క డిమాండ్లను కనుక యాజమాన్యం త్వరగా స్పందించి పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో కార్మికులందరూ ఆందోళనలకు సిద్ధంగా ఉండాలని మరియు నిరవధిక సమ్మెకు కూడా సిద్ధంగా ఉండాలని కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది. కార్మికుల డిమాండ్స్ పరిష్కరించాలని అన్ని మైన్స్ మరియు డిపార్ట్మెంట్స్ నందు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో,సహాయ కార్యదర్శి గట్టయ్య, ఆఫీస్ బ్యారర్స్, సందబోయిన శ్రీనివాస్, ఎస్ నాగేశ్వరరావు, హీరాలాల్, పిట్ కార్యదర్శిలు హుమాయూన్, మధుకృష్ణ, కమల్, ఏం ఆర్ కే ప్రసాద్, సురేందర్, సౌజన్య,సీనియర్ నాయకులు రాజాలపూడి సాంబమూర్తి, బండి వెంకటరమణ,కర్రు రమేష్, మెంగన్ రవి,కోటి,మురళి,గుమ్మడి మురళి,మాచర్ల శ్రీనివాస్, ఓం ప్రకాశ్, సుబ్రమణ్యం, వినయ్, లిఖిత్, గావిని నాగరాజు,రాజేష్,సురేష్,సాగర్,కృష్ణ,కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన కార్మికుల వారసుల ఉద్యోగాలకు సింగరేణి యాజమాన్యం సమ్మతి



**రామవరం, నవంబర్ 06 :** గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఇన్వాలిడేషన్ అయిన కార్మికులు, వారి పిల్లలకు కారుణ్య నియామక పత్రాలను ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును కలిసి తమ ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సింగరేణి సంస్థ చైర్మన్ ఎండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం కి ఫోన్ చేసి సమస్యను వివరించి వెంటనే పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన చైర్మన్ సమస్యను త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. దీంతో ఈ నెల 12న కొత్తగూడెంలో జరిగే మెగా జాబ్ మేళా వేదికగా సుమారు 470 మందికి ఉద్యోగ నియామక పత్రాలను సంస్థ చైర్మన్ చేతుల మీదుగా ఇవ్వనున్నారు. గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఎప్పటికప్పుడు యాజమాన్యంపై ఒత్తిడి తెస్తూ, కార్మికుల సమస్యలపై పోరాట ఫలితమే ఈ విజయం అని కొత్తగూడెం ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వట్టికొండ మల్లికార్జున అన్నారు.

## 12న జరిగే మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి

**- అన్ని ప్రభుత్వ శాఖలు సహకరించాలి**
**- విజయవంతంకోసం విస్తృత ప్రచారం కల్పించండి**
**- జాబ్‌మేళాకు హాజరుకానున్న డిప్యూటీ సీఎం భట్టి**
**- కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు**





**చర్చ, కొత్తగూడెం:** సింగరేణి కాలరీస్ సంస్థ సౌజన్యంతో ఈనెల 12న కొత్తగూడెం క్లబ్‌లో జరిగే మెగా జాబ్‌మేళాను నిరుద్యోగ యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలని, ఈ జాబ్ మేళా ప్రారంభోత్సవానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరు కానున్నారని ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం స్థానిక కొత్తగూడెం క్లబ్‌లో జాబ్ మేళా సన్నాహక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ సంస్థ సౌజన్యంతో కొత్తగూడెం కేంద్రంగా జరిగే ఈ జాబ్ మేళాకు 50కి పైగా కంపెనీలు హాజరవుతున్నాయని చెప్పారు. జిల్లా నలు మూలల నుండి 10వేల మందికి పైగా హాజరయ్యేలా జిల్లాలో ఉన్న అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని కోరారు. మూడు వేలకు పైగా ఉద్యోగాలు కల్పించేందుకు నిర్వహిస్తున్న జాబ్‌మేళా నిరుద్యోగుల పాలిట వరంగా మారుతుందని, ఆర్థికంగా స్థిరపడేందుకు అవకాశం ఉంటుందన్నారు. 10వ తరగతి పాస్ అయిన వారి నుండి మొదలుకుని, ఐటిఐ, డిప్లొమా, ఫార్మసీ, ఎంబిఏ, ఎంసిఏ, గ్రాడ్యుయేషన్, పోస్టుగ్రాడ్యుయేట్, బిఇ, బిటెక్, ఎంటెక్, తదితర చదువులు చదివిన వారంతా ఈ జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందేందుకు హాజరుకావచ్చని చెప్పారు. కనీసం రూ.13 వేల నుండి మొదలుకుని రూ.10 లక్షల వరకు నెల ప్యాకేజీతో జీతాలు వచ్చే అవకాశం ఉందని, దిగ్గజ సాఫ్ట్‌వేర్, ఫార్మసీ కంపెనీలతోపాటు పలు కంపెనీలు వస్తున్నాయని చెప్పారు. జాబ్ మేళాకు హాజరయ్యేందుకు ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉంటుందని, క్యూఆర్ కోడ్ ద్వారా కూడా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు ఉందని ఎంఎల్ఏ చెప్పారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం వీలుకాని వారు కూడా నేరుగా హాజరై స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకుని జాబ్‌మేళాలో పాల్గొనవచ్చని, ఒక్కొక్క అభ్యర్థి కనీసం 5 కంపెనీలు నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే విధంగా టోకెన్‌పాస్ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారని, ఉద్యోగానికి అభ్యర్థులు ఎంపికైన వెంటనే అక్కడికక్కడే ఆయా కంపెనీలు ఉద్యోగం కల్పిస్తున్నట్లు ఒప్పంద పత్రాలను కూడా ప్రముఖుల చేతుల మీదుగా అందిస్తారని వివరించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ జాబ్‌మేళా గురించి జిల్లాలోని 40 ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది విస్తృత ప్రచారం నిర్వహించాలని, అధికారులు ఇందుకు సంబంధించి ఓ ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలన్నారు. అనంతరం జాబ్ మేళా ప్రచార పోస్టర్‌ను విడుదల చేశారు. తహశీల్దార్ పుల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ట్రైనీ కలెక్టర్ మురళీధర్, సింగరేణి ఎస్ఓటు జిఎం కోటిరెడ్డి, ఏజిఎం (సివిల్) రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) మోహన్ రావు, ఎస్టేట్ ఆఫీసర్ తావుర్య, జాబ్ మేళా చందర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, ఆర్డిఓ మధు, కార్పోరేషన్ కమీషనర్ సుజాత, డిఎస్పి రెహమాన్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, గుర్తింపు సంఘం నాయకులు వట్టికొండ మల్లిఖార్జునరావు, నాయకులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళీ, సలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాసరావు, జి వీరస్వామి, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**- ఎస్ఎఫ్ఐ టౌన్ ఉపాధ్యక్షుడు అంజిత్ డిమాండ్**





**చర్చ గోదావరిఖని (నవంబర్ 06):** ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గోదావరిఖని హాస్టల్ కమిటీ ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టుకొని నిరసనకు దిగారు. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ టౌన్ ఉపాధ్యక్షుడు అంజిత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలలో విద్యా రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఇవ్వవలసిన స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు ,తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని అన్నారు. పెండింగ్ లో ఉన్న 8025 కోట్ల బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం,కళాశాలల యజమాన్యం తో జరిపిన చర్చలలో దసరా, దీపవళికి 1200 కోట్ల రూపాయలు విడుదల చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటి వరకు విడుదల చేయలేదని అన్నారు.దీంతో కళాశాల యాజమాన్యం మూడు రోజుల నుండి కళాశాల నిరవధిక బంద్ కు పిలుపునిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం వలన విద్యార్థులు చదువు నష్టపోతున్నారని అన్నారు .తక్షణమే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు హర్షిత్, కౌశిక్,బాలయోగి, అంజి,వర్ధన్,చరణ్,ప్రణయ్, పాల్గొన్నారు

## ప్రతీ మండల కేంద్రంలో ఉచిత కోచింగ్ సెంటర్‌లు

**- రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్**






**చర్చ బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం:** విద్యార్థినీ విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా భవిష్యత్తులో అన్ని మండల కేంద్రాల్లో ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్, ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ భక్తి చంద్రయ్యలు అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని ఎస్వీ రెడ్డి గార్డెన్స్‌లో జరిగిన మాల ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ స్టేట్ కమిటీ సమావేశానికి చైర్మన్ పల్లా రాజేశ్వరరావు ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు, జాయింట్ సెక్రెటరీలు, కమిటీ మెంబర్లు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్తి చంద్రయ్యలను ఈ సందర్భంగా వారు సన్మానించారు. భవిష్యత్తులో మాల భవన్ ద్వారా విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత కోచింగ్ సెంటర్‌ను హైదరాబాదులో ఏర్పాటు చేసే దిశగా ప్రయత్నం చేస్తామని మంత్రి వివేక్ హామీ ఇచ్చారు. ప్రతి జిల్లాలో మండల కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాల్లోనూ ఏర్పాటుచేసే దిశగా కమిటీలు వేసి భవిష్యత్ తరాలకు ఈ యొక్క అవకాశాలు సద్వినియోగం చేసుకొని విధంగా కృషి చేస్తానన్నారు. ప్రతి మాల ప్రభుత్వ ఉద్యోగస్తులు ట్రస్ట్ కి సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రతి గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ఉన్న కుటుంబాల వివరాలను సేకరించి, జనాభాని లెక్కించేందుకు ఒక ప్రత్యేక యాప్‌ను తయారు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జిఎం శనగ వెంకటేశ్వ ర్లు, మాజీ ఏజీఎం శ్రీకాంత్, జిల్లా అధ్యక్షులు తుంపురు శివ, రిటైర్డ్ ఎంఈవో ఫ్రాన్సిస్, గడ్డం రాగన్ బాబు, శనగ స్వామి, గడ్డం మాధవరావు, దాసరి రమేష్, పాల్గొన్నారు.

## స్నేహిత ద్వారా విద్యార్థులకు ధైర్యం, భరోసా కల్పించాలి

**- ప్రతి పాఠశాలలో ఫిర్యాదుల పెట్టే**
**- షీ టీం ఆధ్వర్యంలో పర్యవేక్షణ**
**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**






**చర్చ :- కరీంనగర్** స్నేహిత కార్యక్రమం ద్వారా జిల్లాలోని ప్రతి పాఠశాలలో విద్యార్థులకు రక్షణ, భద్రత, బాలబాలికల చట్టాలపై విస్తృతమైన అవగాహన కల్పించాలని, తద్వారా వారిలో ధైర్యం, భరోసా నింపాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్నేహిత రెండో దఫా అవగాహన కార్యక్రమాలపై కళాభారతిలో వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు సిబ్బందితో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ బాలబాలికలకు వారి రక్షణ, భద్రతపై అన్ని పాఠశాలల్లో ఇదివరకే ఒక దఫా అవగాహన కార్యక్రమాలు పూర్తి చేశామని అన్నారు. ఈ కారణంగా విద్యార్థుల్లో అవగాహన వచ్చి తద్వారా ధైర్యంగా ఫిర్యాదులు చేసే స్థాయికి వచ్చారని అన్నారు. ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతం చేసేందుకు వ్యవసాయ, వైద్య ఆరోగ్య, ఐసిడిఎస్, డిఆర్డి ఏ మెప్మా, పంచాయితీ అధికారులు, సిబ్బందితో ప్రతి మండలానికి ఒక టీం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ బృందాలు ప్రతి మంగళవారం రెండు పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో మమేకమై వారి భద్రత, రక్షణకు ఏమైనా ఇబ్బందులు ఉంటే తెలుసుకుంటారని అన్నారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ఫోక్సో చట్టం, లైంగిక వేధింపులు ఎలా ఎదుర్కోవాలో ఎలా ఫిర్యాదు చేయాలో ఈ సభ్యులు తెలియజేస్తారని అన్నారు. ప్రతి పాఠశాలలో స్నేహిత ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేస్తామని విద్యార్థులు తమకు పాఠశాల సిబ్బంది నుండి గాని, బయట వ్యక్తుల నుండి గాని ఏవైనా ఇబ్బందులు ఎదురైతే ధైర్యంగా ఫిర్యాదు పెట్టెలో తమ ఫిర్యాదును వేయాలని చెప్పారు. ఈ ఫిర్యాదు పెట్టెను షీ టీం బృందాలు పర్యవేక్షిస్తాయని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు ఉపాధ్యాయులు నమ్మకం, భరోసా కల్పించాలని, అది సామాజిక బాధ్యత అని అన్నారు. బాలికల రక్షణ పట్ల తల్లిదండ్రుల కన్నా ఎక్కువ బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, మానవీయ కోణంలో వ్యవహరించాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు పిల్లలకు తామున్నామనే నమ్మకం కల్పించాలని అన్నారు. పాఠశాలల్లో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలను ధైర్యంగా ఫిర్యాదు చేసేలా స్నేహిత బృందాలు విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. సమన్వయంతో రెండవ దఫా స్నేహిత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. అనంతరం స్నేహితా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, మెప్మా పిడి స్వరూపారాణి, షీ టీం ఇన్స్పెక్టర్ శ్రీలత, అడిషనల్ డిఆర్డిఓ రవికుమార్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ ఇతర అధికారులు, ఐసిడిఎస్ మెప్మా డి ఆర్ డి ఏ సిబ్బంది ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఆ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ గెలవలేదు

**- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

హైదరాబాద్ చర్చ ప్రతినిధి నవంబర్ 6

అయితే 2024 ఎన్నికల్లో బీజేపీ మూడో స్థానంలో నిలిచింది. తరువాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం బీజేపీ మొదటి స్థానంలో నిలిచింది. బీఆర్ఎస్ మూడో స్థానానికి పరిమితమైంది.అనేక సర్వేలు జరుగుతున్నాయి, కానీ అవి ఏవీ నమ్మదగినవి కావు.2014 నుండి 11 సంవత్సరాల పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. అయితే వారు అభివృద్ధిపట్ల పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. నియోజకవర్గంలోని అనేక బస్తీల్లో 365 రోజులు పొంగిపొర్లే డ్రైనేజీలు, వెలగని వీధి దీపాలు, పరిశుభ్రమైన తాగునీరు లేకపోవడం వంటి సమస్యలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. హైదరాబాద్‌ను సింగపూర్, ఇస్తాంబుల్‌గా మార్చుతామని బీఆర్ఎస్ హామీ ఇచ్చింది. కానీ నిజానికి ఏమైంది? కొన్ని రోడ్లకు రంగులు వేసి అదే అభివృద్ధి అని చూపించారు.బీజేపీ కార్పొరేటర్లు ప్రశ్నిస్తే స్పందన ఇవ్వలేదు. పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడం లేదు. వారు తమ బిల్లుల కోసం దర్నాలు చేయాల్సిన పరిస్థితి వచ్చింది. నగరంలోని ప్రధాన పౌర సంస్థలైన జీహెచ్ఎంసీ, హైదరాబాదు మెట్రో వాటర్ బోర్డు వంటి సంస్థలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో ఉన్నాయి.హైదరాబాద్‌లో అనేక విభాగాలు కూడా లేవు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్ వెనుకబాటుకు గురైంది. కాంగ్రెస్ పార్టీ చెప్పిన 6 గ్యారంటీల గురించి ఎక్కడా ప్రస్తావించటం లేదు.వ్యక్తిగత విమర్శలకే పరిమితమైన రేవంత్ రెడ్డి, కేవలం మజ్లీస్ మెప్పు పొందడం కోసం మాత్రమే పని చేస్తున్నారు.బీఆర్ఎస్ వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినట్టు చెబుతోంది ు కానీ అభివృద్ధి ఎక్కడుంది? గ్రామ, మండల స్థాయి అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కనిపించడం లేదు.కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాల్లో ఎన్ని హామీలు నెరవేర్చింది? 2024 డిసెంబర్ లోపు 6 గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి మాట తప్పింది

.జాబ్ క్యాలెండర్ ఎక్కడ?

మహిళలకు ఇస్తామన్న రూ.2,500 సహాయం ఎక్కడ?

పావుల వడ్డీ రుణాలు, తులం బంగారం హామీ ఎక్కడ మాయమైంది?

నిరుద్యోగులకు ఇస్తామన్న రూ.4,000 నిరుద్యోగ భృతి ఏమైంది?

ఈ ప్రశ్నలకు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి.

కొత్త పెన్షన్లు ఎందుకు ఇవ్వడం లేదు?

పెన్షన్‌ను రూ.4,000కు పెంచుతామని చెప్పిన హామీ ఏమైంది?

జూబ్లీహిల్స్ అభివృద్ధికి బీజేపీ ఒక్కటే ప్రత్యామ్నాయం.

కరోనా సంక్షోభం నుండి సుమారు 80 కోట్ల మంది పేద ప్రజలకు మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు ఉచితంగా బియ్యాన్ని అందిస్తున్నారు.ఇదిలా ఉండగా, 'కాంగ్రెస్ పార్టీ ఓడిపోతే సన్న బియ్యం రావు' అంటూ ఓటర్లను భయపెట్టడం ఎంతవరకు సమంజసమో






తెలంగాణ ముఖ్యమంత్రి ఆలోచించాలి.కాంగ్రెస్ పార్టీ ప్రతి సమస్యకు పరిష్కారంగా కేవలం ఉచిత బస్సు ప్రయాణాన్ని మాత్రమే చూపుతోంది.

2. హైదరాబాద్‌లో కేంద్రం భారీ మౌలిక వసతుల కల్పన:

హైదరాబాద్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అనేక సహాయ సహకారాలు అందిస్తోంది. ముఖ్యంగా:

రీజినల్ రింగ్ రోడ్డు (%===%): ఆర్.ఆర్.ఆర్. (%===%) మొదటి దశ నిర్మాణానికి రూ. 15,627 కోట్ల అంచనాతో డీపీఆర్ (%ఞా=%) తయారైంది. కేంద్ర కేబినెట్ దీనిని త్వరలో ఆమోదించనుంది.

ఫ్లై ఓవర్లు/ఎలివేటెడ్ కారిడార్లు:

అంబర్‌పేట ఫ్లైఓవర్: రూ. 410 కోట్లు.

ఉన్నల్ ఎలివేటెడ్ కారిడార్: రూ. 627 కోట్లు.

ఆరంఘర్ 6–లైన్ రోడ్డు: రూ. 387 కోట్లు.

కూకట్‌పల్లి – బీహెచ్ఈఎల్ ఫ్లైఓవర్: రూ. 136 కోట్లు.

3. రైల్వే స్టేషన్ల ఆధునీకరణ

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు జరుగుతున్నాయి, 46 శాతం పనులు పూర్తయ్యాయి.

చార్లపల్లి రైల్వే స్టేషన్: రూ. 430 కోట్లతో నిర్మించాం.నాంపల్లి రైల్వే స్టేషన్: రూ. 350 కోట్లతో అభివృద్ధి.

కాచిగూడ రైల్వే స్టేషన్: రూ. 424 కోట్లు.

లింగంపల్లి రైల్వే స్టేషన్: రూ. 310 కోట్లు.

బేగంపేట రైల్వే స్టేషన్: రూ. 23 కోట్లతో ఆధునికీకరణ పనులు పూర్తి. (ఇక్కడ మహిళా సిబ్బంది మాత్రమే పనిచేసే స్టేషన్‌గా దీనిని తీర్చిదిద్దుతున్నాం).

ఎంఎంటీఎస్ స్టేషన్ల పనులు:

హాఫీజ్‌పేట రైల్వే స్టేషన్: పనులు జరుగుతున్నాయి.

హైటెక్ సిటీ రైల్వే స్టేషన్: 80 శాతం పనులు పూర్తయ్యాయి.

ఉప్పలగూడ రైల్వే స్టేషన్: రూ. 26 కోట్లతో పనులు జరుగుతున్నాయి.

మలక్‌పేట రైల్వే స్టేషన్: రూ. 36 కోట్లతో పనులు జరుగుతున్నాయి.

మల్కాజిగిరి రైల్వే స్టేషన్: రూ. 27 కోట్లతో పనులు జరుగుతున్నాయి.

ఉందానగర్ (రూ. 12 కోట్లు), యాకత్‌పురా రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.

హైదరాబాద్ నుండి 5 వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. గోవా, జోధ్‌పూర్ వరకు నూతన రైళ్లు ప్రారంభమయ్యాయి.

%వీమీ% ఫేజ్ 2 పనులు పూర్తయ్యాయిబీ దీనిని ప్రధానితో ప్రారంభించుకున్నాం.

యాదాద్రికి కూడా రూ. 436 కోట్లతో సేవలు ప్రారంభించుకోబోతున్నాం.4. జాతీయ స్థాయి సంస్థలు (టెక్నాలజీ, రీసెర్చ్)

కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్‌లో అనేక ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి సంస్థలను ఏర్పాటు చేసింది/చేస్తోంది:

ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రైల్వే ఫైనాన్స్ అండ్ మేనేజ్‌మెంట్‌రూ. 100 కోట్లతో ప్రారంభించాము.

ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రైల్వే కవచ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్: రూ. 294 కోట్లతో ప్రారంభించబోతున్నాము.

సివిల్ ఏవియేషన్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ రూ. 353 కోట్లతో ప్రారంభించబోతున్నాము.

నేషనల్ యానిమల్ రిసోర్స్ ఫెసిలిటీ ఫర్ బయోమెడికల్ రీసెర్చ్ సెంటర్: జీనోమ్ వ్యాలీలో ప్రారంభించాము.

నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎద్యుకేషన్ అండ్ రీసెర్చ్ (%చీఖూజు=%): రూ. 346 కోట్లతో ప్రారంభించాము.

నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (%) మరియు సీఎస్ఐఆర్ – ఐఐసీటీ పెట్రో కెమికల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభించాం.

నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ కింద రెండు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ యూనిట్లను ప్రారంభించాం.

ఐసీఏఆర్ (%×జూ=%) లో గ్లోబల్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఫర్ మిల్లెట్స్ ('శ్రీ అన్న' సెంటర్) ప్రారంభం.

ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్‌లూమ్ టెక్నాలజీ మరియు బేగంపేటలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (%చీ×జూ×ు%) సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభించాం.సెంటర్ ఫర్ కాంపోజిషనల్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ మెటీరియల్స్ ప్రారంభమైంది.

5. ఆరోగ్యం, విద్య, సంస్కృతి %ఏ% ఇతర ప్రాజెక్టులు:

ఈఎస్ఐ మెడికల్ కాలేజీని ప్రారంభించుకున్నాం.

ఎయిమ్స్ (): రూ. 1,366 కోట్లతో బీబీనగర్లో నూతన భవన నిర్మాణం జరుగుతోంది. వచ్చే ఏడాది దీన్ని మోదీ గారి చేతుల మీదుగా ప్రారంభించుకోబోతున్నాం.ఉస్మానియా యూనివర్సిటీలో కొత్తగా ఎస్సీ, ఎస్టీ బాలికల హాస్టల్స్ నిర్మాణం.ఖేలో ఇండియా స్పోర్ట్స్ నిర్మాణాలు జరుగుతున్నాయి.రాంజీ గోండు ట్రైబల్ మ్యూజియం అబిడ్స్లో ప్రారంభించుకోబోతున్నాము.న్యూ మింట్ మ్యూజియం, నేషనల్ ఎపిగ్రాఫిక్ మ్యూజియం మరియు తెలంగాణ లిబరేషన్ వర్చువల్ మ్యూజియం పనులు జరుగుతున్నాయి.తార్నాకలో నేషనల్ సైన్స్ సిటీ సెంటర్ రూ. 436 కోట్లతో ఏర్పాటు చేసుకోబోతున్నాము.ఔటర్ రింగ్ రైలు సర్వేకు రూ. 14 కోట్లు కేటాయించడం జరిగింది.హైదరాబాద్ మెట్రోకు కేంద్రం రూ. 1,456 కోట్లు మంజూరు చేసింది (మొదటి దశలో రూ. 1,196 కోట్లు ఇచ్చింది).బస్తీ దవాఖానాలకు కూడా కేంద్రం నిధులు అందిస్తుంది.మహిళలకు సంబంధించిన ఆరు ఏటీఐ స్కిల్ సెంటర్లలో ఒకటి హైదరాబాద్‌లో ఏర్పాటు చేశాము.ఈ విధంగా కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్ సిటీ అభివృద్ధికి మరియు తెలంగాణలో అనేక సంస్థల స్థాపనకు కృషి చేస్తోంది.

# మొక్కై వంగనిది మ్రానై వంగునా?



ఈ మధ్యకాలంలో ఎక్కడో ఒక సంఘటన గూర్చి చదివాను. తమిళనాడులో ఒక స్కూల్ కుర్రోడు పాఠశాలకు వెళ్లే క్రమంలో రోడ్డుపై ఒక బ్యాగు దొరుకుతుంది. బ్యాగు తెరిచి చూస్తే 50 వేల రూపాయలు ఉండటం గమనించి వెంటనే ఆ బ్యాగును ఉన్న ఫళంగా టీచర్ కు ఇచ్చి వాస్తవం చెబుతాడు. ఆ టీచరు వెంటనే పోలీసు వారిని సంప్రదించి వారికి సదరు బ్యాగును అప్పజెప్తుంది. ఆ పోలీసు ఉన్నతాధికారి పిల్లోడి నిజాయితీని మెచ్చుకుంటూ, ఇంత డబ్బు దొరికింది కదా! నీకేమైనా ఆశ పుట్టిందా? అంటాడు. దీనికి నిజాయితీపరుడైన ఆ కుర్రోడు.. సార్ ఆ డబ్బు నాది కాదు. ఎవరో కష్టపడి సంపాదించింది, వారు దేనికోసం ఈ డబ్బును కూడా బెట్టారో తెలియదు. వారి కష్టార్జితం వారికే చెందాలి కదా అంటాడు. దీనికి ఆ పోలీసు అధికారి మెచ్చుకుంటూ నీకేమైనా చేయాలంటే చెప్పు చేస్తానంటాడు. దీంతో ఆ కుర్రోడు నా అభిమాన హీరో రజనీకాంత్ గారితో కలవాలనే కోరిక ఉందంటాడు.

పిల్లోడి నిజాయితీ, ఆసక్తి గమనించిన ఆ పోలీసు అధికారి మెల్లగా ఈ విషయాన్ని రజినీకాంత్ నకు చేరేలా చేస్తాడు.

పూర్తి విషయం తెలుసుకున్న రజనీకాంత్ సదరు పిల్లోడి కుటుంబానంతా తన గృహానికి ఆహ్వానించి పిల్లోడికి బంగారు చైన్ బహుకరిస్తూ, అతడు ముందుకు చదివే చదువుల ఖర్చునంతా భరిస్తానంటాడు. ఈలాంటి విషయాలు తెలిసినప్పుడు సంతోషం ఉప్పొంగుతుంది. దీంతో ఆ విద్యార్థి ఆనందానికి అవధులు లేకుండా పోతాయి. ఇది వాస్తవ సంఘటన, పిల్లోడి నిజాయితీ అతడి ప్రత్యేకతను తెలియజేసింది. అవును, చిన్ననాటే మంచి గుణాలు, విషయాలు, అలవాట్లు నేర్పించాలి. బాలుడు నడువవల్సిన త్రోవను విధిగా వారికి చూపాలి. ఈ విషయంలో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధాసక్తులను ప్రదర్శించాలి. ఎందుకంటే మొక్కై వంగనిది మ్రానై వంగునా? అనే సూక్తి/నానుడి ఎప్పుడో చెప్పబడింది. చిన్నప్రాయం లోనే మరి ముఖ్యంగా బాల్య దశలోనే చక్కని అలవాట్లను, మంచి గుణాలను, విషయాలను వివరణాత్మకంగా తెలియజేయాలి ఎందుకంటే, బాల్యదశలో మానసిక వికాసము అధికమగుతుంది. ఆలోచనలు, అవగాహన, ఊహ, విచక్షణ, సమస్యా పరిష్కారం లాంటివి హేతుబద్ధంమవుతుంటాయి. అంతకు ముందు ఉండే ఊహ ప్రపంచాన్ని వీడి వాస్తవిక ప్రపంచంలోనికి వారు వచ్చే ప్రయత్నం చేస్తుంటారు. మంచి అలవాట్లు, మంచి గుణాలను పెంపొందించే దశ ఇదే. పెద్దలను అనుకరించే ప్రయత్నం చేస్తుంటారు. అన్నీ తెలుసుకోవాలనే ఉత్సాహంతో ఆలోచనల్లో స్పష్టత నిర్దిష్టతలు గమనించబడుతుంటాయి. బలంగా, ఆరోగ్యంగా ఉంటూ, వారి భౌతిక పెరుగుదలలో పురోభివృద్ధి గమనించబడుతుంది. అభిరుచి, ఆసక్తులను ఈ దశలోనే పెంచుకుంటారు. కావున బాల్య దశలోనే వారు క్రమ దిశలో ఉండేలా పూర్తి శ్రద్ధ తీసుకోవాలి. విధిగా ఉన్నతమైన విషయాల పట్ల పూర్తి అవగాహన కల్పించడం కనీస కర్తవ్యంగా పెద్దలు భావించాలి.

" అతి బాల్యములోనైనను బ్రతికూలపు మార్గముల బ్రవర్తింపకసద్గతి మీఱ మెలగ నేర్చిన నతనికి లోకమున సౌఖ్యమగును కుమారా! దీని అర్థం:- ఎవడు లోకమునందు చిన్నవాడుగ నుండినప్పటికిని, విరుద్ధముగ నడువక మంచి మార్గమున నడుచుచుండునో, వాడు లోకమున సుఖముగ జీవించగలడు. చిన్ననాటనే అనగా బాల్యదశ యందే మంచి చెడులను స్పష్టంగా బోధిస్తూ క్రమశిక్షణా విలువలతో పెంచినచో పెద్దయిన తర్వాత వారు ప్రయోజకులవుతూ, సుఖంగా జీవిస్తారు. ఈ సత్యాన్ని పెద్దలందరూ గమనిస్తూ తగురీతుల్లో ప్రవర్తించాలి. ఇది కనీస కర్తవ్యంగానూ భావించాలి. ఇందుకు కొన్ని విషయాలను గమనించండి. 1. పిల్లలకు కనీస మర్యాదలను నేర్పాలి, మర్యాద అంటే అసలు ఏంటో వివరిస్తూ, థాంక్యూ, సారీ లాంటి పదాలను గూర్చి వివరిస్తూ, ఇగోలకు పోకుండా సందర్భోచితంగా, థాంక్యూ, సారీలను మరియు వాటిని ఉపయోగించే విజ్ఞతను పెంపొందించాలి.2. అందర్నీ సమాన దృక్పథంతో సమంగా గౌరవించేలా బోధించాలి, నేర్పించాలి. ఎక్కువ, తక్కువ అనే భేదం లేకుండా అంతా ఒక్కటే అనేభావనలను కలిగించాలి.3. ఏ విషయంలోనైనా, ఏ సంభాషణల్లోనైనా,ఏ సంఘటనల్లో నైనా మొదట విషయాన్ని సాంతం విన్న తర్వాతే స్పందించే తత్వాన్ని పెంపొందించాలి.4. నిజాయితీ గూర్చి వివరిస్తూ నీతి, నిజాయితీ విలువల్ని పెంపొందించాలి. ఈరోజుల్లో ఇది అత్యవసరం. 5. దేనికైనా ఖచ్చితంగా, దృఢంగా, ధైర్యంగా నిజాయితీగా ఉండే తత్వాన్ని పెంపొందించాలి. 6. సత్యాన్నే పలుకుతూ, దయా గుణం కలిగి వుండేలా సన్నద్ధం చేయాలి. 7. కృతజ్ఞతా భావాలను కలిగి వుంటూ, విలువలు గల జీవితాన్ని కలిగి వుండేలా చక్కని మార్గదర్శకం చెయ్యాలి. వాటినే కలిగి వుండేలా చేయాలి. మంచి, చెడుల విచక్షణను, నీతి కథలను, మహాత్ముల జీవిత చరిత్రలను, విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ చక్కని మార్గంలో వారు పయనించేలా తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు కృషి చేయాలి. చిన్ననాట వేసిన మంచి బీజాలు తర్వాత బ్రహ్మాండమైన ఫలాలనిస్తాయి. మొక్కై వంగనిది మ్రానై వంగదు అందుకే బాల్య దినములందే చక్కని క్రమశిక్షణ విలువలను విధిగా పెంపొందించవలెను. ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధాసక్తులు అవసరమే! మరి!!

**డాక్టర్ ప్రభు దయాల్ కొత్తగూడెం**
**పూర్వ ప్రిన్సిపాల్, గిరిజన విద్యా కళాశాల, ఐటీడీఏ భద్రాచలం**
**మాజీ సెనెట్ మెంబర్,కాకతీయ యూనివర్సిటీ–వరంగల్**
**జీవిత సభ్యుడు– ఐఏటీఈ**

# నీ మనసు నాకు తెలుసు




భోజనం చేసి మంచం ఎక్కబోతుండగా సెల్ మోగింది. చేసింది పార్వతి. విశాఖపట్నం నుంచి. ఆత్రంగా ఆన్ చేశాడు శివ."చెప్పు!""గచ్చిబౌలీలోని ఓ పేరున్న సాఫ్ట్‌వేర్ కంపెనీ క్యాంపస్ సెలక్షన్స్‌లో నాకు ఉద్యోగం వచ్చింది. ఆ శుభవార్తను నీతో పంచుకుందామని చేశాను!""నీలాంటి తెలివిగల అమ్మాయిని వేలమందిలో ఒకదానిగా ఊహించలేను. నిన్ను ఓ ఉన్నత వ్యక్తిలా తీర్చిదిద్దాలనుకున్నాను!" ఫోన్ ఆఫ్ చేసేశాడు శివ.ఉదయం బ్రేక్‌ఫాస్ట్ టేబుల్ దగ్గర కొడుకుతో.. "రాత్రి మామయ్య ఫోన్ చేశాడురా శివా! పార్వతికి హైదరాబాద్‌లోనే ఉద్యోగం వచ్చిందట. ఆఖరి సంవత్సరం పరీక్షలు అవ్వాలి గదా! చేరేందుకు ఎలా లేదన్నా ఆరునెలలు పడుతుంది. ఈలోగా నీ హౌస్‌సర్జన్ పీరియడూ పూర్తవుతుంది. ఇక్కడ మంచి స్థలం చూస్తే హాస్పిటల్‌కు బిల్డింగ్ కట్టిస్తాను అంటున్నాడు!"చెప్పాడు చిదంబరం"నాన్నా! విషయం వచ్చింది కాబట్టి చెబుతున్నాను. నేను పుట్టిన గ్రామం సాయీరాంపురంలోనే వైద్యం చేయాలనుకుంటున్నాను. తాతయ్య ఆ ఊళ్లో పొలాలు కొన్నాడు, తోటలు కొన్నాడు. రాజభవనంలాంటి ఇల్లు కట్టించాడు. అన్నిటికీ మించి బతికి ఉన్నంతకాలం ఆ ఊరి ప్రజలంతా ఆయన్ను దేవుడిలా కొలిచేవారని నువ్వే చాలాసార్లు చెప్పావ్. అందుకే ఆ ఊళ్లో ఆయన పేరున ఆసుపత్రి ప్రారంభించాలనేది నా కోరిక!""మూడొందల గడపే ఉన్న ఆ ఊళ్లో ఉండలేకనే గదా నీ ఐదోఏట మనం హైదరాబాద్ వచ్చింది!" "ఊళ్లో మన పొలాల్ని, తోటల్నీ, ఇంటినీ.. ఇప్పటికీ అక్కడి వాళ్లంతా పోయిన దత్తాత్రేయుడు గారి ఆస్తులే అంటున్నారు గానీ, ఇప్పుడు వాటికి సొంతదారుడివైనా నీ పేరు ఎవరూ తలుచుకోవటం లేదు. కారణం?"కొడుకు మాటలకు ఆయనకు చికాకు వేసింది.అది మన పిల్లల వృద్ధికి ఉపయోగపడదా?""అక్కడ ఉంటే వాళ్లకు చదువు రాకపోంగా అలవాటయ్యేది మట్టిలో దొర్లటమే!""నువ్వు పుట్టిందీ, నేను పుట్టిందీ ఆ మట్టిలోనే. నువ్వన్నదే నిజమైతే నేను డాక్టర్‌ను అయి ఉండేవాడిని కాదు, నువ్వు బీటెక్ చేసేదానివీ కాదు! దానికి కారణం మన తాతయ్య. అందుకు కృతజ్ఞతగా ఆయన పేరున మనం మన గ్రామాన్ని వృద్ధిలోకి తీసుకురావాలనేది నా ఉద్దేశం!" చిన్నగా అన్నాడు."ఇప్పటికీ మీ అమ్మానాన్నా అక్కడే ఉన్నారు. వారికి నువ్వు ఒక్కదానివే. ఊరి ప్రజలను వదిలేయ్, నిన్ను కన్నవారిభవిష్యత్తుకైనా తోడుగా ఉండాలని ఎందుకనుకోవు!""ఆడపిల్లకు భవిష్యత్తు అత్తగారిల్లే కానీ.. పుట్టిల్లు కాదు!" శివ నవ్వాడు."పోనీయ్.. భర్త ఉండే ఊరునైనా నీ ఊరే అనుకోలేవా?""నా భర్తకు నేను కావాలనుకుంటే నా బాటలోనే నడుస్తాడు!" రోషంగా అన్నది.ఆ రాత్రి వారి నడుమ జరిగిన మాటలు ఇద్దరి మనస్సులనూ ముళ్లలా గుచ్చుకుంటూనే ఉన్నాయి. సంక్రాంతికి రెండు రోజుల ముందే పార్వతి సాయీరాంపురం వచ్చింది. శివకూడా తల్లిదండ్రులతో కలిసి పండగకు వారం రోజులు అక్కడ గడిపేలా వచ్చాడు. వచ్చిన రోజు రాత్రే పదకొండు గంటలప్పుడు శివ పడుకున్న గదిలోకి వచ్చింది పార్వతి. నిద్ర పట్టక పుస్తకం చదువుకుంటున్న అతను ఆమెను విచిత్రంగా చూస్తూ తలెత్తి లేచాడు."చెప్పు!""చెప్పేందుకు ఏమున్నది. ఈ నాలుగు రోజులూ సర్వం మరిచి హాయిగా గడుపుదామని వచ్చాను. పెద్దవాళ్లకు మన నిర్ణయాలను చెప్పి వాళ్ల మనస్సులను కలుషితం చేయటం నాకిష్టంలేదు. ఇప్పుడు ఆ విషయాన్ని చర్చనీయాంశం చేయబోకు!" అని చెప్పి, ఎలా వచ్చిందో అలాగే అక్కడనుండి

చీకటి ఇంకా దోబూచులాడుతుండగానే వీధులన్నీ భోగి మంటలతో చల్లటి వాతావరణాన్ని వేడెక్కిస్తున్నాయి. పార్వతిని నిద్రలేపుతూనే.. "ఒంటికి నలుగు పెట్టుకో! తలంటి పోసుకుందువుగాని!" అని అత్తయ్య అనటంతో.. ముఖం కడుక్కుని అందుకు సిద్ధమైంది.పాలేరు దొడ్లో రాళ్ల పొయ్యిమీద పెద్ద డేగిసాతో నీళ్లు కాగపెడుతున్నాడు. అత్తే నీళ్లుపోసింది."జడ వేసుకోవద్దు. అటు మోకాళ్లదాకా ఉన్న జుట్టు ఆరినట్లూ ఉంటుంది, ఇటు అందంగానూ ఉంటుంది. చాలామంది ఆడపిల్లలు జడ వేసుకోవటం ఎప్పుడో మానేశారు. పట్టు పరికిణీ కుట్టించి తెచ్చాను. అదే రంగు ఓణీ కూడా. వాటిలో ఇరవై యేళ్లు దాటుతున్నా పదహారేళ్ల పిల్లలాగానే కళకళలాడుతూ కనబడతావ్. కళ్లకు కాటుక పెట్టుకో, కాళ్లకు పసుపురాసుకో. టిఫిన్ తిని నువ్వు, బావా తోటకు వెళ్లి మల్లెపూలు తెస్తే సాయంత్రం పూలజడ వేస్తాను!".

అది తన ఇంటికి అందాన్నే కాదు, ఆనందాన్ని కూడా తీసుకురావాలనేది ఆమె కోరిక. పూలు పాలేరైనా తెస్తాడు. కానీ, ఆమె అంత శ్రద్ధగా తనను అలంకరించి బావతోపాటు ఎందుకు పంపాలనుకుంటున్నదో అర్థమవుతూనే ఉన్నది పార్వతికి. తన అందంతో బావను మైమరిపింప చేస్తే తనకు దూరమవ్వలేక మనసు మార్చుకుని హైదరాబాద్‌లోనే ప్రాక్టీస్ పెడతాడనేది ఆమె ఆలోచన అయివుండవచ్చు. ఆమె చెప్పినట్లుగా బీరువాలోని నగలు తీసి పెట్టుకుంటూ.. "ఇప్పుడు ఇవన్నీ ఒంటికి తగిలించుకోవటం ఫ్యాషన్ కాదు అత్తా!" అన్నది నసుగుతున్నట్లుగా. "మెడలో సన్నటి గొలుసే బాగుంటుంది!""నువ్వు ఈ పండగ మూడురోజులూ లక్ష్మీదేవిలా సువర్ణకాంతులతో వెలిగిపోవాలి!"శివ కూడా తయారవ్వటంతో ఇద్దరూ తోటకు బయల్దేరారు. పది దాటింది. కొద్దిగా ఎండ వచ్చినా తగ్గని చలి. దారినపోతున్న వాళ్లు ఆగిమరీ చూస్తున్నారు వాళ్లిద్దరినీ. ముసలివాళ్లయితే.. "దత్తాత్రేయుడిగారి మనవడు, మనవరాలు".. "ఊరికే కళ వచ్చింది!" అని మురిసిపోతున్నారు.సాయీరాంపురం దేశపటంలో ప్రముఖంగా కనిపిస్తే మా నాన్న ఆత్మకూడా ఎంతో సంతోషిస్తుంది!" అన్నది జానికమ్మ. "అందుకుగాను మామయ్య శిష్యరికం చేసిన నేను ఆయన పేరునే ఓ ట్రస్టు ఏర్పరుద్దామని అనుకుంటున్నాను. నాకు తోడుగా మన ఊరి పెద్దలు ధనుంజయం, చిదంబరం లాంటి వారు ఉండనే ఉన్నారు!""తప్పకుండా బాబాయ్. నీ ఆలోచన అద్భుతంగా ఉన్నది!" అన్నారు అందరూ ఒక్కసారిగా."చెట్టుకు మూలం వేరే అన్నట్లుగా.. ఆ ఆలోచనకు మూలం దత్తాత్రేయులు మామయ్యతో నా సాంగత్యమే. ఇప్పుడు ఆ చెట్టుకు శాఖలైన వారి మనవడు, మనవరాలు మనకు తోడుగా నిలిస్తే.. అదే ఓ మహావృక్షమై సాయీరాంపురంలోనే కాదు చుట్టుపక్కల ఉన్న గ్రామాలలోని అందరికీ నీడనిస్తుందనేది నా నమ్మకం!"అందరూ ఆయన వంకే చూస్తున్నారు. "శివ డాక్టరు. పార్వతి ఇంజినీరు. శివ ఊరి ప్రజలకు వైద్యసౌకర్యం ఏర్పరిస్తే, పార్వతి సలహాలతో, సాయంతో మన పిల్లలు ఇంజినీర్లు అవ్వవచ్చు!""మేం ఏం చేయగలం బాబాయ్! ఇంకా మా చదువులే పూర్తికాలేదు!" అన్నది పార్వతి నోరు తెరుస్తూ.. ఈ విషయం ఎటు దారితీస్తుందో అన్నట్లుగా భయపడుతూ. "ఈ రోజున అనే కాదమ్మా! నీ చదువు అయిన తరువాతే. ఉత్సాహమున్న పిల్లలకు ఏం చేస్తే వారి భవిష్యత్తు బాగుంటుందో సూచించలేవా! దిశా నిర్దేశం చేయలేవా?" అన్నాడు పార్వతి వైపు తిరిగి."చేయవచ్చుగానీ.. నాకు హైదరాబాద్‌లో మంచి ఉద్యోగం వచ్చింది. చదువు అవ్వగానే చేరబోతున్నాను. శివ కూడా హౌస్‌సర్జన్ అవ్వగానే అక్కడే ప్రాక్టీస్ పెడితే.. పడిన కష్టానికి ఫలితం పొందవచ్చని అనుకుంటున్నా!""పట్నాలకు పోయి హాస్టళ్లలో శివ ఊరి ప్రజలకు వైద్యసౌకర్యం ఏర్పరిస్తే, పార్వతి సలహాలతో, సాయంతో మన పిల్లలు ఇంజినీర్లు అవ్వవచ్చు!""మేం ఏం చేయగలం బాబాయ్! ఇంకా మా చదువులే పూర్తికాలేదు!" అన్నది పార్వతి నోరు తెరుస్తూ.. ఈ విషయం ఎటు దారితీస్తుందో అన్నట్లుగా భయపడుతూ.ఉంటూ చదువుకోవటమనేది మనవాళ్లకు ఖర్చుతో కూడిన పని అవుతోంది. ఎంతమంది చేయగలుగుతారు అలా. ఇక్కడే ఉండి రకరకాల కోర్సులు నేర్చుకునేటందుకు వారికి కావాల్సిన ఏర్పాట్లు నువ్వు చేస్తే తక్కువ ఖర్చులోనే గమ్యాన్ని చేరుకోగలుగుతారని నా ఆశ. ఇక శివ అంటావా.. రోగాలు పెరిగిపోతున్న ఈ రోజుల్లో సంపాదనకు పట్నమైనా, పల్లె అయినా ఒకటే! ఒకటవ్వబోయే మీ ఇద్దరికీ ఆదాయానికి లోపం ఉండకపోగా.. పుట్టి పెరిగిన ఊరి వాళ్లకు సేవ చేస్తున్నామనే తృప్తికూడా లభిస్తుంది!""భేష్! భేష్!" అంటూ, ఒక్కసారిగా అందరూ చప్పట్లు కొట్టారు. శివ ఆలస్యం

1957లో రచనావ్యాసంగంలోకి వచ్చిన పి.ఎస్ నారాయణ.. ఇప్పటివరకూ 350కి పైగా కథలు, 50 నవలలు రాశారు. అన్నీ వివిధ పత్రికలలో ప్రచురితం కావడంతోపాటు అనేక బహుమతులు అందుకున్నారు. ఈయన కథలు చాలావరకూ కన్నడంలోకి, మరికొన్ని కథలు తమిళంలోకీ అనువాదమయ్యాయి. 2013లో వీరి రచనలమీద ఓ విద్యార్థి ఉస్మానియా విశ్వవిద్యాలయం, ఫ్యాకల్టీ ఆఫ్ ఓరియంటల్ లాంగ్వేజెస్, తెలుగు శాఖకు సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించి.. పీహెచ్‌డీ పట్టా పొందారు. నవలా ప్రక్రియలో ఈయన చేసిన కృషికిగాను పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నుంచి కీర్తి పురస్కారం అందుకున్నారు.

# పత్తి రైతుల సమస్యలపై కేంద్రమంత్రికి అచ్చెన్నాయుడు లేఖ



**అమరావతి, నవంబర్ 6:** రాష్ట్రంలో పత్తి రైతుల సమస్యలపై కేంద్ర టెక్స్టైల్స్ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు మంత్రి అచ్చెన్నాయుడు లేఖ రాశారు. మొంథా తుఫాను ప్రభావంతో పత్తి పంట తీవ్రంగా దెబ్బతిందని, రైతులు కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరలకు పత్తి అమ్ముకోవాల్సి వస్తోందని లేఖలో వెల్లడించారు. రాష్ట్రంలో 2025%-%26 ఖరీఫ్ సీజన్‌లో 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగు, 8 లక్ష మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సీఎం ఏపీపీ ఆధార్ ఆధారిత -పంట వ్యవస్థ ద్వారా పత్తి కొనుగోళ్లు డిజిటల్ విధానంలో నిర్వహిస్తోందని తెలిపారు. కేంద్రం ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ యాప్ ను రాష్ట్ర తో అనుసంధానం చేసిన తర్వాత సాంకేతిక సమస్యలు తలెత్తి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని లేఖలో వివరించారు. రైతుల వివరాలు రియల్ టైమ్‌లో సమన్వయం అయ్యేలా చేయాలని కోరారు. రైతులు సమీప జిల్లాలోని జిన్నింగ్ మిల్లులలో పత్తి విక్రయించుకునేలా మ్యాపింగ్ చేయాలని అన్నారు. రైతులు దూరప్రాంతాలకు వెళ్లకుండా ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 జిన్నింగ్ మిల్లులను ఒకేసారి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని వినతి చేశారు.కోసం గుంటూరులో ప్రత్యేక సాంకేతిక సిబ్బందిని నియమించాలని కోరారు. వర్షానికి తడిసిన లేదా రంగు మారిన పత్తిని తగిన ధరకు కొనుగోలు చేయాలన్నారు. సహజ విపత్తుతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో కేంద్రం తక్షణ సహకారం అందించాలని మంత్రి అచ్చెన్నాయుడు లేఖలో విజ్ఞప్తి చేశారు.

# ఎస్వీయూ పీఎస్ వద్ద హైటెన్షన్ భారీగా చేరుకుంటున్న విద్యార్థులు




**తిరుపతి, నవంబర్ 6:** తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ వద్దకు విద్యార్థులు భారీగా చేరుకుంటున్నారు. దీంతో పీఎస్ వద్ద హైటెన్షన్ వాతావరణం నెలకొంది. యూనివర్సిటీ అధికారులపై విద్యార్థులు, విద్యార్థి సంఘం నేతలు ఫిర్యాదు చేయనున్నారు. కాగా.. తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలోర్యాగింగ్ కలకలం రేపుతోంది. యూనివర్సిటీలో విద్యార్థులను ప్రొఫెసర్ విశ్వనాథ్ రెడ్డి ర్యాగింగ్‌కు ప్రోత్సహించారంటూ బాధిత విద్యార్థులు ఆరోపించారు. ఈ క్రమంలో ప్రొఫెసర్‌పై ఫిర్యాదు ఇవ్వడానికి యూనివర్సిటీ అధికారులను మూడు రోజులు ముందు విద్యార్థి సంఘాలు కలిశాయి. అయితే ఫిర్యాదు చేయడానికి వెళ్ళిన విద్యార్థులు, విద్యార్థి సంఘం నేతలపై యూనివర్సిటీ అధికారులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. అలాగే ర్యాగింగ్‌పై యూనివర్సిటీ అధికారులు ఓ కమిటీని వేసి చేతులు దులుపుకున్నారు.అయితే.. ఇప్పటి వరకు ర్యాగింగ్‌పై ఎలాంటి చర్యలు లేకపోగా.. తిరిగి తమపైనే కేసులు నమోదు చేయటాన్ని నిరసిస్తూ ఎస్వీ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ వద్దకు విద్యార్థులు, బాధిత విద్యార్థినిలు చేరుకున్నారు. యూనివర్సిటీ అధికారులపై విద్యార్థినిలు, విద్యార్థి సంఘ నేతలు ఫిర్యాదు చేయనున్నారు. దీంతో ఎస్వీ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ వద్ద ఉత్కంఠ భరిత వాతావరణం నెలకొంది.కాగా.. ఎస్వీ యూనివర్సిటీ సైకాలజీ విభాగంలో జూనియర్ విద్యార్థులను సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్‌కు గురిచేయగా.. ఈ విషయాన్ని బాధిత విద్యార్థులు హెచ్‌వోడీ దృష్టికి తీసుకెళ్లారు. ర్యాగింగ్‌ను వ్యతిరేకించాల్సిన సదరు హెచ్‌వోడీ.. ఫిర్యాదు చేయడానికి వచ్చిన విద్యార్థుల పట్ల అనుచితంగా మాట్లాడారని విద్యార్థి సంఘాలు ఆరోపించాయి. ఈ క్రమంలో విభాగాధిపతిపై చర్యలు తీసుకోవాలని, అలాగే ర్యాగింగ్ పాల్పడిన సీనియర్ విద్యార్థులను సస్పెండ్ చేయాలని బాధిత విద్యార్థులు, విద్యార్థి సంఘం నేతలు డిమాండ్ చేశారు.

# ఏపీలో మరో బస్సు దగ్ధం ప్రయాణికులు సురక్షితం



**అమరావతి :** కర్నూలు జిల్లా ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధం ఘటనను మరచిపోక ముందే ఆంధ్రప్రదేశ్‌లో మరో బస్సు దహనం ఘటన సంచలనంగా మారింది. అయితే ప్రయాణికులు సురక్షితంగా ఉండడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.గురువారం విశాఖపట్నం నుంచి పార్వతీపురం జయపురకు వెళ్తున్న ఒడిశా ఆర్టీసీ బస్సు మన్యం జిల్లా పాచిపెంట మండలం రొడ్డవలస వద్ద ఆంధ్ర -ఒడిస్సా ఘాట్ రోడ్డులో ఆకస్మాత్తుగా బస్సులో నుంచి పొగలు ప్రారంభమయ్యాయి. గమనించిన డ్రైవర్ అప్రమత్తమై బస్సును నిలిపివేసి ప్రయాణికులను దించివేశారు. దీంతో ప్రయాణికులకు ప్రాణనష్టం తప్పింది. అగ్నిమాపక సిబ్బంది ప్రమాదస్థలికి చేరుకుని మంటలను ఆర్పివేశారు.బస్సు ప్రమాదంపై మంత్రులు అచ్చెన్నాయుడు, సంధ్యారాణి జిల్లా అధికారులను అడిగి తెలుసుఉన్నారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని మంత్రులకు అధికారులు వివరించారు. ఘటనపై విచారణకు ఆదేశించారు. ఆర్టీసీ డ్రైవర్లకు ప్రత్యేకంగా అవగాహన శిబిరాలు నిర్వహించాలన్నారు.

# ద్రోణి ప్రభావం ఈ జిల్లాల్లో వర్షాలు



**అమరావతి :** ద్రోణి ప్రభావంతో (శుక్రవారం) ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. కోనసీమ, పశ్చిమ గోదావరి, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ప్రస్తుతం నైరుతి బంగాళాఖాతం నుండి ఉత్తర కేరళ వరకు తమిళనాడు మీదుగా ద్రోణి కొనసాగుతోందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.కోస్తా తీరానికి ఆనుకుని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఓ ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని, దాని కారణంగా ఏపీ లోని పలు జిల్లాల్లో ఈ రోజు(గురువారం) వర్షాలు పడతాయని వెల్లడించింది. ఈ రోజు కృష్ణా, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని విపత్తు నిర్వహణ సంస్థ ప్రకటించింది.

# కబ్జా స్థలాల్లో సింగరేణి 'సిమెంట్' వాడకం

## - చోద్యం చూస్తున్న ఎస్అండ్‌పీసీ..?











**చర్చ బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం:** కబ్జాచేసిన స్థలాల్లో దర్జాగా అక్రమంగా తీసుకొచ్చిన సింగరేణి సిమెంట్‌ను వాడుతున్నారు కొందరు ప్రబుద్ధులు. వేలాది రూపాయల విలువైన సింగరేణి సమెంట్ పక్కదారి పడుతున్నా సింగరేణి సెక్యూరిటీ విభాగం మాత్రం చోద్యం చూస్తోంది. చివరి క్షణంలో తూతూ మంత్రంగా దాడులు చేసి మమ అన్పిస్తున్నారుతప్ప బాధ్యులపై మాత్రం చర్యలు తీసుకోలేకపోతున్నారు. వివరాల్లోకి వెళితే... చుంచుపల్లి మండలం నందాతండాలో కోటేశ్వరరావు వెంచర్‌లో పలువురు కొన్న స్థలాలు కబ్జాకు గురవుతున్నాయి. భూమిపై పెట్టుబడులు పెట్టాలనే ఉద్దేశ్యంతో కొందమంది ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు తాము పోగుచేసుకున్న సొమ్ముతో వెంచర్లలో స్థలాలు కొనుగోలు చేసి పెట్టుకుంటున్నారు. అయితే కొన్న నాటి నుండి మళ్లీ తమ స్థలాలు ఎలా ఉన్నాయని చూసేందుకు కనీసం రాకపోవడంతో పలువురు అక్రమార్కులు ఆ స్థలాలను కబ్జా చేస్తున్నారు. ఈ కోవలోకే కోటేశ్వరరావు వెంచర్‌లోని 384 నెంబర్ గల ప్లాటు వస్తుంది. సదరు ప్లాట్‌ను ఒక ప్రైవేట్ సివిల్ కాంట్రాక్టర్ కొనుగోలు చేయగా, మరో వ్యక్తి కబ్జా చేసినట్లు స్థానికులు పేర్కొన్నారు. ఈ ప్లాట్‌తోపాటు మరో పక్కను ఉన్న ప్లాట్‌ను కూడా అదే వ్యక్తి కబ్జా చేసినట్లు ఆరోపణలున్నాయి.

**- కబ్జా స్థలంలో సింగరేణి 'సిమెంట్'?**

ప్లాట్‌ను కబ్జా చేసి ఆక్రమించుకున్న వ్యక్తి అందులో నిర్మాణాలు ప్రారంభించినట్లు స్థానికులు చెప్తున్నారు. దీనిలో భాగంగా 384 నెంబరు గల ప్లాట్‌లో పునాదులు తీసేందుకు గోతులు తీసి, ఆ గోతుల్లో రాత్రికి రాత్రి సిమెంట్, కంకర మిక్చర్ పోయించినట్లు సమాచారం. కాని అందుకు ఉపయోగించిన సిమెంట్ మాత్రం సింగరేణి సంస్థకు చెందిన సిమెంట్ బస్తాలుగా తెలుస్తోంది. విషయం తెలుసుకున్న సింగరేణి సెక్యూరిటీ విభాగమైన ఎస్అండ్‌పీసీతోపాటు ఇంటెలీజెన్స్, విభాగాల అధికారులు, సిబ్బంది గురువారం ఉదయం సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. గోతుల్లో పోసిన సిమెంట్ మిక్చర్‌లో వాడిన సిమెంట్ సింగరేణి సంస్థకు చెందినదేనా అనే విషయాన్ని ఆరాతీశారు. అదేవిధంగా మిగిలిన కొన్ని సిమెంటు బస్తాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఇదిలా ఉండగా 383 నెంబరు ప్లాట్‌లో అప్పటికే తీసిన గోతుల్లో సిమెంట్ మిక్చర్ పోయడంతో అది ఆరిపోయింది. దీనిలో కూడా సింగరేణి సంస్థకు చెందిన సిమెంట్‌నే వాడినట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయమై సింగరేణి ఎస్అండ్‌పీసీ, విజిలెన్స్ అధికారులను వివరణ కోరేందుకు ప్రయత్నించగా సమాధానం ఇచ్చేందుకు నిరాకరించారు.

**ఆ సిమెంట్ ఎక్కడిది..?**

కబ్జా చేసిన స్థలంలో నిర్మాణాల కోసం వినియోగించిన సిమెంట్ ఎక్కడిదనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. సింగరేణి ఎస్అండ్‌పీసీ, విజిలెన్స్ అధికారులు వచ్చి అది సంస్థకు చెందిన సిమెంట్‌గా గుర్తించినట్లు తెలుస్తోంది. అసలు ఆ సిమెంట్ ఎక్కడి నుంచి వచ్చిందనే సందిగ్ధం నెలకొంది. సంస్థకు చెందిన సిమెంటు బస్తాలు వందల సంఖ్యలో బయటకు ఎలా వచ్చాయి, వాటిని ఎవరు తీసుకువచ్చారు, దీని వెనుక ఎవరెవరు ఉన్నారనే విషయాలు వెలుగులోకి రావాల్సి ఉంది. అయితే సింగరేణి సంస్థలో సివిల్ కాంట్రాక్టు వర్కులు చేసే వ్యక్తి ఈ సిమెంట్ బస్తాలను తస్కరించినట్లుగా పలువురు అనుమానిస్తున్నారు. సంస్థకు సంబంధించి చేపట్టే పలు సివిల్ వర్కులలో వాడుతున్న ఈ యొక్క సిమెంట్ బస్తాలను అక్రమంగా తరలించినట్లు సమాచారం. ఎంతో పకడ్బంధీగా సింగరేణి సంస్థ ఎస్అండ్‌పీసి విభాగంతోపాటు ఇంటెలీజెన్స్ విభాగాన్ని ఏర్పాటు చేసినప్పటికీ వారి కళ్లు కప్పి మరీ సిమెంటు బస్తాలు బయటకు వెళ్లడంపట్ల కార్మికులు ముక్కున వేలేసుకుంటున్నారు. గోడౌన్ తనిఖీలు, ఆడిట్ రిపోర్టుల సమయంలో సంబంధిత అధికారులు కాకి లెక్కలు నమోదు చేసుకుంటున్నారా.. లేక చేతులు తడుపుకుంటున్నారా అని కార్మికులు చర్చించుకుంటున్నారు. మరి ఈ సిమెంటు బస్తాల 'మాయ' వెనుక ఉన్న వారిని సంస్థ విచారించి చర్యలు తీసుకుంటుందా.. లేక ఎవరైనా అధికారుల 'హస్తం' ఉన్నట్లు తెలిస్తే వదిలేస్తుందా కార్మికవర్గం చర్చించుకుంటుంది.

# ప్రభుత్వ విద్యాలయాల్లో పరిపాలనపై మంత్రి ఆదేశాలు



**అమరావతి, నవంబర్ 6:** గవర్నమెంట్ యూనివర్సిటీల్లో పరిపాలనకు సంబంధించి యూనిఫైడ్ యాక్ట్ రూపొందించాలని సంబంధిత అధికారులను మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఉన్నత విద్య, ఇంటర్మీడియట్ విద్యపై అధికారులతో గుంటూరు జిల్లా ఉండవల్లి నివాసంలో మంత్రి సమీక్ష నిర్వహించి మాట్లాడారు. కళాశాలల్లో నాలుగేళ్ల పాటు ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులకు ఉద్యోగాలు లభించడం లేదన్నారు. అమీర్ పేటలో నాలుగు నెలల కోచింగ్ తో విద్యార్థులు ఉద్యోగాలు సాధిస్తున్నారని చెప్పారు.ఈ నేపథ్యంలో ఉన్నత విద్య పాఠ్యప్రణాళికను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఐటిఐలు, యూనివర్సిటీలను నవంబర్ లోగా పరిశ్రమలతో అనుసంధానానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రైవేటు కాలేజీలను కూడా నైపుణ్యం పోర్టల్ తో అనుసంధానం చేసి ప్రాంగణ నియామకాలకు గ్యారంటీ ఇవ్వాలని, కళాశాలల్లో తప్పనిసరిగా ముఖ ఆధారిత హాజరుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.కేజీ నుంచి పీజీ వరకు స్టూడెంట్ ట్రాకింగ్ వ్యవస్థను సమర్థంగా రూపొందించాలని, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాకింగ్స్ మెరుగుదలకు చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టుల భర్తీపైనా సమావేశంలో చర్చించారు. యూనివర్సి టీలు, ఐటిఐ, ట్రిపుల్ ఐటీల్లో ప్రాంగణ నియామకాలపై ఈ సందర్భంగా మంత్రి ఆరా తీశారు. విద్యార్థుల వందశాతం ప్రాంగణ నియా మకాలకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అన్ని యూనివర్సిటీల్లో స్టూటెండ్ ఫీడ్ బ్యాక్ మెకానిజం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంటర్మీడి యట్ లో ఉత్తీర్ణతా శాతం పెంపునకు చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఇంటర్ విద్యపై ఉన్నతాధి కారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఇంటర్ లో చేపట్టిన సంస్కరణలను ఈ సందర్భంగా అధికా రులు మంత్రికి వివరించారు. వృత్తి విద్య కోర్సుల ను అభ్యసిస్తున్న విద్యార్థులను ట్రాకింగ్ చేయాలని లోకేష్ ఆదేశించారు. అనుమతులపై కాలపరిమితి ఉండాలన్నారు.

# ఏపీలో మరోసారి వైఎస్ జగన్ పాదయాత్ర





**అమరావతి :** వైసీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మరోసారి రాష్ట్రంలో పాదయాత్ర చేయనున్నారని ఆ పార్టీకి చెందిన కీలక నాయకుడు, మాజీ మంత్రి పేర్నినాని వెల్లడించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, అవినీతి పాలనను ప్రజలకు వివరించేందుకు 2027లో మరోసారి ప్రజా సంకల్ప పేరిట పాదయాత్ర చేస్తారని తెలిపారు.వైఎస్ జగన్ పాదయాత్ర మొదలు పెట్టి ఎనిమిది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ కార్యాలయ ఇన్‌చార్జి లేళ్ల అప్పిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. పేర్ని నాని మాట్లాడుతూ తొలి పాదయాత్రలో వైఎస్ జగన్ 341 రోజులపాటు 3,648 కిలోమీటర్లు పాదయాత్ర చేసి లక్షలాది మందితో బాధలు పంచుకున్నారని పేర్కొన్నారు.పాదయాత్రలో ప్రజల బాధలు తెలుసుకుని ప్రభుత్వంలోకి రాగానే పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని తెలిపారు. ప్రజలకు ఉచితంగా విద్య , వైద్యం ,రైతన్నకు అనేక కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. చంద్రబాబు మరోసారి అధికారంలోకి వచ్చిన తరువాత విధ్వంస పాలనను కొనసాగిస్తున్నా రని వివరించారు.ప్రజలకు ఉచితంగా విద్య , వైద్యం ,రైతన్నకు అనేక కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. పేదవాడికి వైద్యం మరింత చేరువ చేసేందుకు ఐదేళ్ల వైసీపీ పాలనలో 17 మెడికల్ కాలేజీల ను ప్రారంభించి 7 కాలేజీలను పూర్తి చేశారని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇంగ్లిష్ మీడియం రద్దు చేశారని, మెడికల్ కాలేజీలను ప్రైవేట్‌పరం చేస్తున్నాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పేర్నినానితో పాటు మేరుగ నాగార్జున, శైలజానాథ్, మాజీ ఎమ్మెల్యేలు టీజేఆర్ సుధాకర్ బాబు, మల్లాది విష్ణు, ఎమ్మెల్సీలు అరుణ్‌కుమార్, వరుదు కల్యాణి, హనుమంతరావు, రుహుల్లా పాల్గొన్నారు.

# పోలింగ్ వేళ బిహార్‌లో ఉద్రిక్తత డిప్యూటీ సీఎం సిన్హా కాన్వాయ్‌పై రాళ్లదాడి

**బిహార్ :** బిహార్‌లో అసెంబ్లీ మొదటి దశ పోలింగ్ జరుగుతున్న వేళ లఖిసరాయ్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బీజేపీ నేత, ఉప ముఖ్యమంత్రి విజయ్ కుమార్ సిన్హాకు చేదు అనుభవం ఎదురైంది. ఆయన కాన్వాయ్‌పై కొందరు గుర్తుతెలియని వ్యకు_లు రాళ్లు రువ్వారు. కారుపై మట్టి, ఆవు పేడ, చెప్పులను విసిరారు. విజయ్ సిన్హాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అయితే తనపై ఆర్‌జేడీ మద్దతుదారులే దాడి చేసినట్లు అని విజయ్ కుమార్ సిన్హా ఆరోపించారు. దీనిపై భారత ఎన్నికల సంఘం స్పందిస్తూ తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.గురువారం విజయ్ కుమార్ సిన్హా లఖిసరాయ్ నియోజకవర్గంలోని ఖోరియారీ గ్రామంలో పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయడానికి వచ్చారు.నా కాన్వాయ్‌పై చెప్పులు, ఆవు పేడ విసిరారు. రాళ్లతో కూడా దాడి చేశారు. ఆర్‌జేడీ కార్యక ర్తలు పోలింగ్ బూత్‌ను స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించారు. దీనిపై ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక యంత్రాంగం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. దీనిపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు



చేస్తాం. వీరు ఆర్‌జేడీ గూండాలు. ఎన్డీఏ అధికారంలోకి వస్తోంది. అందుకే వారు గూండాయిజానికి పాల్పడుతున్నారు. వారు పోలింగ్ ఏజెంట్?ను తరిమికొట్టి, ఓటు వేయడానికి అనుమతించలేదు. పోలింగ్ బూత్‌ను స్వాధీనం చేసుకునే ప్రయత్నం జరుగుతోంది. ఈ గూండాలు అధికారం లోకి రాకముందే బిహార్? ఉప ముఖ్యమంత్రిని గ్రామంలోకి ప్రవేశించనివ్వడం లేదు. ఇక్కడి పోలీసు సూపరింటెండెంట్ పిరికివారు. ఓటింగ్ ప్రశాంతంగా జరుగుతుందని చెబుతు న్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరిగితే మేం ఇక్కడ నిరసన తెలుపుతాం. ఇలాంటి పరిపా లన సిగ్గుచేటు' అని విజయ్ సిన్హా చెప్పారు.తక్షణ చర్యలకు ఆదేశించిన ఈసీమరోవైపు ఈ ఘటనపై భారత ఎన్నికల సంఘం స్పందించింది. దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డీజీపీని భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఆదేశించినట్లు ఈసీ అధికారి తెలిపారు. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడానికి ఎవరూ అనుమతించరని పేర్కొన్నారు. దుండగులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.'ఘటనపై దర్యాప్తు చేస్తున్నాం'ఈ ఘటనపై లఖిసరాయ్ ఎస్?పీ అజయ్? కుమార్ స్పందించారు. ఉదయం అంతా పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని, కానీ విజయ్ కుమార్ సిన్హా వచ్చినప్పుడే అకస్మాత్తుగా నిరసనలు ప్రారంభమయ్యాయని అన్నారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

# బిహార్ ఎన్నికలు ఉదయం 9 గంటలకు పోలింగ్ ఎంతంటే



**బిహార్, నవంబర్ 6:** బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. ఉదయం 9 గంటల వరకు 13.13 శాతం పోలింగ్ నమోదైంది. మహాఘట్‌బంధన్ సీఎం అభ్యర్థి తేజస్వి యాదవ్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రతి ఒక్కరు ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమ రాష్ట్ర మార్పు కోసం, అభివృద్ధి కోసం, ఉద్యోగాల కొరకు ఓటు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన బీహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతుంది. రాష్ట్రంలోని 18 జిల్లాల పరిధిలోని 121 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. ఈ ఎన్నికల బరిలో మొత్తం 1,314 మంది అభ్యర్థులు ఎన్నికల్లో నిలిచారు. రాష్ట్రంలోని 3.75 కోట్ల మంది ఓటు వేయనున్నారు.ఈసీ వెల్లడించిన వివరాల ప్రకారం. ఈ విడతలో 1,314 మంది అభ్యర్థులలో 1,192 మంది పురుషులు, 122 మంది మహిళలు ఉన్నారు. మొత్తం 3,75,13,302 మంది ఓటర్లలో 1,98,35,325 మంది పురుషులు, 1,76, 77,219 మంది మహిళలు, 758 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు. వీరి కోసం మొత్తం 45,341 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిలో 36,733 గ్రామీణ ప్రాంతాల్లో, 8,608 పట్టణ ప్రాంతాల్లో ఉన్నాయి. పోలింగ్‌ను పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ సౌకర్యం కల్పించారు. వీటితో పాటు 320 మోడల్ పోలింగ్ కేంద్రాలు, 926 మహిళా నిర్వాహక కేంద్రాలు, 107 దివ్యాంగుల కోసం ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు. సాధారణ నియోజకవర్గాల్లో పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు. నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లోని 6 నియోజకవర్గాల్లో సాయంత్రం 5 గంటలకే ముగియనుంది.

# బిహార్ అసెంబ్లీ పోలింగ్: ఓటేసిన సీఎం నీతీశ్, తేజస్వీ యాదవ్, ప్రముఖ నేతలు

**బిహార్:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్‌లో జేడీయూ అధినేత, సీఎం నీతీశ్ కుమార్, విపక్ష సీఎం అభ్యర్థి, ఆర్‌జేడీ అగ్రనేత తేజస్వీ యాదవ్ సహా పలు పార్టీలకు చెందిన ప్రముఖ నేతలు ఓట్లు వేశారు. తన సొంత జిల్లా బఖ్తియార్‌పుర్‌లోని మంజు సిన్హా ప్రాజెక్ట్ గర్ల్స్ హైస్కూల్‌లో ఉదయం 10:05 గంటలకు ముఖ్యమంత్రి నీతీశ్ ఓటు వేశారు. అనంతరం తన పూర్వీకుల ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అక్కడి నుంచి పట్నాకు తిరిగి వెళ్లారు. ఓటు వేయడం అనేది హక్కు మాత్రమే కాదు, అది ప్రజాస్వామ్యంలోని పౌరుడి బాధ్యత కూడా అని పేర్కొంటూ సీఎం నీతీశ్ ట్వీట్ చేశారు.14న కొత్త ప్రభుత్వం ఏర్పడుతుంది : తేజస్వీపట్నా వెటర్నరీ కళాశాలలోని పోలింగ్ బూత్‌లో విపక్ష సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్, ఆర్‌జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్, లాలూ సతీమణి రబ్రీ దేవి, రోహిణి ఆచార్య, మీసా భారతి, తేజస్వి యాదవ్ సతీమణి రాజశ్రీ ఓట్లు వేశారు. ఈ సందర్భంగా తేజస్వి యాదవ్ మీడియాతో మాట్లాడుతూ, ఈనెల 14న మహా



కూటమి ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. లాలూ ప్రసాద్ కుమార్తె రోహిణి ఆచార్య తన తండ్రి పక్కనే నిలబడి, ఆయన నీడలా వ్యవహరించారు. ఓటింగ్ తర్వాత మీడియాతో మాట్లాడకుండానే లాలూ ప్రసాద్ యాదవ్ వెళ్లిపోయారు. విపక్ష సీఎం అభ్యర్థి తేజస్వి యాదవ్ భార్య రాజశ్రీ యాదవ్ తొలిసారిగా బిహార్‌లో ఓటు వేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో ఏమీ మాట్లాడ లేదు.ఇద్దరు కొడు కులకు నా ఆశీర్వాదాలు ఉంటాయ్: రబ్రీ దేవి"ఇద్దరు కుమారుల(తేజస్వీ, తేజ్ ప్రతాప్)కు నా ఆశీర్వాదాలు ఉంటాయి. తేజ్ ప్రతాప్ యాదవ్ సొంతంగా పోటీ చేస్తున్నాడు. నేను వాళ్లిద్దరి అమ్మను. ఇద్దరికీ మంచే జరగాలని కోరుకుంటాను. నా కొడుకులు ఇద్దరు కూడా విజయం సాధించాలి. మహిళలు సహా ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల నుంచి బయటకు వచ్చి ఓటు వేయాలని నేను కోరుతు న్నాను. ఓటుహక్కును అందరూ సద్వినియోగం చేసుకోవాలి. ఈ సారి మార్పు వస్తుంది. ప్రజలు మార్పు తెస్తారు" అని లాలూ ప్రసాద్ యాదవ్ సతీమణి రబ్రీ దేవి అన్నారు.తల్లిదండ్రుల దీవెనలకు ప్రత్యేక స్థానం ఉంటుంది : తేజ్ ప్రతాప్తల్లి రబ్రీ దేవి వ్యాఖ్యలపై జనశక్తి జనతాదళ్ పార్టీ జాతీయ అధ్యక్షుడు తేజ్ ప్రతాప్ యాదవ్ స్పందించారు. తనకు తల్లిదండ్రుల ఆశీర్వాదాలు సదా ఉంటాయన్నారు. తల్లిదండ్రుల దీవెనలకు ప్రత్యేక స్థానం ఉంటుందన్నారు. ప్రజల దీవెనలకు సైతం ప్రత్యేకమైన స్థానం ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. బిహార్ ప్రజలంతా తప్పకుండా ఓట్లు వేయా లని పిలుపునిచ్చారు. ప్రతీ ఓటూ ముఖ్యమైందే అని తెలిపారు.

# బుల్డోజర్లతో తొక్కిస్తాం ఎన్నికల వేళ బీహార్ ఉపముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు

**బీహార్ :** అసెంబ్లీ ఎన్నికలకు తొలి విడత పోలింగ్ జరుగుతోన్న విషయం తెలిసిందే. ఈ ఎన్నికల వేళ ఆ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి విజయ్ కుమార్ సిన్హాకు చేదు అనుభవం ఎదురైంది. తన సొంత నియోజకవర్గం లఖిసరైలో ఆయన కాన్వాయ్‌పై రాళ్ల దాడి జరిగింది. ఎన్నికల సందర్భంగా పోలింగ్ బూత్‌లను ఉపముఓఖ్యమంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా కొందరు ఆయన కాన్వాయ్‌పై రాళ్లతో దాడి చేశారు. ఈ దాడిపై విజయ్ కుమార్ సిన్హా తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆర్జేడీ నేతలకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. తమ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందని.. అప్పుడు మేము వారి ఛాతీపై బుల్డోజర్ల తో తొక్కిస్తామని హెచ్చరి ంచారు. ఆయన వ్యాఖ్యలు ప్రస్తుతం వివాదాస్పదమవుతున్నాయి. అంతేకాదు తమ ఏజెంట్లను పోలింగ్ బూత్‌ల వద్ద బెదిరిస్తున్నారని, బయటకు తోసేస్తున్నారంటూ ఆయన ఆరోపించారు. ప్రజలను ఓటేయకుండా అడ్డుకుంటున్నారన్నారు.అయితే, పరిస్థితి అదుపులోనే ఉందని, జిల్లాలో ఓటింగ్ ప్రశాంతంగా జరుగుతోందని పోలీసులు తెలిపారు. పోలింగ్ బూత్‌ల వద్ద బీజేపీ ఏజెంట్లను బెదిరించారంటూ వస్తున్న ఆరోపణలను జిల్లా పోలీసు చీఫ్ అజయ్ కుమార్ తోసిపుచ్చారు. అలాంటిది ఏమీ లేదన్నారు. అలా జరిగి ఉంటే ఫిర్యాదు చేస్తే చర్యలు చెప్పారు. జిల్లాలో ఓటింగ్ ప్రశాంతంగా జరుగుతోందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.




# సిద్ధరామయ్య సర్కారుకు ఎదురుదెబ్బ అప్పీల్‌ను తోసిపుచ్చిన హైకోర్టు


**కర్నాటక:** కర్నాటక హైకోర్టులో సిద్ధరామయ్య సర్కారుకు మరో సారి ఎదురుదెబ్బ తగిలింది. ప్రభుత్వ సంస్థల్లో ప్రైవేట్ సంస్థల కార్యాకలాపాలను పరిమితం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులపై గతంలో హైకోర్టు ధార్వాడ్ సింగిల్ జడ్జి బెంచ్ స్టే ఇచ్చింది. సింగిల్ జడ్జి నిర్ణయాన్ని ప్రభుత్వం సవాల్ చేసింది. స్టే విషయంలో అదే బెంచ్‌కు వెళ్లాలని న్యాయమూర్తులు ఎస్‌జీ పండిట్, గీతా కేబీలతో కూడిన డివిజన్ బెంచ్ ప్రభుత్వానికి సూచించింది. అయితే, సిద్ధరామయ్య ప్రభుత్వం ఇటీవల ప్రభుత్వ ప్రాంగణాల్లో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకూడదని. నిర్వహించే ముందు ప్రైవేటు సంస్థలు పరిపాలనా అనుమతి తీసుకోవాలని స్పష్టం చేసింది.నిబంధనలకు విరుద్ధ ంగా ఏదైనా కార్యక్రమం, ఊరేగింపు భారత జాతీయ చట్టం నిబంధనల ప్రకారం చట్టవిరుద్ధమని పేర్కొంది. ఈ ఉత్తర్వులు ఆర్ఎస్ఎస్ లక్ష్యంగా చేసుకున్నట్లుగా ఆరోపణలు వచ్చాయి. ప్రభుత్వం ఉత్తర్వుల్లో ఆర్ఎస్ఎస్ పేరును నేరుగా ప్రస్తావించనప్పటికీ.. ఉత్తర్వుల్లోని నిబంధనలు ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలు,




మార్చ్‌లపై ప్రభావం చూపే ఉద్దేశంతో ఉన్నాయని విమర్శలు వచ్చాయి. ఈ ఉత్తర్వులను పునస్చైతన్య సేవా సమస్త అనే సంస్థ ధార్వాడ్ హైకోర్టు బెంచ్‌లో సవాల్ చేసింది. ఈ పిటిషన్‌ను విచారించిన సింగిల్ బెంచ్ జడ్జి ప్రభుత్వ ఉత్తర్వులపై మధ్యంతర స్టే ఇచ్చింది. అయితే, ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీల్‌పై విచారణ సందర్భంగా.. ప్రజలంతా కలిసి కవాతు చేయాలనుకుంటే.. దాన్ని ఆపొచ్చా? అంటూ బెంచ్ ప్రశ్నించింది. ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై దిసభ్య ధర్మాసనం అప్పీల్ దాఖలు చేసేందుకు సింగిల్ జడ్జి న్యాయమూర్తిని ఆశ్రయించాలని సూచించింది. ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ శశి కిరణ్ శెట్టి వాదనలు వినిపిస్తూ. ఈ ఉత్తర్వు ర్యాలీలు, ఊరేగింపులు వంటి వ్యవస్థీకృత కార్యక్రమా లకు వర్తిస్తుందని, అనధికారిక సమావేశాలకు కాదన్నారు. ప్రభుత్వం ఇప్పటికే నిరసనలను ఫ్రీడమ్ పార్క్‌కు, క్రీడా కార్యక్రమాలను కంఠీరవ స్టేడియానికి పరిమితం చేసిందని పేర్కొన్నారు. పునశ్చేతన సేవా సంస్థ, వీ కేర్ ఫౌం డేషన్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది అశోక్ హర్నహళ్లి వాదనలు వినిపిస్తూ.. క్రికెట్ ఆడే జట్టు సైతం ప్రతిరోజూ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఇరువర్గాల వాదనలు విన్ని సింగిల్ ధర్మాసనం ప్రభుత్వం అప్పీల్‌ను తోసిపుచ్చింది. ఈ అంశంపై మరోసారి ఈ నెల 17న ధార్వాడ్ బెంచ్ విచారణ జరుపనున్నది.

# పాక్, చైనాను వణికించిన భూకంపం అఫ్ఘాన్‌లోనూ ప్రకంపనలు

**పాకిస్థాన్ - చైనా :** దాయాది పాకిస్థాన్ చైనా దేశాలను భూకంపంవణికించింది. గురువారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో పాక్‌లో భూమి కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 4.3గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీవెల్లడించింది. భూమికి 240 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించారు. అయితే, ప్రకంపనలు స్వల్ప స్థాయిలోనే ఉండటంతో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదు. పాక్‌లో ఇటీవలే వరుస భూ ప్రకంపనలు చోటు చేసుకుంటున్న విషయం తెలిసిందే.మరోవైపు చైనాలోనూ భూకంపం సంభవించింది. వాయువ్య చైనాలోని జిన్జియాంగ్‌లో ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 4.7గా నమోదైనట్లు ఎన్‌సీఎస్ తెలిపింది. 220 కి.మీ లోతులో భూకంపం సంభవించినట్లు పేర్కొంది. తాలిబన్ల ఆధీనంలోని అఫ్ఘానిస్థాన్ లో మరోసారి భూకంపం సంభవించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 4.4గా నమోదైంది. భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూప్రకంపనలు నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది.అయితే, ప్రకంపనలు స్వల్ప స్థాయిలోనే ఉండటంతో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు. కాగా, అఫ్ఘాన్‌లో భూకంపం సంభవించడం మూడు రోజుల్లో ఇది రెండోసారి. నవంబర్ 3వ తేదీన 6.3 తీవ్రతతో భారీ భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. ఈ విపత్తులో 20 మందికిపైగా మృతి చెందగా, 300 మందికిపైగా గాయాలపాలయ్యారు. దాన్నుంచి కోలుకోకముందే మరోసారి ప్రకంపనలు రావడంతో అఫ్ఘాన్ ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.



# ముఖ్యమంత్రి మార్పు వార్తలపై మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసిన డీకే శివకుమార్

**కర్నాటక:** కర్నాటకలో గత కొద్దికాలంగా ముఖ్యమంత్రి మార్పుపై పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్నది. త్వరలోనే డీకే శివకుమార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తారని పెద్ద ఎత్తున వార్తలు వచ్చాయి. నవంబర్‌లో విప్లవం పేరుతో వస్తున్న ఊహాగానాలను కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తోసిపుచ్చారు. నవంబర్, డిసెంబర్‌లో విప్లవం ఉండదని.. 2028లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పుడు మాత్రమే జరుగుతుందన్నారు. తాను పార్టీకి క్రమశిక్షణ కలిగిన సైనికుడినని.. సీఎం సిద్ధరామయ్యతో కలిసి పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉంటానన్నారు. ఇటీవల సీఎం మార్పు జరిగే అవకాశం ఉందని.. దీన్ని కొందరు నవంబర్ విప్లవం అంటూ వ్యాఖ్యానించారు. దీనిపై శివకుమార్ స్పందిస్తూ.. తాను ఎవరినీ కలవబోవడం లేదని.. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై ఎలాంటి చర్చ జరుగలేదన్నారు.



ఇది ముఖ్యమంత్రి హక్కని.. పార్టీ ఏది నిర్ణయించినా అదే జరుగుతుందన్నారు.పార్టీ ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటారని చెబితే.. ఆయన అలాగే ఉంటారని.. ఆయన పదేళ్లు, పదిహేనేళ్లు ఉండాలనుకుంటే అన్ని సంవత్సరాలు కొనసాగుతారన్నారు. మీడియాలో వస్తున్న ఊహాగానాలను ఆయన తోసిపుచ్చారు. నవంబర్, డిసెంబర్, జనవరిలో విప్లవం రాదని.. 2028లో కాంగ్రెస్ తిరిగి వచ్చినప్పుడు ఆ విప్లవం జరుగుతుందన్నారు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై ప్రశ్నించగా.. ఢిల్లీ హైకమాండ్ దీనిపై నిర్ణయం తీసుకుంటుందని శివకుమార్ వ్యాఖ్యనించారు. ఇదిలా ఉండగా.. ఇటీవల సిద్ధరామయ్య ఇటీవల తన ఐదేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేస్తానని, అయితే తుది నిర్ణయం పార్టీదేనని స్పష్టం చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత.. సీఎం పదవి కోసం సిద్ధరామయ్య, డీకే శివకుమార్ పోటీపడ్డ విషయం తెలిసిందే. సిద్ధరామయ్య, డీకే శివకుమార్ చెరో రెండున్నరేళ్లు సీఎంగా కొనసాగే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి.


# చర్చలు ఫలించకపోతే యుద్ధమే

**పాకిస్థాన్** :ఉద్రిక్తతలను పరిష్కరించుకునేందుకు గురువారం పాకిస్థాన్-అఫ్గానిస్థాన్ దేశాల మధ్య కీలకమైన శాంతి చర్చలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో చర్చల ప్రారంభానికి ముందే పాకిస్థాన్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. నేటి చర్చలు ఫలించకపోతే తాలిబన్ల () తో యుద్ధానికి వెళ్లాల్సి ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు.శాంతిచర్చలు విఫలమైతే ఇరుదేశాల మధ్య పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారుతాయన్నారు. 'మా వద్ద చాలా ఆప్షన్లు ఉన్నాయి. శత్రువులు మమ్మల్ని ఎలా టార్గెట్ చేస్తారన్న దాన్ని బట్టి మా ప్రతిస్పందన కూడా తీవ్రస్థాయిలో ఉంటుంది. ఫలించకపోతే యుద్ధం జరిగి తీరుతుంది' అని ఖవాజా వ్యాఖ్యానించారు. మిలిటెంట్లకు కాబూల్ ఆశ్రయం కల్పిస్తోందని, సీమాంతర దాడులను ప్రోత్సహిస్తోందని పాక్ మంత్రి దుయ్యబట్టారు.అయితే ఖవాజా వ్యాఖ్యలను అఫ్గాన్ తీవ్రంగా ఖండించింది. సామాన్యులను లక్ష్యంగా చేసుకుని పాకిస్థాన్ డ్రోన్ దాడులకు పాల్పడుతోందని మండిపడింది. కాగా టర్కీలోని ఇస్తాంబుల్ వేదికగా అఫ్గాన్-పాక్ మధ్య నేడు మూడోవిడత శాంతి చర్చలు జరగనున్నాయి.




# న్యూయార్కర్స్ అంతా ఫ్లోరిడాకు పారిపోవాల్సిందే

భారత సంతతికి చెందిన 34 ఏళ్ల జోహ్రాన్ మమ్దానీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ను సవాల్ చేసి మరీ న్యూయార్క్ మేయర్ గా విజయం సాధించారు. దీనిపై తాజాగా ట్రంప్ స్పందించారు. విజయం అనంతరం మమ్దానీ చేసిన ప్రసంగం ఆవేశపూరితంగా ఉందని, ఈ కొత్త మేయర్ కమ్యూనిస్ట్ భావజాలం కలిగిన వ్యక్తి అని విమర్శించారు.న్యూయార్క్ నగరం కమ్యూనిస్ట్ క్యూబా, సోషలిస్ట్ వెనెజువెలా వలే మారుతుందని ట్రంప్ ఆందోళన వ్యక్తంచేశారు. శాంతిచర్చలు విఫలమైతే ఇరుదేశాల మధ్య పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారుతాయన్నారు. 'మా వద్ద చాలా ఆప్షన్లు ఉన్నాయి.



శత్రువులు మమ్మల్ని ఎలా టార్గెట్ చేస్తారన్న దాన్ని బట్టి మా ప్రతిస్పందన కూడా తీవ్రస్థాయిలో ఉంటుంది. చర్చలు ఫలించకపోతే యుద్ధం జరిగి తీరుతుంది' అని ఖవాజాఈ నగర ప్రజలు ఫ్లోరిడాకు పారిపోవాల్సి వస్తుందని హెచ్చరించారు. 2024, నవంబర్ 5న ఏర్పడిన తన ప్రభుత్వం పునరుద్ధరించిందని చెప్పారు. ఇప్పుడు న్యూయార్క్‌లో ఆ సార్వభౌమత్వాన్ని కొద్దిమేర కోల్పోయామని అన్నారు. అయితే తాము దానిని జాగ్రత్తగా చూసుకుంటామని చెప్పారు. ఫ్లోరిడా రాష్ట్రంలోని మయామి నగరంలో నిర్వహించిన అమెరికా బిజినెస్ ఫోరంలో ట్రంప్ మాట్లాడారు.

# అమెరికాలో ట్రంప్ వ్యతిరేక పవనాలు !




ట్రంప్ అధ్యక్షుడు అయ్యాక ఏడాదిలోనే వపరీతమైన వ్యతిరేకతను మూటగట్టుకున్నారు. తమ దేశంలోనే గాకుండా ప్రపంచం యావత్తు ఇప్పుడు ట్రంప్ తీరుపై మండిపడుతోంది. పెద్దన్న పాత్రలో ప్రపంచానికి మేలు చేయడం, దేశీయంగా ఆదరణ పొందడంలో ట్రంప్ విఫలమ్యారు. అంతేకాదు ప్రతి ఒక్కరూ ట్రంప్ దిగిపోవాలనే కోరుకుంటున్నారు. ముఖ్యంగా స్థానికంగా అమెరికా ప్రజలు కూడా ట్రంప్ తీరుపై ఆగ్రహంతో రగిలిపోతున్నారు. అందుకు తాజాగా జరిగిన ఎన్నికల ఫలితాలే నిదర్శనం. ప్రపంచాన్ని పలు రకాలుగా బెదిరిస్తూ, వీరంగాలు వేస్తున్న డోనాల్డ్ ట్రంప్‌కు జోహ్రాన్ మమ్దానీ విజయం నైతికంగా పెద్ద ఎదురుదెబ్బ. అంతేగాకుండా రాజకీయంగా ఘాటైన హెచ్చరికగా కూడా చూడాలి. జాత్యహంకార హుంకరింపులను, వర్ణ వివక్షలను అధిగమించి ఆసియా, ఆఫ్రికా సంతతికి చెందిన అమెరికా పౌరులు ప్రతిష్మాత్మక స్థానిక ఎన్నికల్లో ఓటర్ల హృదయాలను చూరగొనడం అపూర్వమే గాకుండా, అద్వితీయంగానూ గుర్తించాలి. న్యూయార్క్, వర్జీనియా, న్యూజెర్సీల్లో డెమాక్రట్లు గెలవడం ట్రంప్ చాపకింద నీరు చేరించదనే చెప్పలి. వివిధ కీలక పదవులను గెలుచుకొని వీరుచరిత్రను సృష్టించడం కన్నా ట్రంప్‌కు సవాల్ విసిరారని చెప్పాలి. న్యూయార్క్ మహానగర మేయర్ పదవికి హోరాహోరీగా జరిగిన పోరులో జోహ్రాన్ మమ్దానీ అద్వితీయ విజయం సాధించారు. వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్ పదవికి గజాలా హష్మీ ఎన్నికయ్యారు. సిన్ సినాటీ మేయర్ పదవికి ఆఫ్తాబ్ పురేవాల్ రెండోసారి ఎన్నికై రికార్డు సాధించారు. అందులోనూ దేశ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సవతి తమ్ముడు కోరీ బౌమాన్‌ను ఆయన చిత్తుగా ఓడించడం మరో విశేషం. వీరందరూ డెమొక్రాట్ అభ్యర్థులు కావడం ఇంకో విశేషం. అమెరికా స్థానిక ఎన్నికల్లో డెమాక్రట్ల విజయం ట్రంప్ పాలనాతీరుపై ప్రజల్లో పెల్లుబుకుతున్న ఆగ్రహానికి నిదర్శనగంఆ చూడాలి. ఈ విజయ పరంపరలో న్యూయార్క్ ప్రత్యేకంగా నిలిచింది. ప్రపంచ మహా నగరాల్లో అగ్రస్థానంలో నిలిచే న్యూయార్క్ మేయర్ పదవిని పిన్నవయస్కుడైన ముమ్దానీ చేజిక్కించుకోవడం ఓ చరిత్ర అయితే..అతను ట్రంప్‌కు సవాల్ విసరడం మరో చరిత్రగా గుర్తించాలి. దేశాధ్యక్షుడయిన ట్రంప్ వ్యతిరేక ప్రచారం చేసినా అతడు ధిక్కరించి నిలిచాడు. మాజీ గవర్నర్ ఆండ్రూ కూమో, రిపబ్లికన్ కర్టిస్ స్లీవాలను మట్టి కరిపించారు. బహుళజాతులతో కూడిన సుమారు 90 లక్షల జనాభా, 254 బిలియన్ డాలర్ల భారీ బడ్జెట్‌తో కూడిన న్యూయార్క్ నగర మేయర్ పదవి అమెరికా రాజకీయాల్లో కీలక స్థానం ఆక్రమిస్తుంది. ఆ నగర మేయర్లు దేశ రాజకీయాలను ప్రభావితం చేసే స్థాయిలో ఉంటారు. అలాంటి కీలక పదవిని దక్కించుకునేందుకు మమ్దానీ విలక్షణ పోరాటాన్ని వీరోచితంగా నడిపారు. డెమొక్రాటిక్ సోషలిజం తన సిద్ధాతం అని బాహాటంగా చాటుకున్న మమ్దానీ దేశానికి కుబేరులు అవసరం లేదని ఢంకా బజాయించి మరీ చెప్పడం విశేషం. దాంతో సంపన్నులు వందల వేల కోట్ల డబ్బు గుమ్మరించి అతడిని ఓడించాలని చూశారు. కొందరు కార్పొరేట్లు నామమాత్రంగా మద్దతు తెలిపినా ఎన్నికల నిధులు మాత్రం విదల్చకపోవడం గమనార్హం. పేదల కొద్దిపాటి చందాలతో పోటీచేసి పెద్దలకు చుక్కలు చూపించారు మమ్దానీ. మేక్ అమెరికా గ్రేట్ అగైన్ వంటి జాతీయవాద నినాదాలతో రెండోసారి అధ్యక్ష పదవి చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ న్యూయార్క్‌లో మమ్దానీని ఓడించేందుకు గట్టిగా కృషిచేశారు. వివక్షాపూరిత ప్రచారాన్ని మమ్దానీ ప్రజా సంక్షేమ నినాదాలతో ఢీకొట్టారు. అమెరికా గొప్పదేశం కావాలంటే సామాన్యుల సమస్యలు నెరవేరడం తక్షణ అవసరమని సంక్షేమ హామీలతో సవాల్ విసిరారు. అణ్వస్త్రాల కన్నా ప్రజలకు అన్నవస్త్రాలు ముఖ్యమని చాటిచెప్పారు. కూడూ, గూడూ, గుడ్డ కావాలని దేశ నాయకత్వానికి గడ్డిపెట్టారు. శుష్క జాతీయవాద నినాదాలను ప్రజావాణితో ఎదుర్కొన్నారు. సంపన్న అమెరికాకు మరోసారి పేదల బాగోగులను గుర్తుచేసి గుణపాఠం చెప్పారు. ట్రంప్ విధానాలకు ఈ విజయ పరంపర చెంపపెట్టు లాంటిది. రిపబ్లికన్ ఉడుం పట్టులో బిగుసుకుపోయిన అమెరికాలో మారుతున్న ఆలోచనా ధోరణికి ఈ విజయాలు అద్దం పట్టాయి. ముఖ్యంగా అధ్యక్షుడు ట్రంప్ అనుసరిస్తున్న వలస వ్యతిరేక విధానాలపై నిరసనగా కూడా ఈ విజయాలను చూడాల్సి ఉంటుంది. ట్రంప్ రెండోసారి అధజకారం చేపట్టాక జరిగిన ఈ అతిపెద్ద ఎన్నికల ఫలితాలు డెమెక్రాట్లకు మంచి ఉత్సాహాన్ని ఇచ్చాయి. న్యూయార్క్‌ను మమ్దానీ గెలుచుకోవడంతో పాటు, న్యూజెర్సీ, వర్జీనియా గవర్నర్లుగా డెమోక్రటిక్ పార్టీకి చెందినవారే గెలవడం విశేషం. ట్రంప్ పార్టీ, ఆయన బృందం, మతవాదులూ మితవాదులు కలసికట్టుగా ముస్లిం వ్యతిరేకతను ఎంతగా రేపినప్పటికీ మమ్దానీ, హష్మీల విజయం ఆపలేకపోయారు. డెమోక్రాటిక్ పార్టీ తరఫున నగర మేయర్ అభ్యర్థిత్వానికి పోటీపడిన పదకొండుమందిని వెనక్కునెట్టి మమ్దానీ ఎన్నికకావడం మిగతా ప్రపంచాన్ని ఆకర్షించింది, ట్రంప్‌ను భయపెట్టింది. అతని విజయం ఖాయమని అర్థం అవుతున్నకొద్దీ ట్రంప్ దాడిహెచ్చింది, దూకుడు పెరిగింది. ఓటర్లకు మమ్దానీ మత, సైద్ధాంతిక మూలాలను ట్రంప్ పదేపదే గుర్తుచేస్తూ, ఈ కమ్యూనిస్టు ఏలుబడిలో నగరం నాశనమైపోతుందని హెచ్చరించారు. వెయ్యేళ్ళ విఫలకమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ఆచరణలోకితెచ్చి ఆర్థికంగా, సామాజికంగా నగరాన్ని భ్రష్టు పట్టిస్తాడన్నారు. మమ్దానీని ఎన్నుకుంటే నిధులివ్వకుండా నగరాన్ని నిలువునా మాడ్చేస్తానని కూడా పౌరులను ట్రంప్ బెదిరించారు. మమ్దానీ కనుక గెలిస్తే తమ పెట్టుబడిదారీ సమాజం మీద ఆ ప్రభావం అధికంగా ఉంటుందని ట్రంప్ భయం. పునాదిలోనే దానిని చిదిమేయడానికి తన పార్టీని ఈ ఎన్నికల్లో పోటీచేయనివ్వకుండా, డెమోక్రాటిక్ పార్టీ తిరుగుబాటు అభ్యర్థిగా బరిలో నిలిచిన ఆండ్రూ కుమోకు మద్దతు ప్రకటించారు. డెమోక్రాటిక్ పార్టీ భవిష్యత్తును నిర్ణయించేది దాని నాయకత్వం కాదు, కార్మికవర్గమేనని బెర్నీశాండర్స్ మరోమారు గుర్తుచేస్తున్నారు. తన విజయాన్ని కారు చీకటిలో కాంతిరేఖగా మమ్దానీ అభివర్ణించడం సముచితం. రెండుపార్టీల మధ్యా పెద్ద తేడాలేకుండా ఘనీభవించిపోయిన అమెరికాలో సామాన్యుల సంక్షేమానికీ, శ్రేయస్సుకూ హామీపడుతున్న ఎజెండాతో కొత్త రాజకీయానికి మమ్దానీ తెరదీశారని చెప్పవచ్చు. వలసదారులను తరిమేస్తున్న రాజ్యంలో ఓ వలసదారుల సంతానం విజయం

# 38వరోజుకు చేరుకున్న అమెరికా షట్‌డౌన్

**• సంక్షోభంలో లక్షలాది అమెరికలన్ జీవితాలు**

**• 40 విమానాశ్రయాల్లో 10 శాతం విమానాల రద్దు**




**వాషింగ్టన్,నవంబర్6:** అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ నేటితో 38వ రోజుకు చేరుకుంది. దేశ చరిత్రలోనే అత్యధిక కాలం కొనసాగుతున్న షట్‌డౌన్‌గా ఇది చరిత్ర సృష్టించింది. ఈ షట్‌డౌన్‌తో లక్షలాది మంది అమెరికన్ల జీవితాలు సంక్షోభంలో చిక్కుకున్నాయి. ఈ షట్‌డౌన్ దేశంలోని పలు విమానాశ్రయాలపై తీవ్ర ప్రభావం పడిన విషయం తెలిసిందే. షట్‌డౌన్ సమయంలో ఎలాంటి జీతం లేకుండా పనిచేస్తున్న ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లు, టీఎస్ఏ సిబ్బంది అనారోగ్య కారణాలతో విధులకు గైర్హాజర్ కావడంతో దేశవ్యాప్తంగా పలు విమానాశ్రయాలలో విమానాల రాకపోకలు ఆలస్యంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. విమాన సేవల్లో కోత విధించేందుకు సిద్ధమైంది. రద్దీ అత్యధికంగా ఉన్న 40 విమానాశ్రయాల్లో 10 శాతం విమానాలను రద్దు చేయనుంది. ఈ మేరకు ఆ దేశ రవాణా శాఖ మంత్రి సీన్ డఫీ ప్రకటించారు. ఈ మార్పులు శుక్రవారం నుంచి అమల్లోకి రానున్నట్లు తెలిపారు. పరిమిత సంఖ్యలో ఉన్న ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్‌పై ఒత్తిడి తగ్గించడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. పరిస్థితి మరింత దిగజారితే అదనపు ఆంక్షలు ఉంటాయని మంత్రి వెల్లడించారు. సేనేట్‌లో రిపబ్లికన్లు ప్రవేశపెట్టిన ఫెడరల్ నిధులకు చెందిన బిల్లుకు ఆమోదం దక్కక పోవడంతో అక్టోబర్ 1న అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ షట్‌డౌన్ నేటితో 38వ రోజుకు చేరుకుంది. దేశ చరిత్రలోనే అత్యధిక కాలం కొనసాగుతున్న షట్‌డౌన్‌గా ఇది చరిత్ర సృష్టించింది. ఈ షట్‌డౌన్‌తో లక్షలాది మంది అమెరికన్ల జీవితాలు సంక్షోభంలో చిక్కుకున్నాయి. ఆహార సహాయంతోపాటు సామాన్య ప్రజల నిత్య జీవితంలోని కీలక అంశాలకు సంబంధించిన కార్యక్రమాలకు ప్రభుత్వ నిధులు కోతపడగా విమాన ప్రయాణాలలో ఆలస్యాలు, జీతం లేకుండా వేలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తుండడంతో ప్రజల జీవితాలపై ఈ షట్‌డౌన్ తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోంది. ఇప్పటికీ ఇది ముగిసే అవకాశాలు కనిపించడం లేదు. ఈ షట్‌డౌన్ కారణంగా అగ్రరాజ్యంలో ఆర్థిక సంక్షోభం తలెత్తింది. అక్టోబర్ 1 నుంచి ఇప్పటి వరకూ దాదాపు 7 బిలియన్ డాలర్లకుపైనే అంటే రూ. 62,195 కోట్లు నష్టం వాటిల్లింది. షట్‌డౌన్ ఎత్తివేసి పూర్వ పరిస్థితులు ఏర్పడినా అది తిరిగి పొందలేని నష్టమని నిష్పక్షపాతంగా పనిచేసే కాంగ్రెస్ బ్జడెట్ ఆఫీస్ కొత్త నివేదిక తెలిపింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే కాలానికి మరింత నష్టం ఏర్పడుతుందని పేర్కొంది. ఆహార సహాయంతోపాటు సామాన్య ప్రజల నిత్య జీవితంలోని కీలక అంశాలకు సంబంధించిన కార్యక్రమాలకు ప్రభుత్వ నిధులు కోతపడగా విమాన ప్రయాణాలలో ఆలస్యాలు, జీతం లేకుండా వేలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తుండడంతో ప్రజల జీవితాలపై ఈ షట్‌డౌన్ తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోంది. ఇప్పటికీ ఇది ముగిసే అవకాశాలు కనిపించడం లేదు. సెప్టెంబర్ 30 తర్వాత ప్రభుత్వ బడ్జెట్‌కు అమెరికన్ పార్లమెంట్ ఆమోదం తెలియచేయకపోవడంతో ప్రభుత్వ వ్యవస్థలన్నీ స్తంభించిపోయాయి. సంక్షేమ కార్యక్రమాలకు తీవ్ర నిధుల కొరత ఏర్పడింది.

# అఫ్ఘాన్‌తో చర్చలకు ముందే పాక్ బెదిరింపులు

**• చర్చలు ఫలించకుంటే యుద్ధం తప్పదన్న ఖవాజా ఆసిఫ్**



**ఇస్లామాబాద్,నవంబర్6:** ఉద్రిక్తతలను పరిష్కరించుకునేందుకు గురువారం పాకిస్థాన్- అఫ్గానిస్థాన్ దేశాల మధ్య కీలకమైన శాంతి చర్చలు ప్రారంభం కానున్ననేపథ్యంలో చర్చల ప్రారంభానికి ముందే పాకిస్థాన్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. నేటి చర్చలు ఫలించకపోతే తాలిబన్ల తో యుద్ధానికి వెళ్లాల్సి ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు. శాంతిచర్చలు విఫలమైతే ఇరుదేశాల మధ్య పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారుతాయన్నారు. 'మా వద్ద చాలా ఆప్షన్లు ఉన్నాయి. శత్రువులు మమ్మల్ని ఎలా టా÷-గ్గ÷ట్ చేస్తారన్న దాన్ని బట్టి మా ప్రతిస్పందన కూడా తీవ్రస్థాయిలో ఉంటుంది. చర్చలు ఫలించకపోతే యుద్ధం జరిగి తీరుతుంది' అని ఖవాజా వ్యాఖ్యానించారు. మిలిటెంట్లకు కాబూల్ ఆశ్రయం కల్పిస్తోందని, సీమాంతర దాడులను ప్రోత్సహిస్తోందని పాక్ మంత్రి దుయ్యబట్టారు. అయితే ఖవాజా వ్యాఖ్యలను అఫ్గాన్ తీవ్రంగా ఖండించింది. సామాన్యులను లక్ష్యంగా చేసుకుని పాకిస్థాన్ డ్రోన్ దాడులకు పాల్పడుతోందని మండిపడింది. కాగా టర్కీలోని ఇస్తాంబుల్ వేదికగా అఫ్గాన్-పాక్ మధ్య మూడోవిడత శాంతి చర్చలు జరగనున్నాయి. దీనికి ఖతార్, టర్కీ మధ్యవర్తిత్వం వహిస్తున్నాయి. అంతకుముందు దోహా, ఇస్తాంబుల్‌లో రెండు విడతల్లో జరిగిన శాంతి చర్చల్లో ఎలాంటి ఒప్పందాలు జరగలేదు. అఎ÷-గాన్ భూభాగాన్ని ఉపయోగించుకుంటున్న తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులు.. పాక్ ఖైబర్ పఖ్తుంఖ్వాలోని ఓరక్‌జాయ్ జిల్లాలో ఇటీవల దాడులు చేశారు. ఈ దాడుల్లో లెఫ్టినెంట్ కల్నల్, మేజర్ సహా 11 మంది సైనికులు మరణించారు. ఈ నేపథ్యంలోనే అఫ్గాన్ రాజధాని కాబుల్‌లో పేలుళ్లు చోటుచేసుకున్నాయి. ఈ పేలుళ్లకు పాకిస్థాన్ కారణమని తాలిబన్ ప్రభుత్వం ఆరోపించింది. ఈ క్రమంలోనే తాలిబన్ సైన్యం పాకిస్థాన్‌పై దాడులకు దిగింది. దాంతో పాకిస్థాన్ ఎదురుదాడులు జరిపింది. ఈ ఘర్షణల్లో ఇరువైపులా భారీ ప్రాణనష్టం జరిగింది.



# నాకే ఈ పరిస్థితి ఎదురయితే..

**• సామాన్యుల గతేం కాను: మెక్సికో అధ్యక్షురాలు**

**న్యూఢిల్లీ,నవంబర్6:** మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా సీన్‌బామ్ నడిరోడ్డుపై లైంగిక వేధింపులకు గురైన విషయం తెలిసిందే. మిచౌకాన్‌లో ప్రజలతో మాట్లాడుతుండగా.. వెనుక నుంచి వచ్చిన ఓ వ్యక్తి బహిరంగంగా తాకుతూ ఆమెను ముద్దుపెట్టుకోవడానికి ప్రయత్నించాడు. దేశ అధ్యక్షురాలు నడిరోడ్డుపై లైంగిక వేధింపులు ఎదుర్కోవడం కలకలం సృష్టించింది. ఈ ఘటనపై క్లాడియా తాజాగా స్పందించారు. ఈ మేరకు తనపై అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు పెట్టారు. ఈ ఘటన మెక్సికోలో మహిళలు ఎదుర్కొంటున్న వేధింపులను ప్రతిబింబిస్తోందని వ్యాఖ్యానించారు. 'పురుషాధిక్యత, లైంగిక వేధింపులతో దేశంలోని మహిళలు ఇప్పటికీ ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈరోజు దేశ అధ్యక్షురాలైన నాకే ఇలా జరిగితే.. మన దేశంలోని యువతుల పరిస్థితి ఏంటి మహిళలవ్యక్తిత్వాన్ని దుర్వినియోగం చేసేహక్కు ఏ వ్యక్తికీ లేదు' అని క్లాడియా పేర్కొన్నారు.

# మమ్దానీ విజయం జీర్ణించుకోలేక పోతున్న ట్రంప్

**• ప్రజలు ఫ్లోరిడాకు పారిపోవాల్సి వస్తుందని హెచ్చరిక**



**న్యూయార్క్,నవంబర్6:** న్యూయార్క్ మేయర్‌గా మమ్దానీ విజయం సాధించడాన్ని అధ్యక్షుడు ట్రంప్ జీర్ణించుకోలేక పోతున్నారు. ఎందుకంటే మమ్దానీ ఓటమికి శయశక్తుల కృషి చేశారు. న్యూయార్క్ నగరం కమ్యూనిస్ట్ క్యూబా, సోషలిస్ట్ వెనెజువెలా వలే మారుతుందని ట్రంప్ ఆందోళన వ్యక్తంచేశారు. 34 ఏళ్ల జోహ్రాన్ మమ్దానీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ను సవాల్ చేసి మరీ విజయం సాధించాడు. విజయం అనంతరం మమ్దానీ చేసిన ప్రసంగం ఆవేశపూరితంగా ఉందని, ఈ కొత్త మేయర్ కమ్యూనిస్ట్ భావజాలం కలిగిన వ్యక్తి అని విమర్శించారు. ఈ నగర ప్రజలు ఫ్లోరిడాకు పారిపోవాల్సి వస్తుందని హెచ్చరించారు. 2024, నవంబర్ 5న ఏర్పడిన తన ప్రభుత్వం పునరుద్ధరించిందని చెప్పారు. ఇప్పుడు న్యూయార్క్‌లో ఆ సార్వభౌమత్వాన్ని కొద్దిమేర కోల్పోయామని అన్నారు. అయితే తాము దానిని జాగ్రత్తగా చూసుకుంటామని చెప్పారు. ఫ్లోరిడా రాష్ట్రంలోని మయామి నగరంలో నిర్వహించిన అమెరికా బిజినెస్ ఫోరంలో ట్రంప్ మాట్లాడారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను సవాలు చేసి మరీ 34 ఏళ్ల భారత సంతతి యువకుడు జోహ్రాన్ మమ్దానీ న్యూయార్క్ మేయర్‌గా విజయం సాధించారు. దీనిపై ట్రంప్ స్పందించారు. విజయం అనంతరం మమ్దానీ ఇచ్చిన ప్రసంగం ఆవేశపూరితంగా ఉందని వ్యాఖ్యానించారు. నవంబర్ 5, 2024న ఏర్పడిన ప్రభుత్వం సార్వభౌమత్వాన్ని పునరుద్ధరించిందని ట్రంప్ చెప్పుకొచ్చారు. అయితే ముందురోజు రాత్రి న్యూయార్క్‌లో ఆ సార్వభౌమత్వాన్ని కొద్దిమేర కోల్పోయాం. అయితే మేం దానిని జాగ్రత్తగా చూసుకుంటాం అని ఫ్లోరిడా రాష్ట్రంలోని మయామి నగరంలో అమెరికా బిజినెస్ ఫోరంలో ట్రంప్ మాట్లాడారు. ఇదిలాఉంటే.. మమ్దానీ విజయంలో అత్యంత కీలకమైన హామీ ఉచిత సిటీబస్సు ప్రయాణాలు. దీంతోపాటు నగరంలో అద్దెలను స్థిరీకరిస్తానని, యూనివర్సల్ చైల్డ్ స్కీమ్ అమలు, 2030 నాటికి కనీస వేతనాల పెంపు, కార్పొరేట్లు, సంపన్నులపై పన్ను పెంచి చిరుజీవుల జీవన వ్యయాలను తగ్గిస్తానని ప్రచారంలో పేర్కొని ఓటర్లను ఆకర్షించిన సంగతి తెలిసిందే. డెమోక్రాట్లు అమెరికాకు ఏం చేయాలని అనుకుంటున్నారో మీరు చూడాలనుకుంటే.. న్యూయార్క్ ఎన్నికల ఫలితాన్ని గమనించండి. అక్కడ ఆ పార్టీ కమ్యూనిస్ట్‌ను మేయర్‌గా ఎంచుకుంది. ఇక్కడి కమ్యూనిజం ప్రభావంతో పారిపోయే వారికి మయామి ఒక ఆశ్రయ స్థానంగా మారనుందని వ్యాఖ్యలు చేశారు. కాగా.. అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత జరిగిన తొలి ఎన్నికల్లోనే ట్రంప్‌నకు ప్రతికూల ఫలితాలు వచ్చాయి. ఆయన పార్టీకి చెందిన అభ్యర్థులను పలు రాష్ట్రాల ప్రజలు తిరస్కరించారు.

# ఆసీస్‌ను చిత్తు చేసిన టీమిండియా



**నాలుగో టీ20లో సూపర్ విక్టరీ**

**48 పరుగుల తేడాతో విజయం**

**అద్భుతంగా రాణించిన భారత బౌలర్లు**

**5 మ్యాచ్‌ల సిరీస్‌లో 2-1తో భారత్ ఆధిక్యం**

**మూడు వికెట్లతో రాణించిన వాషింగ్టన్ సుందర్**

క్వీన్స్‌ల్యాండ్‌లోని కరారా ఓవల్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో భారత్ 48 పరుగుల తేడాతో విజయం సాధించింది. తద్వారా ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో 2-1 ఆధిక్యంలోకి దూసుకుపోయింది. 168 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా 18.2 ఓవర్లలో 119 పరుగులకు ఆలౌటైంది. ఆసీస్ బ్యాటర్లలో మిచెల్ మార్ష్ (30-24 బంతుల్లో 4 ఫోర్లు), మాథ్యూ షార్ట్ (25-9 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లు) లు రాణించారు. జోష్ ఇంగ్లిష్ (12), టిమ్ డేవిడ్ (14), జోష్ ఫిలిప్ (10), గ్లెన్ మాక్స్‌వెల్ (2)లు విఫలం అయ్యారు. భారత బౌలర్లలో వాషింగ్టన్ సుందర్ మూడు వికెట్లు పడగొట్టాడు. అక్షర్ పటేల్, శివమ్ దూబెలు చెరో రెండు వికెట్లు తీశారు. వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా లు తలా ఓ వికెట్ పడగొట్టారు. అంతక ముందు ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. భారత బ్యాటర్లలో శుభ్‌మన్ గిల్ (46-39 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) కొంచెంలో హాఫ్ సెంచరీని చేజార్చుకున్నాడు. అభిషేక్ శర్మ (28-21 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), శివమ్ దూబె (22-18 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్), సూర్యకుమార్ యాదవ్ (20-10 బంతుల్లో 2 సిక్సర్లు) పర్వాలేదనిపించారు. ఇక చివరిలో అక్షర్ పటేల్ (21 నాటౌట్‌బీ 11 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) ధాటిగా ఆడాడు. జితేశ్ శర్మ (3), తిలక్ వర్మ (5)లు విఫలం అయ్యారు. ఆసీస్ బౌలర్లలో ఆడమ్ జంపా, నాథన్ ఎల్లిస్‌లు చెరో మూడు వికెట్లు తీశారు. జేవియర్ బార్ట్‌లెట్, మార్కస్ స్టోయినిస్ తలా ఓ వికెట్ సాధించారు. భారత బ్యాటర్లు తడబడ్డారు. వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్(39 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 46) జిడ్డు బ్యాటింగ్‌తో విసిగి ంచడంతో టీమిండియా 168 పరుగుల సాధారణ లక్ష్యం నమోదు చేసింది. నాథన్ ఎల్లిస్(3/21), ఆడమ్ జంపా(3/45) మూడేసి వికెట్లతో భారత పతనాన్ని శాసించారు. దాంతో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 167 పరుగులే చేసింది. అభిషేక్ శర్మ(21 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 28), శివమ్ దూబే(18 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 23), సూర్యకుమార్ యాదవ్(10 బంతుల్లో 2 సిక్స్‌లతో 20) దూకుడుగా ఆడే క్రమంలో వికెట్లు పారేసుకున్నారు. చివర్లో అక్షర్ పటేల్(11 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 21 నాటౌట్) మెరుపులు మెరిపించడంతో భారత్ 160 పరుగుల మార్క్ ధాటింది. ఆస్ట్రేలియా బౌలర్లలో నాథన్ ఎల్లిస్, ఆడమ్ జంపా మూడేసి వికెట్లు తీయగా.. గ్జేవియర్ బార్ట్‌లెట్, మార్కస్ స్టోయినిస్ చెరో



వికెట్ పడగొట్టారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టుకు మెరుగైన ఆరంభమే దక్కింది. కానీ తొలి ఓవర్‌లోనే అభిషేక్ శర్మ ఇచ్చిన సునాయస క్యాచ్‌ను గ్జేవియర్ బార్ట్‌లెట్ నేలపాలు చేశాడు. ఈ అవకాశంతో అతను దూకుడుగా ఆడే ప్రయత్నం చేశాడు. కానీ ఆసీస్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో అభిషేక్ తనదైన శైలిలో పరుగులు రాబట్టలేకపోయాడు. మరోవైపు పేలవ ఫామ్ ఒత్తిడితో శుభ్‌మన్ గిల్ ఆచితూచి ఆడాడు. దాంతో పవర్ ప్లేలో భారత్ 49 పరుగులే చేసింది. ఆడమ్ జంపా బౌలింగ్‌లో భారీ సిక్సర్ బాదిన అభిషేక్ శర్మ అదే ఓవర్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. దాంతో తొలి వికెట్‌కు నమోదైన 56 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. బ్యాటింగ్ అవకాశం ఇవ్వాలని శివమ్ దూబేను ఫస్ట్ డౌన్‌లో పంపించగా అతను జాగ్రత్తగా ఆడాడు. క్రీజులో సెట్ అయిన శుభ్‌మన్ గిల్ కూడా ఆచితూచి ఆడటంతో పరుగుల వేగం తగ్గింది. దాంతో ఒత్తిడికి గురైన శివమ్ దూబే ఎదురు దాడికి దిగాడు. ఆడమ్ జంపా బౌలింగ్‌లో భారీ సిక్సర్ బాది జోరు కనబర్చినప్పటికీ.. అతన్ని నాథన్ ఎల్లిస్ క్లీన్ బౌల్డ్ చేశాడు. కెప్టెన్ సూర్య వచ్చిరావడంతో జంపా బౌలిం గ్‌లో వరుసగా రెండు భారీ సిక్స్‌లు బాదాడు. అప్పటి వరకు నిదా నంగా ఆడిన శుభ్‌మన్ గిల్ కూడా భారీ సిక్సర్ బాది హాఫ్ సెంచరీకి చేరువయ్యాడు. కానీ నాథన్ ఎల్లిస్ క్లీన్ బౌల్డ్ చేశాడు. 39 బంతులాడిన గిల్.. 46 పరుగులే చేశాడు. అతని స్లో బ్యాటి ంగ్ ఇతర బ్యాటర్లపై ప్రభావం చూపింది. తిలక్ వర్మ (5), జితేశ్ శర్మ(6) అంచనాలు అందుకోకపోగా.. వాషింగ్టన్ సుందర్(12), అర్ష్‌దీప్ సింగ్(0) తీవ్రంగా నిరాశపర్చారు. వరుణ్ చక్రవర్తీ సాయంతో అక్షర్ పటేల్(21 నాటౌట్) దూకుడుగా ఆడి పోరాడే లక్ష్యాన్ని అందించాడు.

# ధోనికి ఇప్పుడే రిటైర్‌మెంట్ అయ్యే ఉద్దేశం లేదు

**• సీఎస్‌కే సీఈఓ కాశి విశ్వనాథన్ వెల్లడి**



ఎంఎస్ ధోనీ ఫ్యాన్స్‌కు అదిరిపోయే గుడ్‌న్యూస్ ఇది. వచ్చే ఏడాది ఐపీఎల్‌లో ఆడతాడా.. లేదా.. అని ఫ్యాన్స్ టెన్షన్ పడుతున్న నేపథ్యంలో సీఎస్‌కే సీఈఓ కాశి విశ్వనాథన్ సూపర్ న్యూస్ చెప్పారు. ధోనికి ఇప్పుడే రిటైర్‌మెంట్ అయ్యే ఉద్దేశం లేదని క్లారిటీ ఇచ్చేశారు. ఈ విషయం గురించి తాను కూడా ధోనీతో మాట్లాడతానని తెలిపారు. ఈ సీజన్‌లో రుతురాజ్ గైక్వాడ్ గాయంతో తప్పుకోగా.. ఎంఎస్ ధోనీ మరోసారి నాయకత్వ బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. అయితే ఐపీఎల్ చరిత్రలో తొలిసారి చెన్నై సూపర్ కింగ్స్ లీగ్ దశలో చివరి స్థానంలో నిలిచింది. దీంతో ధోని ఐపీఎల్‌కు గుడ్ బై చెబుతాడేమో అని ఫ్యాన్స్ కంగారు పడుతున్న వేళ రిటైర్‌మెంట్‌పై క్లారిటీ రావడం శుభపరిణామం. ధోని కెప్టెన్సీలో చెన్నై సూపర్ కింగ్స్ 2010, 2011, 2018, 2021, 2023 సీజన్స్‌లో విజేతగా నిలిచింది. అత్యధిక టైటిల్స్ నెగ్గిన కెప్టెన్‌గా రోహిత్ శర్మతో ధోనీ సమంగా ఉన్నాడు. రిటైర్‌మెంట్‌పై కూడా ఇటీవల ధోని ఇటీవల స్పందించాడు. ఐపీఎల్‌కు ఇంకా 4-5 నెలలు సమయం ఉందని.. తాను ఆగిపోయానని చెప్పడం లేదన్నాడు. ఆలోచించడానికి టైమ్ ఉందని.. తరువాత నిర్ణయం తీసుకుంటానని చెప్పాడు. ప్రతి ఏడాది బాడీ ఫిట్‌గా ఉంచేందుకు శాతం ఎక్కువగా కృషి చేయాల్సి ఉంటుందని అన్నాడు. ప్రస్తుతం ఐపీఎల్ ఆడుతున్న వారిలో ధోనీ (44)దే ఎక్కువ వయసు. ఐపీఎల్‌లో 100 మ్యాచ్‌లు గెలిచిన ఏకైక కెప్టెన్‌గా ధోనీ ఉన్నాడు. ధోనీ నాయకత్వంలో చెన్నై చివరిసారిగా 2023లో ఛాంపియన్‌గా నిలిచింది. ధోనీ కెప్టెన్సీలో సీఎస్‌కే 136 మ్యాచ్‌ల్లో విజయం సాధించగా.. 97 మ్యాచ్‌లలో ఓడిపోయింది. ఐపీఎల్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాళ్లలో ధోనీ అగ్రస్థానంలో ఉన్నాడు. ఇప్పటివరకు 278 మ్యాచ్‌లు ఆడాడు. 38.30 సగటుతో 5439 పరుగులు చేశాడు. ఇందులో 24 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 47 స్టంపింగ్‌లు, 154 క్యాచ్‌లు తీసుకున్నాడు.

# సురేశ్ రైనా, శిఖర్ ధావన్ ఆస్తులను అటాచ్ చేసిన ఈడీ

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ కేసు నేపథ్యంలో భారత మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్ ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)అటాచ్ చేసింది. మొత్తం రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. ఇటీవల ఇదే కేసులో రైనా, ధావన్ ఈడీ విచారణకు హాజరయ్యారు. ఈ ఇద్దరు ఆటగాళు '1%ఇదీవ్%' అనే ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించారు. ఈ అక్రమ బెట్టింగ్ యాప్‌లు అనేకమందిని లూటీ చేసినట్లు దర్యాప్తు సంస్థ విచారణలో తేలింది. పెట్టుబడిదారులు మోసం చేసి రూ.కోట్లు పన్నులు ఎగవేసినట్లు వెల్లడైంది. అందుకే గతంలోనే ఈ ఇద్దరికీ ఆడీ సమన్లు జారీ చేసి, విచారించింది. తాజాగా ఈ ఇద్దరికి చెందిన రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను



అటాచ్ చేసింది. అక్రమ బెట్టింగ్ యాప్ 1%ఇదీవ్%కు ధావన్ ప్రమోషన్స్ చేస్తూనే భాగస్వామిగా ఉన్నాడని ఈడీ అనుమానిస్తోంది. ఈ బెట్టింగ్ యాప్‌తో ధావన్‌కు ఏం సంబంధం అనే కోణంలో విచారణ చేపట్టింది. ఇందులో భాగంగానే గత సెప్టెంబర్‌లో ఈడీ విచారించి, వాంగ్మూలాన్ని రికార్డ్ చేసింది. అటు బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేశాడన్న అభియోగాలపై రైనాను కూడా ఇప్పటికే 8 గంటలకు పైగా విచారించింది. అతడికి కూడా బెట్టింగ్ యాప్స్‌లో షేర్ ఉందా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. గత 18ఏళ్లుగా ఈ కంపెనీ బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. వివిధ స్పోర్ట్స్ ఈవెంట్లపై బెట్టింగ్ వేస్తే భారీ మొత్తం గెలుచుకోవచ్చని ఆశ చూపిస్తోంది. ఈ ఆటగాళ్ల నుంచి యాప్‌కు సంబంధించిన లావాదేవీలు, ఆర్థిక కార్యకలాపాల గురించి ఈడీ సమాచారాన్ని సేకరించింది. ప్రస్తుతానికైతే ఈ ఇద్దరూ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అయితే 70 భాషల్లో ఈ యాప్ ఉండడం గమనార్హం. అయితే ప్రస్తుతం ఈడీ దర్యాప్తు ప్రారంభ దశలో ఉంది. ఈ అక్రమ యాప్ ప్రమోషన్‌లో లేదా మరేదైనా విధంగానైనా ఆటగాళ్ల పేర్లు లేదా ఫొటోలను ఉపయోగించారా అనే దానిపై ఏజెన్సీ దృష్టి పెట్టింది. వీళ్లతోపాటు ఇదే కేసు విషయంలో యువీ, ఊతప్పకు కూడా ఈడీ నోటీసులిచ్చింది.

# డబ్ల్యూపీఎల్ 2026 రిటెన్షన్ లిస్ట్ విడుదల..




మహిళల ప్రీమియర్ లీగ్ 2026 సీజన్‌కు సంబంధించిన రిటెన్షన్ లిస్ట్ విడుదలైంది. నవంబర్ 6, గురువారం రిటెన్షన్ గడువు ముగియడంతో అన్ని ఫ్రాంఛైజీలు తాము అట్టిపెట్టుకున్న, విడుదల చేసిన ఆటగాళ్ల వివరాలను ప్రకటించాయి. ఈసారి రిటెన్షన్స్‌లో కొన్ని సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా ఇటీవలి మహిళల ప్రపంచకప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా నిలిచిన దీప్తి శర్మతో పాటు, ఢిల్లీ క్యాపిటల్స్ మాజీ కెప్టెన్ మెగ్ లానింగ్ను కూడా వారి వారి జట్లు విడుదల చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. డబ్ల్యూపీఎల్ 2026 మెగా వేలం ఈ నెలాఖరు (నవంబర్ 27)లో జరగనుంది. ఈ సందర్భంగా ఏ జట్టు ఎంత మందిని రిటైన్ చేసుకుంది, విడుదలైన స్టార్ ప్లేయర్‌ల వివరాలు చూద్దాం. మహిళల ప్రీమియర్ లీగ్ 2026 కోసం రిటెన్షన్ గడువు ముగిసింది. ఈసారి గరిష్టంగా ఐదుగురు ఆటగాళ్లను అట్టిపెట్టుకునే అవకాశం ఉన్నప్పటికీ, ఫ్రాంఛైజీలు కొన్ని అనూహ్య నిర్ణయాలు తీసుకున్నాయి. ప్రపంచకప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా నిలిచిన దీప్తి శర్మతో పాటు, సౌతాఫ్రికాను ఫైనల్ వరకు తీసుకెళ్లిన లారా వోల్వార్ట్, ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఫైనల్‌కు చేర్చిన కెప్టెన్ మెగ్ లానింగ్‌లను వారి జట్లు విడుదల చేయడం గమనార్హం. ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు గరిష్టంగా ఐదుగురు ఆటగాళ్ల చొప్పున రిటైన్ చేసుకున్నాయి. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు నలుగురు ఆటగాళ్లను, గుజరాత్ జెయింట్స్ ఇద్దరు ఆటగాళ్లను రిటైన్ చేసుకోగా, యూపీ వారియర్స్ కేవలం ఒక్కే ఒక్క ప్లేయర్‌ను మాత్రమే అట్టిపెట్టుకుంది. ఫ్రాంఛైజీలు అట్టిపెట్టుకున్న ఆటగాళ్లు, వారికి కేటాయించిన సొమ్ము వివరాలు తెలుసుకుందాం. ముంబై ఇండియన్స్ టీమ్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (రూ.2.5 కోట్లు), హీలీ మాథ్యూస్ (రూ.1.75 కోట్లు), నట్-సైవర్ బ్రంట్ (రూ.3.5 కోట్లు)తో సహా ఐదుగురిని రిటైన్ చేసుకుంది. ఇక్కడ గమనించదగ్గ విషయం ఏమిటంటే, ప్రపంచకప్ అందించిన కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కంటే ఇంగ్లాండ్ క్రికెటర్ నట్ సైవర్-బ్రంట్‌కే ఎక్కువ ధర కేటాయించారు. మెగ్ లానింగ్‌ను రిలీజ్ చేసిన ఢిల్లీ.. ఎనాబెల్ సదర్లాండ్, మారిజన్నె కాప్, జెమిమా రోడ్రిగ్స్, షెఫాలీ వర్మ, నిక్కీ ప్రసాద్ లను రిటైన్ చేసుకుంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్మృతి మంధాన (రూ.3.5 కోట్లు), ఎలిస్ పెర్రీ (రూ.2 కోట్లు), రిచా ఘోష్, శ్రేయాంక పాటిల్ లను అట్టిపెట్టుకుంది. ఈ మెగా వేలం ప్రక్రియ నవంబర్ 27, 2025న నిర్వహించనున్నట్లు సమాచారం. జట్లకు ఆర్టీఎం కార్డుల విషయంలో పెద్ద తేడాలు ఉన్నాయి. ఆర్టీఎం కార్డులు ఏ జట్టుకు అందుబాటులో లేవు. గతంలో ఉన్న నియమం ప్రకారం.. యూపీ వారియర్స్ 4 ఆర్టీఎం కార్డులతో, గుజరాత్ జెయింట్స్ 3 ఆర్టీఎం కార్డులతో, ఆర్‌సీబీ 1 ఆర్టీఎం కార్డుతో


# నలుగురు ఆటగాళ్లను వదులుకోనున్న చెన్నై

ఇండియన్ ప్రీమియర్ లీగ్ తదుపరి సీజన్ ప్రారంభానికి ముందు డిసెంబర్‌లో వేలం జరగనుంది. దీని కోసం అన్ని ఫ్రాంచైజీలు తమ విడుదల, రిటైన్ చేసిన ఆటగాళ్ల జాబితాను నవంబర్ 15 నాటికి బోర్డుకు సమర్పించాలి. తన కెప్టెన్సీలో చెన్నై సూపర్ కింగ్స్ ని 5 సార్లు ఛాంపియన్‌గా నిలిపిన ధోని వచ్చే సీజన్‌లో ఆడటం దాదాపు ఖాయం. వేలంలో తమ పర్సు విలువను పెంచుకోవడానికి



ఏ 4 మంది ఆటగాళ్లను విడుదల చేయవచ్చో తెలుసుకోండి. వచ్చే ఏడాది ఐపీఎల్ 19వ సీజన్ జరగనుంది. దీనికి ముందు డిసెంబర్ మధ్యలో (రెండవ లేదా మూడో వారంలో) ఐపీఎల్ వేలం జరగవచ్చు. ఇది భారతదేశం వెలుపల యూఏఈలో నిర్వహించాలని యోచిస్తున్నారు. అన్ని ఫ్రాంచైజీలకు నవంబర్ 15న తమ రిటైన్, విడుదల చేసిన ఆటగాళ్ల జాబితాను సమర్పించడానికి చివరి తేదీ. ఇక్కడ మనం చెన్నై సూపర్ కింగ్స్ జట్టు గురించి మాత్రమే మాట్లాడుతున్నాము, ఈ ఫ్రాంచైజీ ఏ 4 మంది ఆటగాళ్లను విడుదల చేయవచ్చు.

## మళ్లీ దైవశక్తికీ .. దుష్టశక్తికి మధ్య ఫైట్!



ఈ మధ్య కాలంలో అతీంద్రియ శక్తులకు సంబంధించిన కథలు తెరపైకి వస్తున్నాయి. కథ ఏదైనా అది ఎక్కడో ఒక చోట దైవశక్తితో .. దుష్టశక్తితో ముడిపడి కనిపిస్తోంది. ప్రస్తుత కాలంలో జరిగే ఈ కథలకు, పురాణ సంబంధమైన సంఘటనలు తోడవుతున్నాయి. ఈ నేపథ్యంలో తెరపై చోటుచేసుకునే వీఎఫ్ ఎక్స్ ను ఆడియన్స్ ఒక రేంజ్ లో ఎంజాయ్ చేస్తున్నారు. ఈ తరహా కంటెంట్ తోనే ఇప్పుడు చాలా ప్రాజెక్టులు సెట్స్ పై ఉన్నాయి. వాటిలో ఒకటైన 'జటాధర' రేపు ప్రేక్షకుల ముందుకు వస్తోంది. సుధీర్ బాబు హీరోగా రూపొందిన ఈ సినిమాకి. వెంకటేశ్ కల్యాణ్ – అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. టైటిల్ తోనే అందరిలో ఆసక్తిని రేకెత్తించిన సినిమా ఇది. అలాగే సుధీర్ బాబు లుక్ కూడా మంచి మార్కులను కొట్టేసింది. ఈ నేపథ్యంలో వదిలిన టైటిల్ .. కంటెంట్ పై కుతూహలాన్ని పెంచింది. ఇక చాలాకాలం తరువాత శిల్పా శిరోద్కర్ ఈ సినిమాలో ఒక ముఖ్యమైన పాత్రను చేయడం, ధన పిశాచిగా సోనాక్షి సిన్హా కనిపించడం ప్రత్యేకతను సంతరించుకుంది.

లంకెల బిందెలు .. వాటికి కాపలాగా ధనపిశాచి ఉండటం, ఆ ధనం జోలికి అది ఎవరినీ రానీయకపోవడం వంటి జానపద కథలు మనం చిన్నప్పుడు చదువుకున్నాం. అలాంటి ఒక జానపద కథకి పురాణ సంబంధమైన నేపథ్యాన్ని జోడించి అల్లుకున్న కథ ఇది. అటు దుష్టశక్తికి .. ఇటు దైవశక్తికి మధ్య కథానాయకుడి సాహసాలు హైలైట్ గా నిలవనున్నాయి. ఈ సినిమాతో సుధీర్ బాబు హిట్ కొడతాడేమో చూడాలి మరి.

## గురుశిష్యుల మధ్య ఇగో వార్.. ఆసక్తికరంగా 'కాంత' ట్రైలర్



మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న పీరియడ్ డ్రామా 'కాంత'. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై మొదటి నుంచి మంచి అంచనాలున్నాయి. తాజాగా మేకర్స్ ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేయడంతో ఆ అంచనాలు మరింత పెరిగాయి. "కాంత ప్రపంచం ఈరోజు ఆవిష్కృతమవుతోంది" అంటూ దుల్కర్ సల్మాన్ స్వయంగా తన సోషల్ మీడియా ఖాతాలలో ట్రైలర్‌ను పంచుకున్నారు. విడుదలైన ట్రైలర్ సినిమాపై తీవ్రమైన ఆసక్తిని రేపుతోంది. కథ మొత్తం ఓ సూపర్‌స్టార్ టి.కె. మహాదేవన్ (దుల్కర్ సల్మాన్), అతడిని తీర్చిదిద్దిన గురువు, దర్శకుడు అయ్య (సముద్రఖని) మధ్య సాగే అహంకారాల పోరు చుట్టూ తిరుగుతుందని స్పష్టమవుతోంది. "నిన్ను హీరోగా నిర్మాతలు అంగీకరించేలా చేశాను" అని అయ్య చెప్పడంతో మహాదేవన్ ఆయన కాళ్లపై పడి కృతజ్ఞత చాటుకునే సన్నివేశంతో ట్రైలర్ మొదలవుతుంది.

అయితే, ఓ పత్రికలో వచ్చిన వార్త, ఆ తర్వాత వచ్చే ఒక ఫోన్ కాల్ వీరిద్దరి మధ్య సంబంధాలను పూర్తిగా మార్చేస్తుంది. గురుశిష్యుల మధ్య అహంకారాలు తలెత్తుతాయి. తన గురువు అయ్యను పక్కనపెట్టి, మహాదేవన్ సినిమాను తన చేతుల్లోకి తీసుకుంటాడు. తాను సూచించిన క్లైమాక్స్‌తోనే సినిమా విడుదలవుతుందని తేల్చి చెబుతాడు. ఈ సూపర్‌స్టార్, దర్శకుడి మధ్య ఆధిపత్య పోరులో కథానాయిక (భాగ్యశ్రీ బోర్సే) నలిగిపోతుంది. ఒకవైపు దర్శకుడు చెప్పినట్టు నటిస్తానని ఆమె అయ్యకు మాట ఇస్తుంది, మరోవైపు సహనటుడు మహాదేవన్‌తో ప్రేమలో పడుతున్నట్టు కనిపిస్తుంది. ఈ ఉత్కంఠభరిత డ్రామాలో ఏం జరిగిందనేదే 'కాంత' కథ.

వాస్తవానికి ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 12న విడుదల చేయాలని భావించినా, కొన్ని కారణాల వల్ల వాయిదా వేశారు. ఇప్పుడు ఈ నెల 14న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. 1950ల నాటి మద్రాస్ నేపథ్యంలో సాగే ఈ పీరియడ్ డ్రామా, ఆ కాలంలోని సంప్రదాయాలు, ఆధునికత మధ్య సంఘర్షణను కళ్లకు కట్టినట్టు చూపిస్తుందని చిత్రబృందం చెబుతోంది. స్పిరిట్ మీడియా, దుల్కర్ సల్మాన్ సొంత నిర్మాణ సంస్థ వేఫేరర్ ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి డాని సాంచెజ్ లోపాజ్ సినిమాటోగ్రఫీ అందించగా, జాను చంతర్ సంగీతం అందించారు.

## కేజీఎఫ్ నటుడు హరీశ్ రాయ్ కన్నుమూత



కన్నడ చిత్ర పరిశ్రమలో విషాదం నెలకొంది. 'కేజీఎఫ్' చిత్రంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన ప్రముఖ నటుడు హరీశ్ రాయ్ కన్నుమూశారు. గత కొంతకాలంగా థైరాయిడ్ క్యాన్సర్‌తో పోరాడుతున్న ఆయన, చికిత్స పొందుతూ ఈరోజు తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్తతో కన్నడ సినీ పరిశ్రమ శోకసంద్రంలో మునిగిపోయింది. హరీశ్ రాయ్ అనేక కన్నడ చిత్రాల్లో విలక్షణమైన పాత్రలతో మెప్పించారు. ముఖ్యంగా 1995లో వచ్చిన 'ఓం' సినిమాలో డాన్ రాయ్ పాత్ర, ఇటీవలే విడుదలైన 'కేజీఎఫ్' సిరీస్‌లో ఖాసిం చాచా పాత్ర ఆయనకు ఎనలేని కీర్తిని తెచ్చిపెట్టాయి. ముఖ్యంగా ఖాసిం చాచా పాత్రతో ఆయన తెలుగు ప్రేక్షకులకు కూడా సుపరిచితులయ్యారు. గత మూడేళ్లుగా ఆయన క్యాన్సర్‌తో తీవ్ర పోరాటం చేశారు. తన అనారోగ్యం గురించి గతంలో ఓ ఇంటర్వ్యూలో వెల్లడిస్తూ భావోద్వేగానికి గురయ్యారు. 'కేజీఎఫ్' సినిమాలో తాను గడ్డంతో కనిపించడానికి వెనుక ఉన్న కారణాన్ని వివరిస్తూ, "క్యాన్సర్ వల్ల నా గొంతు వద్ద వాపు వచ్చింది. ఆ వాపును కప్పిపుచ్చుకోవడానికే గడ్డం పెంచాను. విధిని ఎవరూ తప్పించుకోలేరు కదా" అని ఆయన చెప్పిన మాటలు అందరినీ కదిలించాయి. ఆయన అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సమయంలో పలువురు కన్నడ నటీనటులు ముందుకు వచ్చి సాయం అందించారు. అయినప్పటికీ, క్యాన్సర్‌తో పోరాటంలో ఆయన ఓడిపోవడంతో ఆయన కుటుంబ సభ్యులు, అభిమానులు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు. ఆయన మృతికి పలువురు సినీ ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు.

## చందమామలా ఆకట్టుకుంటున్న చాందిని!

చేసేది తక్కువ సినిమాలే అయినా.. అటు అతిథి పాత్రలలో కాసేపు కనిపించినప్పటికీ తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంటూ భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది చాందిని చౌదరి. నటసింహ నందమూరి బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్ సినిమాలో శివాని పాత్రతో అందరినీ ఆకట్టుకుంది. ఇందులో చేసింది గెస్ట్ పాత్ర అయినా తన పాత్రతో అందరి దృష్టిని ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇక ఇప్పుడు సంతాన ప్రాప్తిరస్తు అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. నవంబర్ 14వ తేదీన థియేటర్లలో విడుదల కాబోతున్న నేపథ్యంలో సినిమాపై అంచనాలు పెంచడానికి ఇటు సోషల్ మీడియాలో ప్రమోషనల్ కార్యక్రమాలు చేపట్టింది ఈ ముద్దుగుమ్మ. అందులో భాగంగానే తాజాగా సోషల్ మీడియాలో యాక్టివ్ గా మారిన చాందిని.. సాంప్రదాయమైన చుడీదార్ లో కనిపించి అందరి మనసులు దోచుకుంది. సాంప్రదాయంగా గ్రీన్ కలర్ చుడీదార్ ధరించి.. జుట్టును కాస్త స్టైల్ చేసి వదిలేసిన ఈమె.. చెవులకు పెద్ద చెవి పోగులు పెట్టుకొని.. తన అందాన్ని మరింత మార్చుకుంది. ఇక మెడను బోసిగా ఉంచిన ఈమె అలా సింపుల్ లుక్ తో అందరి హృదయాలను ఆకట్టుకుంది అని చెప్పవచ్చు. తాజాగా చాందిని చౌదరి షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. చాందిని చౌదరి తాజాగా నటిస్తున్న సంతాన ప్రాప్తిరస్తు సినిమా విషయానికి వస్తే.. విక్రాంత్, చాందిని జంటగా నటిస్తున్న ఈ సినిమాను మధుర ఎంటర్టైన్మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి , నిర్వి హరి ప్రసాద్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా మొదటి పాట ' తెలుసా నీకోసమే' లిరికల్ సాంగ్ ను ప్రొడ్యూసర్ సురేష్ బాబు గెస్ట్ గా వచ్చి రిలీజ్ చేశారు. డైరెక్టర్ అజరు అరసాడ ఈ పాటను చాలా అద్భుతంగా కంపోజ్ చేయగా.. శ్రీమణి లిరిక్స్ అందించారు. తన అద్భుతమైన గాత్రంతో పాట పాడి శ్రోతలను అలరించారు.



## బచ్చన్ పాపకు నవంబర్ పరీక్షలు



మాస్ మహారాజా నటించిన మిస్టర్ బచ్చన్ మూవీతో తన గ్లామరస్ స్క్రీన్ ప్రెజెన్స్ తో అందరి మనసుల్నీ ఎట్రాక్ట్ చేసిన భామ భాగ్యశ్రీ బోర్సే. నటిగా మిస్టర్ బచ్చన్ తో అరంగేట్రం చేసిన భాగ్యశ్రీ, రెండో సినిమాగా విజయ్ దేవరకొండతో కలిసి కింగ్‌డమ్ చేసింది. ఈ రెండు సినిమాలూ సక్సెస్ అవకపోయినా భాగ్యశ్రీకి టాలీవుడ్ లో అవకాశాల పరంగా కొరత లేదు. తన అందం, అభినయం కారణంగా భాగ్యశ్రీ కి వరుస ఆఫర్లు వచ్చాయి. అందులో భాగంగానే తన వద్దకు వచ్చిన ఆఫర్లను అందుకున్న భాగ్యశ్రీ ఇప్పుడు నవంబర్ లో చాలా పెద్ద పరీక్షనే ఎదుర్కోబోతుంది. అమ్మడు నటించిన సినిమాలు రెండు వారాలా గ్యాప్ లో వరుసగా రిలీజ్ కాబోతున్నాయి. దుల్కర్ సల్మాన్ హీరోగా నటించిన కాంత సినిమాలో భాగ్యశ్రీ హీరోయిన్ గా నటించిన సంగతి తెలిసిందే. నవంబర్ 14న కాంత రిలీజ్ కాంత సినిమా నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. తెలుగు, మలయాళ భాషల్లో దుల్కర్ కు మంచి క్రేజ్ ఉండటంతో ఈ పీరియాడికల్ డ్రామాపై విపరీతమైన బజ్ నెలకొంది. కాంత మూవీలో భాగ్యశ్రీ నటిగా కనిపించనుండగా, ఈ క్యారెక్టర్ తో ఆడియన్స్ ను ఆకట్టుకుని మంచి రిజల్ట్ అందుకోవాలని చూస్తోంది భాగ్యశ్రీ. అదే జరిగితే కాంత సినిమా భాగ్యశ్రీ ఖాతాలో తొలి హిట్ గా నిలుస్తుంది. కాంత రిలీజైన తర్వాత నవంబర్ లోనే భాగ్యశ్రీ నుంచి మరో సినిమా రానుంది. అదే ఆంధ్రా కింగ్ తాలూకా. ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా తెరకెక్కిన ఈ సినిమా ఓ హీరో అభిమాని జీవితం ఆధారంగా రూపొందింది. ఈ సినిమాలో భాగ్యశ్రీ ఓ ఎనర్జిటిక్ రోల్ లో కనిపించనుంది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద క్లిక్ అయితే అటు మాస్, ఇటు క్లాస్ ఆడియన్స్ కు అమ్మడు కనెక్ట్ అవుతుంది. పైగా ఇప్పటికే ఈ సినిమా నుంచి

## రష్మిక మందన్న 'ది గర్ల్‌ఫ్రెండ్' చిత్రానికి సెన్సార్ పూర్తి



నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్' విడుదలకు సిద్ధమైంది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన ఈ రొమాంటిక్ డ్రామా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ నుంచి U/A సర్టిఫికెట్ పొందింది. ఈ విషయాన్ని గీతా ఆర్ట్స్ సంస్థ గురువారం అధికారికంగా ప్రకటించింది. సినిమా రేపు ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా గీతా ఆర్ట్స్ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ.. "'ది గర్ల్‌ఫ్రెండ్'కు U/A సర్టిఫికెట్ వచ్చింది. తీవ్రమైన డ్రామా, అందరికీ కనెక్ట్ అయ్యే భావోద్వేగాలు, అద్భుతమైన నటనను రేపు వెండితెరపై చూడండి" అని పేర్కొంది. ఈ చిత్రంలో రష్మికకు జోడీగా దీక్షిత్ శెట్టి నటించారు. ఇటీవల విడుదలైన ఈ సినిమా ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. తన బాయ్‌ఫ్రెండ్ విక్రమ్ (దీక్షిత్ శెట్టి)తో కొంతకాలం బ్రేక్ తీసుకుందామని భూమి (రష్మిక) చెప్పే సంభాషణతో ట్రైలర్ మొదలవుతుంది.


**Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com**